www.manatelangana.news

Mana Telangana

మన తెలంగాణ

హైదరాబాద్ | సంపుటి 6 | సంచిక: 263 | బుధవారం | 14 మార్చి, 2018

...అక్షరం సాక్షిగా ఇది ప్రజల పక్షం

Published from: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nalgonda, Mahabubnagar, Nizamabad

పేజీలు: 12 + టాబ్లాయిడ్ | వెల రూ. 5.00





రేపటి నుంచి ఒంటిపూట బడులు

మన తెలంగాణ / సిటీబ్యూరో: రేపటి (ఈ నెల 15) నుంచి ఒంటిపూట బడులు ప్రారంభం కానున్నాయి. ఎండలు మండుతుండడంతో పాటు 'టెన్త్ వార్షిక పరీక్షలు గురువారం నుంచి ప్రారంభం కానుండడంతో ప్రభుత్వం ఒంటిపూట బడుల షెడ్యూల్‌ను తరువాయి 6లో

కోమటిరెడ్డి, సంపత్ శాసన సభ్యత్వాల రద్దు

జానా, ఉత్తమ్, షబ్బీర్ సహా 17 మంది సస్పెన్షన్





మన తెలంగాణ/ హైదరాబాద్ : గవర్నర్ ప్రసంగం సమయంలో చోటు చేసుకున్న ఘటనల నేపథ్యంలో ఇద్దరు కాంగ్రెస్ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సంపత్‌కుమార్‌ల శాసనసభ సభత్వాలు రద్దు చేస్తూ శాసనసభ మంగళవారం నాడు తీర్మానాన్ని ఆమోదించింది. అదే విధంగా ప్రతిపక్ష నాయకులు కుందూరు జానారెడ్డి సహా కాంగ్రెస్‌కు చెందిన 11 మంది ఎంఎల్‌ఎలను బడ్జెట్ సమావేశాలు ముగిసేంత వరకు సస్పెండ్ చేసింది. ఈ మేరకు శాససనసభ వ్యవహారాల శాఖమంత్రి టి.హరీశ్‌రావు సభలో రెండు తీర్మానాలను ప్రవేశపెట్టగా, మూజువాణి ఓటుతో తీర్మానాలను ఆమోదించినట్లు స్పీకర్ ప్రకటించారు. మరోవైపు శాసనమండలిలో కూడా ప్రతిపక్ష నాయకులు షబ్బీర్ అలీ సహా ఆరుగురు ఎంఎల్‌సిలను బడ్జెట్ సమావేశాలు ముగిసేంత వరకు సస్పెండ్ చేశారు. సస్పెన్షన్‌కు గురైన కాంగ్రెస్ ఎంఎల్‌ఎలలో ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, డాక్టర్ జె.గీతారెడ్డి, మల్లు భట్టి విక్రమార్క, టి.జీవన్‌రెడ్డి, డాక్టర్ జి.చిన్నారెడ్డి, డి.కె.అరుణ, పద్మావతి, టి.రామ్మోహన్‌రెడ్డి, సి.హెచ్.వంశీచంద్‌రెడ్డి, అనుబంధ సభ్యులు డి.మాధవరెడ్డిలు ఉన్నారు. ఎంఎల్‌సిలలో పొంగులేటి సుధాకర్‌రెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, ఆకుల లలిత, సంతోష్‌కుమార్‌లు ఉన్నారు. శాసనసభ సమావేశాలు ఉదయం ప్రారంభం కాగానే స్పీకర్ సి. మధుసూధనాచారి మాట్లాడుతూ గవర్నర్ ప్రసంగ సమయంలో జరిగిన ఘటన దుర్మార్గమని, దురదృష్టకరమని, అవాంఛనీయమన్నారు. వీటి పట్ల తీవ్ర మనస్తాపాన్ని తెలియజేస్తున్నానని చెప్పారు. అనంతరం స్పీకర్ ఆదేశాల మేరకు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి హరీశ్‌రావు 11 మంది కాంగ్రెస్ సభ్యులను బడ్జెట్ సమావేశాలు పూర్తయ్యే వరకు సస్పెండ్ చేస్తూ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. మూజువాణి ఓటింగ్ ద్వారా తీర్మానాన్ని ఆమోదిస్తూ వారిని సస్పెండ్ చేస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు. అనంతరం రాజ్యాంగంలోని 194(3) అధికరణ కింద కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎస్.ఎ.సంపత్‌కుమార్ శాసనభ్యత్వం రద్దును ప్రతిపాదిస్తూ మరో తీర్మానాన్ని మంత్రి హరీశ్‌రావు ప్రవేశపెట్టారు. గవర్నర్ తరువాయి 6లో

గాంధీభవన్‌లో నిరశన దీక్ష 6

చూస్తూ ఊరుకోవాలా?

అరాచక శక్తుల అంతు చూస్తాం

మాది తప్పయితే ప్రజలే తీర్పు ఇస్తారు : సిఎం



మన తెలంగాణ/ హైదరాబాద్: శాసనసభ లోపల గానీ, బయట గానీ అరాచక శక్తుల పీచమణచడంలో ప్రభుత్వం ఏ మాత్రం వెనుకడుగు వేయదని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు హెచ్చరించారు. గవర్నర్ ప్రసంగం సందర్భంగా చోటు చేసుకున్న ఘటన కాంగ్రెస్ సభ్యులు సభ లోపలగానీ, బయటగానీ తరువాయి 6లో



9 మంది జవాన్లు బలి

గాయపడిన మరి ఆరుగురు


కూంబింగ్ వాహనంపై మందుపాతర పేల్చి కాల్పులు జరిపిన మావోయిస్టులు


మన తెలంగాణ/ హైదరాబాద్/ఖమ్మం : తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల సరిహద్దుల్లోని గొల్లపల్లి–కిష్టారం ప్రాంతంలో కూంబింగ్ నిర్వహిస్తున్న సిఆర్‌పిఎఫ్ జవాన్ల (కోబ్రా) వ్యాన్‌పై మావోయిస్టులు మందుపాతర పేల్చారు. ఈ ఘటనలో 9 మంది జవాన్లు మృతి చెందగా మరో ఆరుగురికి తీవ్ర గాయాలయ్యాయి. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు ఛత్తీస్‌ఘడ్ పోలీసులు తెలిపారు. వ్యాన్‌ను పేల్చిన తరువాత కూడా మావోయిస్టులు పోలీసులపై కాల్పులకు తెగబడ్డారని, తరువాయి 6లో

ఆధార్ గడువు పొడిగింపు

బ్యాంకులు, మొబైల్ సేవలకు ఆధార్ సమర్పణ కోసం సుప్రీంలో కేసు పూర్తయ్యేంత వరకు వ్యవధి

10లో





2 సీట్లు ఖాళీ

అసెంబ్లీలో రెండు స్థానాలు ఖాళీ అయినట్లు ఎన్నికల సంఘానికి సమాచారం

గెజిట్ నోటిఫికేషన్ కూడా విడుదల, కర్నాటక ఎన్నికలతోనే ఉపసమరం?

మన తెలంగాణ / హైదరాబాద్ : కాంగ్రెస్ పార్టీకి చెందిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సంపత్‌కుమార్‌ల సభ్యత్వాన్ని రద్దు చేస్తూ రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించిన తీర్మానానికి అనుగుణంగా ప్రభుత్వం మంగళవారం రాత్రి గెజిట్ నోటిఫికేషన్‌ను జారీ చేసింది. దీని ప్రతులను జతపరుస్తూ రెండు శాసనసభ స్థానాలు ఖాళీ అయినట్లు కేంద్ర ఎన్నికల సంఘానికి సమాచారం పంపింది. ఈ రెండు స్థానాలకు ఉప ఎన్నిక నిర్వహించడంపై కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకోనుంది. కర్నాటక అసెంబ్లీ ఎన్నికలతో పాటే ఈ రెండు స్థానాలకూ ఉప ఎన్నికలు జరిగే అవకాశం ఉందని ఒక మంత్రి సూచనప్రాయంగా తెలియజేసిన కొన్ని గంటల వ్యవధిలోనే రాష్ట్ర ప్రభుత్వం గెజిట్‌ను విడుదల చేయడం, రెండు స్థానాలు ఖాళీ అయినట్లు కేంద్ర ఎన్నికల సంఘానికి సమాచారం పంపడం గమనార్హం. బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగం పూర్తయిన తర్వాత సభలో చోటు చేసుకున్న పరిణామాలను సీరియస్‌గా తీసుకున్న అసెంబ్లీ స్పీకర్, ఇద్దరు సభ్యుల సభ్యత్వాన్ని రద్దు చేయడంతో పాటు మిగిలిన 11 మంది సభ్యులను ఈ సెషన్ మొత్తానికి సస్పెండ్ చేస్తూ ప్రభుత్వం ప్రతిపాదించిన తీర్మానానికి తరువాయి 6లో

డ్రగ్స్ కేసులో 3 చార్జిషీట్లు


కోర్టు అనుమతితో త్వరలో మరికొన్ని

సిట్‌కు అందిన నలుగురు సినీ ప్రముఖుల ఫోరెన్సిక్ రిపోర్టులు



మన తెలంగాణ/ హైదరాబాద్ : తెలుగు రాష్ట్రాల సినీ పరిశ్రమను ఒక కుదుపు కుదిపేసిన 'కెల్విన్ డ్రగ్స్ రాకెట్' కేసులో సిట్ అధికారులు కోర్టుకు మూడు చార్జిషీట్లను దాఖలు చేశారు. మరికొన్ని దాఖలుకు సిద్ధంగా ఉన్నా సాంకేతిక అంశాల నేపథ్యంలో కోర్టు అనుమతి తీసుకోవాల్సి ఉంది. డ్రగ్స్ కేసులో విచారణను ఎదుర్కొన్న సినీ తరువాయి 6లో





2 వెబ్‌సైట్‌లో టిఆర్‌టి ప్రాథమిక కీ

రూ.2175 కోట్ల సేల్స్ ట్యాక్స్ కుంభకోణం 9

హిమచల్‌లో ఎగవేసిన కంపెనీ

ఎక్సైజ్ శాఖ కేసు నమోదు

కుంచెపోటు



సేఫ్ ల్యాండింగ్‌కి ఇంత కంటే మార్గం లేదు మరి..!

గవర్నర్ ప్రసంగం వాస్తవాలకు సత్యదూరం : రామచంద్రరావు



మన తెలంగాణ/హైదరాబాద్ : ఉభయ సభలనుద్దేశించి గవర్నర్ ఇఎస్ఎల్ నరసింహన్ చేసిన ప్రసంగం వాస్తవాలకు సత్యదూరంగా ఉందని బిజెపి ఎమ్మెల్సీ రామచంద్రారావు అన్నారు. గవర్నర్ ప్రసంగంపై మంగళవారం శాసనమండలిలో ప్రవేశ పెట్టిన ధన్యవాద తీర్మానంపై ఆయన మాట్లాడుతూ గత ఏడాది గవర్నర్ ప్రసంగ పాఠంలోని పేజీల సంఖ్య 35 ఉంటే , ఈ ఏడాది 24కు తగ్గిందని, కొత్త అంశాలేవీ లేవన్నారు. గవర్నర్ తన ప్రసంగంలో రాష్ట్రంలో తలసరి ఆదాయం పెరిగిందని గొప్పగా చెప్పారని, అయితే తలసరి అప్పు కూడా ఎంత మేరకు పెరిగిందో చెబితే బాగుదేందన్నారు. రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని ప్రభుత్వం చెబుతోందని, అదే నిజమైతే 3 వేల మంది రైతులు ఎందుకు అత్మహత్యలకు పాల్పడారో చెప్పాలన్నారు. దీంతో టిఆర్ఎస్ సభ్యులు నిరసన వ్యక్తం చేసి 'మహారాష్ట్రలో 40 వేల మంది రైతులు అత్మహత్యలు ఎందుకు చేసుకున్నారు' అని ప్రశ్నించారు. దీంతో రామచంద్రారావు స్పందిస్తూ అక్కడ రైతులు ధర్నాకు దిగితే వారి డిమాండ్లను ప్రభుత్వం అంగీకరించిందని, అదే ఇక్కడ రైతులు ఉద్యమాలు చేస్తే చేతులకు బేడీలు వేసిందన్నారు. శాంతిభద్రతలంటే ధర్నాలను, ఉద్యమాలను అడ్డుకోవడం కాదని, నేరాలను అదుపు చేయడమని అన్నారు. తెలంగాణలో ధర్నాలే ఉండవని ముఖ్యమంత్రి వ్యాఖ్యానిస్తే పరిపాలన బాగుటుందని ఆశించామని కాని ధర్నా చౌక్‌నే ఎత్తివేసి ధర్నాలు లేకుండా చేస్తారని తాము ఊహించలేమన్నారు.

అథారిటీలకు పాలక మండళ్లు

- **వరంగల్, కరీంనగర్ డెవలప్‌మెంట్‌లకు త్వరలో ఏర్పాటు**
- **శాసన మండలిలో మంత్రి కెటిఆర్**



మన తెలంగాణ / హైదరాబాద్ : కరీంనగర్, వరంగల్ డెవలప్‌మెంట్ అథారిటీలకు త్వరలోనే పాలక మండళ్లను నియమిస్తామని పురపాలక శాఖ మంత్రి కెటి. రామారావు తెలిపారు. కరీంనగర్ పట్టణాభివృద్ధి నిమిత్తం విడిగా 'శాతవాహన పట్టణాభివృద్ధి సంస్థ' పేరుతో ఒక పట్టణాభివృద్ధి సంస్థను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మంగళవారం శాసన మండలిలో ప్రశ్నోత్తరాల సమయంలో టిఆర్ఎస్ ఎంఎల్‌సిలు పల్లా రాజేశ్వర రెడ్డి, నారదాసు లక్ష్మ ణ రావు తదితరులు అడిగిన ప్రశ్నకు మంత్రి కెటిఆర్ సమాధానమిస్తూ కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రాంతంతో పాటు ఆ చుట్టుపక్కల 71 గ్రామాలకు వర్తించేలా శాతవాహన పట్టణాభివృద్ధి సంస్థకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో 40 శాతం జనాభా పట్టణాల్లోనే నివాసం ఉంటోందని, వారి కనీస అవసరాలను తీర్చాల్సిన బాధ్యత ప్రభుత్వంపై తప్పకుండా ఉందన్నారు. రాష్ట్రంలో పరిశ్రమలను నెలకొల్పడానికి ఎస్‌సి,ఎస్‌టి ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ఎన్ని కోట్ల వరకు పూచీకత్తు లేకుండా రుణాలను ఇస్తున్నారని ఎంఎల్‌సి డి. రాజేశ్వర రావు అడిగిన ప్రశ్నకు కెటిఆర్ బదులిస్తూ 'టి – ప్రైడ్' పథకం కింద స్పెషల్ కాంపోనెంట్ ప్లాన్ నిధుల నుండి రూ.200 కోట్లు, ట్రైబల్ సబ్‌ప్లాన్ నిధుల నుండి రూ. 100 కోట్లను కేటాయించినట్లు తెలిపారు. అభ్యర్థుల ప్రాజెక్టులను బట్టి నిధులను అందజేస్తున్నామన్నారు.

రెగ్యులర్ ఎంఇఓలు 43 మందే: రాష్ట్రంలో రెగ్యులర్ ఎంఈఓలపై బిజెపి సభ్యులు ఎన్ . రామచంద్రరావు అడిగిన ప్రశ్నకు విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి సమాధానం చెబుతూ మంజూరైన 528 ఎంఈవో పోస్టుల్లో కేలవం 43 మంది మాత్రమే రెగ్యులర్ ఎంఈవోలు పని చేస్తున్నారని, మిగిలిన 485 స్థానాల్లో హెడ్ మాస్టర్లకు ఇంఛార్జీ ఎంఈవోలుగా బాధ్యతలు అప్పజెప్పామని తెలిపారు. ఏకీకృత సర్వీసు రూల్స్‌పై ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు చర్యలు తీసుకుంటున్నామని, కొందరు ఈ అంశంపై కోర్టును ఆశ్రయించగా హైకోర్టు స్టేటస్ కో ఇచ్చిందని తెలిపారు. ఇందులో కేంద్ర ప్రభుత్వాన్ని కూడా పార్టీని చేయడంతో ఈ అంశంపై ముందుకెళ్లడంలో ఇబ్బందులు తలెత్తాయన్నారు. ఈనెల 31న హైకోర్టులో ఏకీకృత సర్వీస్ రూల్స్‌పై వాదనలు కొనసాగనున్నాయని, అడ్వకేట్ జనరల్‌ను ఆ రోజు కోర్టుకు హాజరవుతారని తెలిపారు. టిఆర్ఎస్ ఎంఎల్‌సి పాతూరి సుధాకర్ రెడ్డి వ్యవసాయ శాఖపై వేసిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ రాష్ట్రంలో విత్తన పంటల సాగును ప్రభుత్వం ప్రొత్సహిస్తోందని, జాతీయ విత్తన సంస్థ , తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ , హాకా వంటి విత్తన సరఫరా ఏజెన్సీలు రాష్ట్రంలో విత్తన ఉత్పత్తిని చేపడుతున్నాయన్నారు. రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమితి వార్షిక సమావేశాన్ని త్వరలోనే నిర్వహించి పరపతి ప్రణాళికను త్వరలోనే ఖరారు చేస్తామన్నారు.

సంపత్ విసిరిన హెడ్‌సెట్ వల్లే చైర్మన్‌కు గాయం!

- **నిర్ధారణకు వచ్చిన ప్రభుత్వం**
- **సిపిటివి ఫుటేజ్, కెమెరాలను పరిశీలించిన మంత్రులు**



మన తెలంగాణ / హైదరాబాద్ : శాసనమండలి చైర్మన్ కుడి కంటికి గాయమైంది కాంగ్రెస్ ఎమ్‌ఎల్‌ఏ సంపత్ విసిరిన హెడ్‌సెట్‌తోననే ప్రభుత్వం నిర్ధారణకు వచ్చింది. గవర్నర్ ప్రసంగం ముగిసిన తర్వాత తగిలిన హెడ్‌సెట్‌తో కుడి కంటికి గాయమై ఆసుపత్రిలో చేరిన శాసనమండలి చైర్మన్ వ్యవహారంపై శాసనసభ సిబ్బంది, మంత్రులు సిసిటివి ఫుటేజ్‌పాటు, టీవీ కెమెరాల్లో రికార్డయిన దృశ్యాలను పరిశీలించారు. ఎమ్‌ఎల్‌ఏ కోమటిరెడ్డి వెంకటరెడ్డి విసిరిన హెడ్‌సెట్ చైర్మన్‌కు తగలలేదని, సంపత్ విసిరిన దాంతోనే గాయమైందని నిర్ధారణకు వచ్చారు. మొత్తం నలుగురు శాసనసభ్యుల బల్లలపై ఉన్న మైక్‌లను కాంగ్రెస్ ఎమ్‌ఎల్‌ఏలు విరిచేసినట్లు నిర్ధారించారు. తొలు త అందరూ కోమటిరెడ్డి విసిరిన హెడ్‌సెట్‌తోనే చైర్మన్ కంటికి గాయమైనట్లు భావించారని, ఆ తర్వాత వీడియో దృశ్యాలను పరిశీలించిన తర్వాత సంపత్ విసిరిన హెడ్‌సెట్ వల్లనే గాయమైనట్లు తేలిందని ఒక మంత్రి వ్యాఖ్యానించారు.


దాడికి యత్నించడమే నేరం: రాజ్యాంగ పదవుల్లో ఉన్న ముగ్గురిని లక్ష్యం గా చేసుకుని హెడ్‌సెట్ విసిరే ప్రయత్నమే సభా మర్యాదలకు, సంప్రదాయాలకు విఘాతం కలిగించే చర్య అని, అది తగిలినా తగలకపోయినా వారిపై చర్యలు తీసుకోవడం అనివార్యమని ఒక మంత్రి వ్యాఖ్యానించారు. గవర్నర్ ప్రసం గం ప్రతులు చించి గాల్లోకి విసిరివేయడం, హెడ్‌సెట్‌లాంటివాటిని విసరడం సభా సంప్రదాయం కాదని వ్యాఖ్యానించారు. రాజ్యాంగ పదవుల్లో ఉన్న ముగ్గురూ వేదికపై ఉన్న సమయంలో ఎవరిని లక్ష్యంగా చేసుకుని హెడ్‌సెట్ విసిరినా అది వారి స్థాయిని అవమానించడమేనని మంత్రి వివరించారు.

ప్రశ్నోత్తరాల సమయం...

ఏప్రిల్ 1 నుంచి కంటి పరీక్షలు

మన తెలంగాణ/హైదరాబాద్ :ఏప్రిల్ 1వ తేదీ నుంచి రాష్ట్రంలో కంటిపరీక్షలను నిర్వహిస్తున్నామని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ లక్ష్మారెడ్డి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ ఆస్పత్రులను పటిష్టం చేస్తున్నామన్నారు. శాసనసభలో మంగళవారం ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు ఆశన్నగారి జీవన్ రెడ్డి, గంగుల కమలాకర్, వి.శ్రీనివాస్‌గౌడ్ అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిస్తూ రోగాలను ముందే గుర్తిస్తే చికిత్స చేసేందుకు అవకాశం ఉంటుందని, అందుకే డయాగ్నస్టిక్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు.

త్వరలోనే మంజూరు



తుంగతుర్తిలోనిశాలి గౌరారం మండలంలో కాలువ పనుల ప్రతిపాదనలను త్వరలోనే మంజూరు చేస్తామని నీటిపారుదల శాఖ మంత్రి టి.హరీశ్‌రావు తెలిపారు. శాసనసభలో మంగళవారం ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు గాదరి కిశోర్ అడిగిన ప్రశ్నకు మంత్రి హరీశ్ సమాధానమిస్తూ ఈ కాలువకు అవసరమైన ప్రాథమిక అంచనా ప్రకారం రూ. 6.7 కోట్ల ఖర్చు అవుతుందని, ఈ పనులను త్వరితగతిన ప్రారంభిస్తామన్నారు.

సంతోషంగానే గొల్ల, కుర్మలు

రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న గొర్రెల పంపిణీ కార్యక్రమంతో గొల్ల, కుర్మలు సంతోషంగా ఉన్నారని మంత్రి తలసాని అన్నారు. శాసనసభలో మంగళవారం ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు తాటిపర్తి జీవన్‌రెడ్డి, దుర్గం చిన్నయ్య, వెంకటేశ్వర్ రెడ్డి అడిగిన ప్రశ్నలకు మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ సమాధానమిస్తూ పట్టణాలు, గ్రామాల్లో గొర్రెల సంఖ్య విపరీతంగా పెరుగుతున్నాయన్నారు.

హైకోర్టు విభజనకు కేంద్రంపై ఒత్తిడి

హైకోర్టు విభజన అంశంపై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తున్నామని న్యాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. శాసనసభలో మంగళవారం ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు వి.శ్రీనివాస్‌గౌడ్ అడిగిన ప్రశ్నకు మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి సమాధనమిస్తూ విభజన అంశంపై ఇదివరకే ఆరుగురు న్యాయమూర్తులతో కమిటీ ఏర్పడిందన్నారు. ఉద్యోగాల భర్తీ అంశంలో ఎక్కడివారిని అక్కడే భర్తీ చేస్తున్నారని వివరించారు.

జీరో అవర్...

ఎన్‌ఆర్‌ఐ పాలసీ, విధానంపై ఆలోచన



మన తెలంగాణ/ హైదరాబాద్: ఎన్‌ఆర్‌ఐ పాలసీ, విధానంపై ప్రభుత్వం పూర్తి అవగాహన, ఆలోచనతో ఉన్నదని ఎన్‌ఆర్‌ఐ శాఖ మంత్రి కెటిఆర్ అన్నారు. శాసనసభలో మంగళవారం జీరో అవర్‌లో సభ్యులు బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఎన్‌ఆర్‌ఐ పాలసీ తేవాలని, బాధితులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. దీనిపై మంత్రి కెటిఆర్ స్పందిస్తూ ఈ అంశాన్ని ప్రభుత్వం ఆలోచిస్తుందని, దీనికి తగిన నిధులను కూడా కేటాయిస్తుందన్నారు.

చందాలు వసూలు చేస్తాం

ఉస్మానియా ఆస్పత్రి ప్రాంగణంలో ఖాళీ స్థలంలో నూతన భవన నిర్మాణ జాప్యానికి నిధులే ఇబ్బందిగా మారితే తాము చందాలు వసూలు చేసి ఇస్తామని బిజెపి సభ్యులు రాజాసింగ్ అన్నారు. శాసనసభలో మంగళవారం జీరోవ అవర్‌లో ఆయన మాట్లాడుతూ ఉస్మానియా ఆస్పత్రిలో కొత్త భవనాన్ని నిర్మిస్తామని హామీనిచ్చారని, దీనిని వెంటనే పనులు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.

గవర్నర్ ప్రసంగం రాష్ట్రాభివృద్ధికి ప్రతిబింబం

- **పెరిగిన ఆర్థిక వృద్ధి రేటు**
- **సమపాళ్ళలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు**

మన తెలంగాణ / హైదరాబాద్ : కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం వివిధ రంగాల్లో సాధించిన అభివృద్ధి, ఆర్థికంగా సాధిస్తున్న ప్రగతి గవర్నర్ ప్రసంగంలో ప్రతిబింబించాయని అధికార పార్టీ ఎమ్‌ఎల్‌ఏలు, అక్బరుద్దీన్ ఒవైసీలు వ్యాఖ్యానించారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంలో మంగళవారం శాసనసభలో జరుగుతున్నచర్చలో చీఫ్ విప్ కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ, తెలంగాణలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు సమపాళ్ళలో అమలవుతున్నాయన్నారు. జాతీయ తలసరి ఆదాయం కంటే రాష్ట్ర తలసరి ఆదాయం గణనీయంగా పెరిగిందని, ఆర్థిక వృద్ధి రేటు గణనీయంగా పెరిగిందన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి దేశానికే ఆదర్శంగా ఉన్నాయని, ఉద్యమ నాయకుడిగా సీఎం కేసీఆర్‌కు ప్రతి మూలనున్న సమస్య తెలుసని, అందులో భాగమే పథకాలని అన్నారు. రైతుల రుణ మాఫీ, పెట్టుబడి సాయం, బీమా సదుపాయం, భూ రికార్డుల ప్రక్షాళన, కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు, గోదాముల సామర్థ్యాన్ని పెంచడం, మిషన్ కాకతీయతో చెరువుల పునరుద్ధరణ, మిషన్ భగీరథతో ఇంటింటికి రక్షిత మంచినీరు.. ఇలా ఎన్నో పథకాలు తెలంగాణ ప్రత్యేకత అని అన్నారు. 24 గంటల ఉచిత కరెంటును సరఫరా చేస్తున్నామని, టిఎస్ పాస్ ద్వారా పారిశ్రామిక అభివృద్ధి,ఐటీ రంగంలో ఎగుమతుల్లో వృద్ధి, ఐటీ రంగాన్ని వరంగల్, కరీంనగర్, నిజామాబాద్ జిల్లాలకు విస్తరింపజేయడం.. ఇలా ఎన్నో కెసిఆర్ ప్రత్యేకత అని అన్నారు. ఎమ్‌ఎల్‌ఏ కెపి.వివేకానంద మాట్లాడుతూ రాష్ట్ర ముఖచిత్రాన్ని ఆవిష్కరించేలా బంగారు తెలంగాణ లక్ష సాధన దిశగా గవర్నర్ ప్రసంగం సాగిందన్నారు. ప్రజల జీవితాల్లో సమూల మార్పు కు ప్రభు త్వం చర్యలు చేపట్టిందని, 46 నెలల పాలనలోనే రాష్ట్ర అభివృద్ధిని ప్రపంచానికి చూపించామన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సుస్థిరమైన అభివృద్ధి తెలంగాణలో సాగుతుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును రాష్ట్ర గవర్నర్‌తో పాటు పలువురు సందర్శించి ప్రశంసించారని పేర్కొన్నారు.

మెట్రో డిమాండ్ మాదే : అక్బరుద్దీన్

నగరానికి మెట్రోరైల్ కావాలని డిమాండ్ చేసిందే ఎంఐఎం పార్టీ అని, కానీ నేడు తాము ప్రాతినిధ్యం వహించే పాతనగరానికే మెట్రో లేకపోవడం దురదృష్టకరమని ఎంఐఎం సభ్యుడు అక్బరుద్దీన్ ఒవైసీ వ్యాఖ్యానించారు. ఇప్పటి వరకు ప్రభుత్వం చర్యలు కూడా తీసుకోలేదని, ప్రభుత్వం తల్చుకుంటే అన్ని రకాల అనుమతులు వస్తాయని, కానీ తాము సూచించిన చోట మెట్రో స్టేషన్ల నిర్మాణానికి అనుమతులు లభించవని ఎద్దేవా చేశారు. పాత నగరంలో మెట్రో ఏర్పాటుకు చర్యలు తీసుకుంటే పర్యాటకం మరింత పెరుగుతుందన్నారు. ఐదు వేల కోట్ల ప్రత్యేక ప్యాకేజీని ఏర్పాటు చేసి పాతబస్తీలో అభివృద్ధి చేయాలన్నారు. రాష్ట్రానికి కరెన్సీ ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. ఏటీఎంలన్నీ బోసిపోతున్నాయని తెలంగాణలోని పరిస్థితి ఉత్తర ప్రదేశ్‌లో ఎం దుకు లేదని ప్రశ్నించారు. రైతులకు శ్రేయస్సుకు కేంద్రం, రాష్ట్రం ఎన్నో రకాలుగా చేయూతనందించినా ఇంకా ఎందుకు ఈత్మహత్య లు జరుగుతున్నాయో వెల్లడించాలని డిమాండ్ చేశారు. విద్యుత్‌కు అంతరాయం లేదని ప్రభుత్వం చెప్తున్నా పాతనగరంలో మాత్రం నిర్వహణ పేరుతో గంటల తరబడి కరెంటు కోత అమలవుతోందన్నారు. వక్ఫ్‌బోర్డు అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మారిందన్నారు.

ప్యానెల్ స్పీకర్లు ముగ్గురు

శాసనసభ సమావేశాల నేపథ్యంలో స్పీకర్ ముగ్గురిని ప్యానల్ స్పీకర్లుగా ప్రకటించారు. ఎంఎల్ఏలు బాజిరెడ్డి గోవర్ధన్, రెడ్యానాయక్, కొండా సురేఖ సభ అవసరాలకు అనుగుణంగా ప్యానెల్ స్పీకర్లుగా వ్యవరిస్తారన్నారు.

వెబ్‌సైట్‌లో టిఆర్‌టి ప్రాథమిక 'కీ'

మనతెలంగాణ/హైదరాబాద్: ఉపాధ్యాయ నియామక పరీక్ష (టిఆర్‌టి)ల ప్రాథమిక కీలను టిఎస్‌పిఎస్‌సి ఖరారు చేసింది. బుధవారం నుంచి వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచనున్నట్లు వెల్లడించింది. ఈ ప్రాథమిక కీలపై ఈ నెల 21 నుంచి 31 అభ్యంతరాలు స్వీకరించనున్నట్లు టిఎస్‌పిఎస్‌సి కార్యదర్శి ఒక ప్రకటనలో తెలిపారు. వెబ్‌సైట్‌లో పొందుపరిచిన లింక్ ద్వారా కేవలం ఇంగ్లీష్‌లోనే అభ్యంతరాలు పంపించాలని పేర్కొన్నారు. ఇతర భాషలలో అభ్యంతరాలు పంపించాలనుకునే అభ్యర్థులు పిడిఎఫ్ రూపంలో అటాచ్ ఫైల్ లింక్ ద్వారా అప్‌లోడ్ చేయాలని అన్నారు. పిడిఎఫ్ ఫైల్‌లో హాల్‌టికెట్ నెంబర్, పేపర్ కోడ్, సీరీస్, ప్రశ్న నెంబర్ తదితర వివరాలు ఉండాలని తెలిపారు. టిఆర్‌టి పరీక్షలు గత నెల 24 నుంచి మార్చి 4 వరకు నిర్వహించారు.

నేడు మంత్రివర్గ సమావేశం

మన తెలంగాణ /హైదరాబాద్ : ముఖ్యమంత్రి కెసిఆర్ అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం బుధవారం సాయంత్రం ప్రగతి భవన్‌లో జరగనుంది. రాష్ట్ర బడ్జెట్‌కు ఈ సమావేశం ఆమోదం తెలపనుంది. గురువారం ఉదయం రాష్ట్ర ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ రానున్న ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. బడ్జెట్‌కు మంత్రివర్గం ఆమోదం తెలపడంతో పాటు ఎనిమిది బిల్లులు, ఆర్డినెన్సులకు కూడా ఆమోదం తెలిపే అవకాశం ఉంది. తప్పనిసరి తెలుగు చట్టం, పట్టాదారు పాస్‌బుక్‌ల చట్ట సవరణ, పంచాయతీరాజ్ చట్ట సవరణ, మున్సిపల్ పరిపాలన చట్ట సవరణ... ఇలా మొత్తం ఎనిమిది బిల్లులను ప్రభుత్వం ఈ సమావేశాల్లో ప్రవేశపెట్టనున్నందున వీటికి కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపే అవకాశం ఉంది.

అన్ని వర్గాలకు న్యాయం

మన తెలంగాణ/హైదరాబాద్ : రైతులు, విద్యార్థులు, యువత, మహిళ ఇలా అన్ని వర్గాలకు తమ ప్రభుత్వం న్యాయం చేస్తోందని టిఆర్ఎస్ ఎంఎల్‌సి పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై శాసనమండలిలో మంగళవారం జరిగిన స్వల్పకాల వ్యవధి చర్చలో ఆయన ప్రసంగిస్తూ, రైతు సమన్వయ సమితులను ఏర్పాటు చేసుకుని అన్నదాతలకు చేయూత నిస్తున్నామని, కోటి ఎకరాలకు సాగునీరు ఇవ్వాలన్న లక్ష్యంతో ప్రాజెక్టు పనులు శరవేగంగా జరుగుతున్నట్లు తెలిపారు.

సిండికేట్ బ్యాంక్ — ప్రాంతీయ కార్యాలయం-1, 6-3-915, HMWS & SB బిల్డింగ్, హైదరాబాద్ - 500004. ఫోన్ నం.: 040-23311943.
Ref. No. : 581/DNPP/3053/ROCH/1882/2017-2018 Date : 13-03-2018
డిమాండ్ నోటీసు
[illegible]
ప్రదేశం : హైదరాబాద్, తేదీ : 13.03.2018, సం/-అధీకృత అధికారి, సిండికేట్ బ్యాంక్

బ్యాంక్ ఆఫ్ బరోడా — బర్కత్‌పుర బ్రాంచ్, 3-4-490/బి, ఆర్.బియర్ రెడ్డి కాలేజ్ రోడ్, బర్కత్‌పుర, హైదరాబాద్ - 500027
రూల్ 8(1) స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)
[illegible]
తేదీ: 08.03.2018 సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి,
ప్రదేశం: హైదరాబాద్ బ్యాంక్ ఆఫ్ బరోడా

ఓరియంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్ (భారత ప్రభుత్వ రంగ సంస్థ) — క్లస్టర్ మానిటరింగ్ ఆఫీస్ (బ్రాంచ్ బిజినెస్) సౌతర్న్ స్క్వేర్ ప్లాజా, మౌంట్ రోడ్, చెన్నై - 600002
బహిరంగ ప్రకటన
ఈ నోటీసు ద్వారా తెలియజేయడమేమనగా లాకర్ అద్దెదారులకు ఈ నోటీసు తేదీ నుండి 15 రోజులలోపుగా అద్దె బకాయిలను పూర్తిగా చెల్లించమని కోరుతూ, విఫలమైనట్లయితే పర్యవసానముగా బ్యాంక్ వారు వారి లాకర్లను అద్దెదారు యొక్క పూర్తి బాధ్యతపై మరియు బలవంతముగా తెరిచెదరు.

క్ర.సం	SOL ID	బ్రాంచ్ పేరు	లాకర్ నెం	వినియోగదారుని పేరు
1	1153	బాలానగర్	AA29	కె.ఎల్. నర్సింహా రావ్
2	1153	బాలానగర్	BB54	రిటైర్ రాజ్ సింగ్ & ప్రమీత్ పి పరిక్
3	1153	బాలానగర్	AA25	యం. అశోక్ రెడ్డి
4	1153	బాలానగర్	BB44	ఎ.సునీల్ కుమార్
5	1077	బోయిన్‌పల్లి	AA23	టి పావని
6	1077	బోయిన్‌పల్లి	DD236	శారదా పటేల్
7	1077	బోయిన్‌పల్లి	CC194	చంపావతి పాట్నీ
8	1077	బోయిన్‌పల్లి	FF360	వి. సందీప
9	1077	బోయిన్‌పల్లి	CC174	జి. రాజేశం
10	1077	బోయిన్‌పల్లి	CC127	బానాల చంద్రశేఖర్
11	1077	బోయిన్‌పల్లి	CC214	ఎస్. అమృతరావు
12	1077	బోయిన్‌పల్లి	AA9	జస్బీర్ కౌర్
13	1077	బోయిన్‌పల్లి	FF377	ఎస్.ఎస్.కె.వి. ప్రసాద్
14	1077	బోయిన్‌పల్లి	AA42	ఆర్. రామకృష్ణ
15	1077	బోయిన్‌పల్లి	FF385	పి.పాల్ సుధీర్
16	1077	బోయిన్‌పల్లి	FF376	జి.వి. రవికుమార్
17	1077	బోయిన్‌పల్లి	BB118	ఎల్. సరోజిని
18	1077	బోయిన్‌పల్లి	FF395	దేవయాని రావు
19	1077	బోయిన్‌పల్లి	CC173	ఎం. రవికిరణ్ రెడ్డి
20	1077	బోయిన్‌పల్లి	AA18	టి. వెంకట్‌రెడ్డి
21	1077	బోయిన్‌పల్లి	BB91	శబరి కలప్ప
22	1077	బోయిన్‌పల్లి	AA65	మహ్మద్ యం. రబ్బాని
23	1077	బోయిన్‌పల్లి	BB126	సుచరిత & రామకృష్ణ
24	1077	బోయిన్‌పల్లి	DD239	అరవింద్ రేఖ గద్దం
25	1077	బోయిన్‌పల్లి	BB100	పరుచూరి రామకోటి
26	1077	బోయిన్‌పల్లి	CC153	ఎం. విజయరాఘవన్
27	1077	బోయిన్‌పల్లి	FF386	సుమీత్ మజుందార్
28	1077	బోయిన్‌పల్లి	AA14	ఎల్‌ఎస్ ఇండియా ప్రై.లి.
29	1077	బోయిన్‌పల్లి	FF361	కె.కె. మోహన్ గాంధీ & కె. జ్యోతి
30	1077	బోయిన్‌పల్లి	FF373	థామస్ జార్జ్
31	1077	బోయిన్‌పల్లి	BB111	సీమ కేజ్రివాల్
32	1077	బోయిన్‌పల్లి	EE351	ఎల్. శ్యామల
33	5272	సంతోష్‌నగర్	AA13	ఎం. మహేందర్ రెడ్డి
34	5272	సంతోష్‌నగర్	AA31	కె. వెంకట్‌రెడ్డి
35	5272	సంతోష్‌నగర్	BB3	కె.వి.ఆర్. రెడ్డి
36	5272	సంతోష్‌నగర్	CC4	కె. గోవింద్‌రెడ్డి
37	5272	సంతోష్‌నగర్	BB26	జి. రామ్ మోహన్‌రెడ్డి
38	5272	సంతోష్‌నగర్	CC18	మీర్జా యాసీన్‌బేగ్
39	5272	సంతోష్‌నగర్	CC6	ఎ. సత్యనారాయణ
40	5272	సంతోష్‌నగర్	CC8	టి. మంజులత & టి. సప్న
41	5272	సంతోష్‌నగర్	CC9	టి. మధుసూదన్ రెడ్డి
42	5272	సంతోష్‌నగర్	DD34	ఎస్. ప్రశాంతి
43	1076	కాప్రా	AA27	జె.ఎల్. నవీన్
44	1076	కాప్రా	AA50	[illegible]
45	1076	కాప్రా	EE319	సి.ఎస్. విజయ్
46	1076	కాప్రా	DD222	లక్ష్మీ ప్రశాంతి
47	1076	కాప్రా	AA65	వందన రవి
48	1076	కాప్రా	BB104	పి. కాశీనాథ్ [illegible]
49	1076	కాప్రా	DD266	పి. విజయ లక్ష్మి

తేదీ: 13.03.2018 సం/- డిప్యూటీ జనరల్ మేనేజర్
ప్రదేశం: హైదరాబాద్ ఓరియంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్

పృథ్వి ఎస్సెట్ రికన్‌స్ట్రక్షన్ అండ్ సెక్యూరిటైజేషన్ కంపెనీ లిమిటెడ్ (PARAS) — 040-41413301, www.paras.org.in
బహిరంగ ప్రకటన
[illegible]
తేదీ:14.03.2018 ప్రదేశం: హైదరాబాద్ అధీకృత అధికారి

సిండికేట్ బ్యాంక్ — ప్రాంతీయ కార్యాలయం-1, 6-3-915, హెచ్ఎండబ్ల్యుఎస్ & ఎస్‌బి బిల్డింగ్, వెస్ట్ బ్లాక్, 2వ అంతస్తు, ఖైరతాబాద్, హైదరాబాద్-500004, ఫోన్:040-233511943
రికవరీ సెల్ డిమాండ్ నోటీస్
[illegible]
తేదీ: 13-03-2018 ప్రదేశం: హైదరాబాద్ సం/-అధీకృత అధికారి సిండికేట్ బ్యాంక్

కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్ (Can Fin Homes Ltd) — kukatpally@canfinhomes.com
స్థిరాస్తి అమ్మకం కొరకు వేలం ప్రకటన
[illegible]
తేదీ : 14.03.2018 ప్రదేశం : హైదరాబాద్ సం/- అధీకృత అధికారి కెన్‌ఫిన్‌హోమ్స్ లిమిటెడ్

ప్రజా సంక్షేమమే లక్ష్యంగా గవర్నర్ ప్రసంగం : నారదాసు



మన తెలంగాణ/హైదరాబాద్ : అధికారం అంటే ప్రజల సొమ్మును కాజేయడం కాదని, అధికారమంటే ఓ బాధ్యత అని టిఆర్ఎస్ ఎంఎల్‌సి నారదాసు లక్ష్మణ్‌రావు అన్నారు. గవర్నర్ ప్రసంగం ధన్యవాద తీర్మానంపై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలే కేంద్రంగా, ప్రజా సమస్యలే ఇతివృత్తంగా తమ ప్రభుత్వం పని చేస్తోందని, ఇదే అంశం గవర్నర్ ప్రసంగంలో స్పష్టమైందన్నారు. వ్యవసాయం రంగం అభివృద్ధి చెందకుండా రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందదని గ్రహించిన ముఖ్యమంత్రి నాణ్యమైన విత్తనాలు, ఎరువులతో పాటు చివరికి పెట్టుబడి కింద ఎకరాకు రూ.4వేలలను కూడా ఏప్రిల్ నుంచి ఇవ్వనున్నారని తెలిపారు. బడుగు, బలహీనవర్గాలు ఎక్కువ ఉన్న ఈ రాష్ట్రంలో సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా అభివృద్ధిపథంలో ముందుకు సాగేందుకు ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం చేపట్టని చర్యలు తమ ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా సాగిన గవర్నర్ ప్రసంగానికి సంపూర్ణ మద్దతు తెలిపారు. మరో సభ్యులు ఎం.ఎస్. ప్రభాకర్ రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికి పుష్కలంగా సాగు, తాగునీరు అందించడానికి ప్రపంచస్థాయిలో అత్యంత అద్భుతమైన కాళేశ్వరం ప్రాజెక్టును ప్రభుత్వం చేపట్టిందన్నారు. అదేవిధంగా హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దేందుకు అనేక అభివృద్ధి పనులు చేపట్టడమే కాకుండా వాటిని శరవేగంగా పూర్తి చేస్తోందన్నారు.

అసెంబ్లీ మీడియా పాయింట్



కాంగ్రెస్‌పై నిర్ణయం ఏకపక్షం : బిజెపి

మన తెలంగాణ/హైదరాబాద్: కాంగ్రెస్ సభ్యుల్ని మూకుమ్మడిగా సస్పెండ్ చేయడం, ఇద్దరి సభ్యుల శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేయడం లాంటి తీవ్రమైన నిర్ణయాన్ని గతంలో ఎన్నడూ తీసుకోలేదని, దీన్ని అందరి ఆమోదంతో తీసుకున్నట్లుగా ప్రకటించడం తగదని బిజెఎల్‌పి నేత కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఇది రాష్ట్రానికి దుర్దినమన్నారు. మీడియా పాయింట్ వద్ద ఎంఎల్‌ఎలు సండ్ర వెంకటవీరయ్య, ఆర్. కృష్ణయ్య, చింతల రాంచంద్రారెడ్డి, ఎన్‌విఎస్‌ఎస్ ప్రభాకర్‌లతో కలిసి కిషన్ రెడ్డి మాట్లాడుతూ, సభ్యులు సభ వ్యవహారాలకు విరుద్ధంగా నడుచుకోకుంటే చర్చించి, సభ ఆమోదంతో ఎథిక్స్ కమిటీకి నివేదించా లన్నా రు. ఏ పార్టీ అధికారంలో ఉంటే వాళ్లు అలాగే బహిష్కరించే విధంగా, సస్పెండ్ చేయడం మంచిది కాదన్నారు. జరిగిన ఘటనపై వీడియో పుటేజిలు చూపించలేదన్నారు. హెడ్‌సెట్ విసిరేయడం మంచి సాంప్రదాయం, సమర్థనీయం కాదని, అలా అని స్పీకర్ నిర్ణయం కూడా సరైంది కాదన్నారు.

చర్చించి.. చర్యలు తీసుకోవాల్సింది : టిడిపి

అధికార పార్టీ ఏకపక్షంగా వ్యవహరించిందని తెలుగుదేశం ఎమ్మెల్యే ఆర్.కృష్ణయ్య అన్నారు. మంచి చేసి పేరు నిలబెట్టుకోవాలని ఇలా నియంతలా ప్రవర్తించకూడాదన్నారు. పార్లమెంట్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాజ్యసభలో వెంకయ్యానాయుడు సభ్యులకు సమయం ఇస్తున్నారన్నారు. బిఎసి సమావేశం మరోసారి నిర్వహించి కాంగ్రెస్ సభ్యులపై చర్యలు తీసుకుని ఉంటే బాగుండేదని సండ్ర వెంకటవీరయ్య అన్నారు. అసెంబ్లీలో కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చర్యలను తమ పార్టీ సమర్థించడంలేదని, కానీ ప్రభుత్వం ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవడం మాత్రం తగదన్నారు. సీనియర్ శాసనసభ్యుడు, ప్రతిపక్ష నేత జానారెడ్డిని కూడా సస్పెండ్ చేయడం సరైన చర్య కాదని అభిప్రాయపడ్డారు.

ప్రభుత్వానిది కక్షపూరిత చర్యలు

దళితుల పక్షాన ఉన్న సంపత్, నల్గొండ లో అధికార పార్టీ చర్యలను బయటపెట్టిన కోమటిరెడ్డిల శాసనసభ సభ్యత్వం రద్దు ప్రభుత్వ కక్షపూరిత చర్య అని కాంగ్రెస్ నేత రేవంత్‌రెడ్డి అన్నా రు. దేశంలోనే సభలో అనర్హత వేటు వేసిన ఘనత సిఎం కెసిఆర్‌కే చెందుతుందన్నారు. న్యాయస్థానాల ముం దు ఇలాంటి చర్యలు నిలబడవన్నారు. అబద్ధాల ప్రసంగాలు చదివే గవర్నర్ ఇఎస్‌ఎల్ నరసింహన్, కెసిఆర్‌కు ఇవే చిట్టచివరి అసెంబ్లీ సమావేశాలన్నారు. మీడియా పాయింట్‌లో మంగళవారం రేవంత్ మాట్లాడుతూ స్వామిగౌడ్‌పై దాడి జరగనేలేదని, డ్రామాలో భాగంగానే వార్తలు ప్రసారమయ్యాయన్నారు. స్వామిగౌడ్ కంటికి దెబ్బ తగిలిందంటున్నారని, వీడియోను మాత్రం చూపెట్టట్లేదన్నారు. నల్లగొండలో కెసిఆర్‌పై పోటీ చేస్తానన్నందుకే కోమటిరెడ్డిపై కక్ష పెంచుకున్నారన్నారు.

పథకం ప్రకారమే దాడి : మంత్రి జగదీశ్‌రెడ్డి



శాసనసభ స్పీకర్ కాంగ్రెస్ సభ్యులపై తీసుకున్న నిర్ణయాన్ని జానారెడ్డి ప్రస్తావిస్తూ, తననెందుకు సస్పెండ్ చేశారని అమాయకంగా ప్రశ్నిస్తున్నారన్నారని, ఆయన నాయకత్వంలోనే ముందస్తు పథకం ప్రకారం ఈ దాడి జరిగిందని మంత్రి జగదీశ్‌రెడ్డి ఆరోపించారు. గవర్నర్‌పై వేసేందుకు ప్రయత్నించామని హెడ్‌సెట్ గురించి వారే నిసిగ్గుగా ప్రకటించుకోవడం దారుణమన్నారు. స్పీకర్ తనకున్న అధికారాల మేరకే 11 మంది కాంగ్రెస్ సభ్యులను సస్పెండ్ చేసి ఇద్దరు సభ్యుల శాసనసభ్యత్వాన్ని రద్దు చేశారని అన్నారు. అసెంబ్లీ మంగళవారం వాయిదా పడిన అనంతరం మంత్రి పట్నం మహేందర్ రెడ్డి, టిఆర్ఎస్ ఎంఎల్‌ఎలు వివేకానంద, చింతా ప్రభాకర్‌లతో కలిసి జగదీష్ రెడ్డి మీడియా పాయింట్‌లో పై విధంగా మాట్లాడారు. కాంగ్రెస్ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మైక్ హెడ్‌సెట్‌ను విసిరేసిన తరువాత ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి షేక్ హ్యాండ్ ఇచ్చారని, ఈ ప్రవర్తన టెర్రరిస్టులను తలపిస్తోందన్నారు. మీడియా అడిగిన ప్రశ్నలకు మంత్రి బదులిస్తూ ఛైర్మన్‌కు మైక్ హెడ్‌సెట్ తాకిన వీడియో పుటేజిని విడుదల చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.

కాంగ్రెస్ అసత్య ప్రచారాలు



రాజకీయ లబ్ది కోసం కాంగ్రెస్ పార్టీ ఆసత్య ప్రచారంతో తమను ఇబ్బంది పెట్టాలని చూస్తోందని టిఆర్ఎస్ ఎంఎల్ఎ ఆళ్ల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో ఎంఎల్ఎ వేముల వీరేశంతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడుతూ, ప్రజల సమస్యలపై చర్చించేందుకు విపక్షాలకు ఎంత సమయమైనా ఇస్తామని సిఎం ప్రకటించినా, కాంగ్రెస్ సభ్యులు అందుకు విరుద్ధంగా వ్యవహరించారన్నారు. వేముల వీరేశం మాట్లాడుతూ కాంగ్రెస్‌ను ప్రజలు విశ్వసించడం లేదన్నారు. బిఎసిలో చర్చించే నిర్ణయం తీసుకున్నామన్నారు. నాడు తెలంగాణ కోసం హరీశ్ రావు బల్లలు ఎక్కి నిరసన తెలిపారన్నారు. నిబంధనలకు అనుగుణంగానే సభ్యత్వం రద్దుపై నిర్ణయం తీసుకున్నామన్నారు.

రూ.100 కోట్లతో ఎన్ఆర్ఐ పాలసీ : రాష్ట్రం నుంచి గల్ఫ్, ఇతర దేశాలకు పనికి వెళ్లిన వారికోసం ఎన్ఆర్ఐ పాలసీని తీసుకోచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా టిఆర్ఎస్ ఎంఎల్ఎ బాజిరెడ్డి గోవర్ధన్ తెలిపారు. ఈ బడ్జెట్‌లోనే రూ.100 కోట్లు ప్రకటించే అవకాశం ఉందని, మంత్రి కెటిఆర్ దీనిపై సానుకులంగా స్పందించారని తెలిపారు. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ పాస్‌పోర్టు గడువు ముగిసిన, పోగొట్టుకున్న వారికి, గల్ఫ్‌లో పనికోసం వెళ్లి చనిపోయిన వారి మృతదేహాలు దేశానికి తెప్పించేందుకు, ఏజెంట్లతో మోసపోయిన వారి కోసం ఎన్ఆర్ఐ పాలసీ ఉపకరిస్తుందన్నారు.

బిటి విత్తనాల ధర ఖరారు

- **బిజి–1 రూ.635, బిజి–2 రూ.740**
- **గెజిట్ జారీ చేసిన కేంద్రం**
- **పసలేని విత్తనాలకు అధిక ధరలు : రైతు సంఘాల విమర్శ**

మన తెలంగాణ/హైదరాబాద్ : బిటి కాటన్ బిజి–1, బిజి–2 పత్తి విత్తన ప్యాకెట్ ధరలను కేంద్రం నిర్ణయించింది. 450 గ్రాముల ప్యాకెట్ బిజి–1 పత్తి విత్తన ప్యాకెట్ ధర రూ. 635, బిజి–2 విత్తన ప్యాకెట్ ధరను రూ. 740గా నిర్ణయిస్తూ సోమవారం గెజిట్‌ను విడుదల చేసింది. ఇందులో బిజి–2 విత్తనానికి గత ఏడాదితో చూస్తే రూ. 10 తగ్గించిమోన్‌శాంటోకు రాయల్టీని రూ. 39గా నిర్ణయించింది. గత ఏడాది ఈ ధర రూ. 800గా ఉండగా రాయల్టీ రూ. 49గా ఉంది. కేంద్రం నిర్ణయించిన ఈ ధరపై వ్యవసాయ నిపుణులు, రైతు సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులను నట్టేటా ముంచడానికే కేంద్రం బిజి–1, బిజి–2 పత్తి విత్తనాలను అంటగట్టేందుకు సిద్ధమైందని విమర్శిస్తున్నారు. వాస్తవానికి బిజి–1 విత్తనం 2006లోనే గులాబీ రంగును పురుగును తట్టుకునే శక్తిని కోల్పోయింది. దాంతో మరోమారు జన్యుమార్పిడి చేసి బిజి–2 పత్తి విత్తనాన్ని ప్రవేశపెట్టింది. ఇది కూడా 2012 నాటికి గులాబీ రంగు పురుగును తట్టుకునే శక్తి కోల్పోయింది. మరోవైపు పర్యావరణాన్ని దెబ్బతీసే అనుమతి లేని బిజి–3 పత్తి విత్తనాలు అక్రమంగా విక్రయిస్తున్నారు. ఇటీవల రాష్ట్ర వ్యవసాయ శాఖ తనిఖీల్లో ఇవి పట్టుబడ్డటం గమనార్హం. కేంద్ర ప్రభుత్వం వీటన్నింటిని దృష్టిలోకి తీసుకోకుండా బిటి పత్తి విత్తనాలను రైతులకు అంటగడుతోందని రైతు సంఘాల నాయకులు విమర్శిస్తున్నారు. నాన్ బిటి వైపు రైతులను మళ్లించే దిశగా కృషి చేయడం లేదని పేర్కొంటున్నారు. పేటెంట్ లేకున్నా మోన్‌శాంటో అక్రమంగా వందల కోట్ల రాయల్టీ వసూలు చేస్తోంది. ఒకవేళ పేటెంట్ హక్కులు ఉన్నాయనుకున్నా.. పదేళ్ల తర్వాత అవి రద్దవుతాయి. కానీ అవి



వచ్చి 15 ఏళ్లు నిండినా ఇంకా రాయల్టీ వసూలు చేసేందుకు కేంద్రం అనుమతించడం గమనార్హం.

బిజి–1, బిజి–2 రెండూ వద్దు ! : దొంతి నర్సింహారెడ్డి

బిజి–1, బిజి–2 గులాబీ రంగును తట్టుకునే శక్తిని కోల్పోయాయి. పస లేని ఈ విత్తనాలను కంపెనీల చేత విక్రయించవద్దు. అయినా కేంద్రం వాటినే మళ్లీ అంటగడుతోంది. బిజి–3 అనుమతి లేకున్నా మార్కెట్‌లోకి ప్రవేశస్తోంది. రానున్న వానాకాలం సీజన్‌లో రైతులు పత్తి సాగు చేయకపోవడమే శ్రేయస్కారం. రాయల్టీ ఇచ్చేది లేకున్నా నిర్ణయించి రైతుల చేత కట్టించడం దారుణం.

సిరిసిల్లలో అపరెల్ సూపర్ హబ్ : కెటిఆర్



మనతెలంగాణ/హైదరాబాద్: సిరిసిల్ల సమీపంలో ప్రభుత్వ, తమిళనాడుకు చెందిన కెవై వెంచర్స్ భాగస్వామ్యంతో రూ.100 కోట్లతో అపరెల్ సూపర్ హబ్ ఏర్పాటు కానుందని రాష్ట్ర ఐటి, చేనేత, జౌళి శాఖ మంత్రి కె.తారక రామారావు వెల్లడించారు. ఇందుకు సంబంధించి మంగళవారం సచివాలయంలో ఒప్పందం కుదిరింది. ఈ సందర్భంగా మంత్రి కెటిఆర్ మాట్లాడుతూ, కొత్తగా ఏర్పాటు కానున్న అపరెల్ సూపర్ హబ్ ద్వారా ప్రత్యక్షంగా 15 వేల మందికి, పరోక్షంగా మరో 15 వేల మందికి ఉపాధి లభించనునందని తెలిపారు. నేత కార్మికుల కుటుంబాలలో మహిళలకు సరైన ఉపాధి లేక బీడీ పరిశ్రమ వైపు వెళ్తున్నారని, ఈ హబ్ ద్వారా మహిళలకు ఉపాధి లభిస్తుందని చెప్పారు. కుటీర పరిశ్రమలను సమీకృతం చేసి అందరికీ ఉత్పాదకత పెంచే అవకాశం లభిస్తుందన్నారు. చేనేత, నేత కార్మికుల సమస్యలపై సిఎం కెసిఆర్‌కు లోతైన అవగాహన ఉందని, వారి సంక్షేమం కోసం గత బడ్జెట్‌లో రూ.1,200 కోట్లు కేటాయించారని చెప్పారు. గతంలో సూరత్, భివాండి వంటి ప్రాంతాలకు వలసపోయిన నేతన్నలు తిరిగి స్వరాష్ట్రానికి వచ్చేలా భరోసానిచ్చే చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. నూలు, రసాయనాలపై 50 శాతం రాయితీ ఇస్తున్నామని తెలిపారు. నేత కార్మికులకు సామాజిక భద్రత కల్పిస్తున్నామని అన్నారు. వరంగల్‌లో దేశంలోనే అతిపెద్ద మెగా టెక్స్‌టైల్ పార్క్‌కు శ్రీకారం చుట్టామని తెలిపారు. దాంతోపాటు పోచంపల్లి, గద్వాల్, నారాయణ్‌ఖేడ్ వంటి ప్రాంతాలలో నేత కార్మికులకు ఉపాధి కల్పించే కార్యక్రమాలు చేపడుతున్నామని పేర్కొన్నారు. తమిళనాడులోని తిరుపూర్‌లో వస్త్ర ఉత్పత్తిని అధ్యయనం చేశామని, దానిని దృష్టిలో ఉంచుకునే అపరెల్ సూపర్ హబ్ ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐటి శాఖ కార్యదర్శి జయేష్ రంజన్, కే వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సిఇఒ సుశీంద్రన్, టెక్స్‌టైల్ శాఖ సంచాలకులు శైలజ రామయ్యార్ పాల్గొన్నారు.

నేరానికి శిక్ష తప్పదు

మన తెలంగాణ / హైదరాబాద్ : ఇద్దరు కాంగ్రెస సభ్యుల సభ్యత్వాన్ని రద్దు చేయడంతో పాటు పదకొండు మందిని సెషన్ మొత్తానికి సస్పెండ్ చేయడాన్ని మంత్రి కెటిఆర్ సమర్థించుకున్నారు. గవర్నర్ ప్రసంగం సమయంలో కాంగ్రెస్ సభ్యులు వ్యవహరించిన తీరు ఆక్షేపణీయమని, హెడ్‌ఫోన్ విసిరివేయడంతో మండలి చైర్మన్ కంటికి గాయం కావడం లాంటి ఘటనలు జరిగినప్పుడు శిక్షలు కూడా కఠినంగానే ఉండాలని అభిప్రాయపడ్డారు. సచివాలయంలో మంగళవారం సాయంత్రం పాత్రికేయులతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ, ఇలాంటి చర్యలు తీసుకోవడం మన దేశ చట్టసభల్లో ఎప్పటి నుంచో ఉన్న సంప్రదాయమేనని, ఇప్పుడు తెలంగాణలో మాత్రమే జరుగుతున్న కొత్త నిర్ణయం కాదని వ్యాఖ్యానించారు. గతంలో మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, అసెంబ్లీలలో సైతం అనుచితంగా ప్రవర్తించిన సభ్యులపై కఠిన చర్యలు తీసుకున్నారని గుర్తుచేశారు. కాంగ్రెస్ సభ్యులు వ్యవహరించిన తీరు వీడియో దృశ్యాల్లో చూసినప్పుడు చాలా స్పష్టంగా అర్థమవుతోందన్నారు. నేరానికి పాల్పడినవారు, ప్రోత్సహించినవారు కూడా శిక్షార్హులేనని అన్నారు.

త్వరలో రెండు స్థానాలకు ఉప ఎన్నికలు?

మన తెలంగాణ / హైదరాబాద్ : త్వరలో జరగనున్న కర్నాటక అసెంబ్లీ ఎన్నికలతో పాటే మన రాష్ట్రంలోనూ రెండు అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరగనున్నాయని ఒక మంత్రి వ్యాఖ్యానించారు. బడ్జెట్ సమావేశాల్లో భాగంగా మంగళవారం ఉదయం కాంగ్రెస్ శాసనసభ్యులను ఈ సెషన్ మొత్తానికి సస్పెండ్ చేయడంతో పాటు ఇద్దరి సభ్యత్వాన్ని రద్దు చేస్తూ తీసుకున్న నిర్ణయం అనంతరం ఒక మంత్రి అసెంబ్లీ లాబీలో ఈ రకమైన వ్యాఖ్యలు చేశారు. శాసనసభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సంపత్‌కుమార్‌ల సభ్యత్వాన్ని రద్దు చేస్తూ శాసనసభ మూజువాణి ఓటుతో ఆమోదం తెలిపినందున ఆ రెండు స్థానాలు ఖాళీకాక తప్పదని, మరో 13 నెలల వ్యవధి ఉన్నందువల్ల దాదాపుగా ఉప ఎన్నిక అనివార్యమవుతుందని, కేంద్ర ఎన్నికల సంఘం ఈ రెండు స్థానాల్లో ఉప ఎన్నికలను కర్నాటక అసెంబ్లీ ఎన్నికలతో పాటు నిర్వహించే అవకాశముందని జోస్యం చెప్పారు. అసెంబ్లీ సభ్యత్వం నుంచి ఆ ఇద్దరిని బహిష్కరించిన విషయాన్ని కేంద్ర ఎన్నికల సంఘానికి వీలైనంత త్వరగా సమాచారం చేరవేస్తామని, రెండు అసెంబ్లీ స్థానాలు ఖాళీగా ఉన్నాయన్న అంశాన్ని వివరిస్తామని తెలిపారు. ఖాళీ స్థానాలను భర్తీ చేయడంపై కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకుంటుందని పేర్కొన్నారు. అయితే ఉప ఎన్నికలపై నిర్ణయం తీసుకోవాల్సింది కేంద్ర ఎన్నికల సంఘమే అయినా ప్రస్తుత పరిస్థితుల్లో ఉప ఎన్నిక అనివార్యం అయ్యే సూచనలు కనిపిస్తున్నాయని పేర్కొన్నారు. ఒక శాసనసభ్యుడి పదవీకాలం ఇంకా ఆరు నెలల కంటే ఎక్కువ మిగిలి ఉన్నప్పుడు, ఒకవేళ ఉప ఎన్నిక నిర్వహించిన తర్వాత మరో ఆరు నెలల పాటు పదవీకాలంలో ఉండాల్సినప్పుడు, అంటే మొత్తం కలిపి పన్నెండు నెలల వ్యవధి ఉన్నట్లయితే ఉప ఎన్నిక అనివార్యమవుతుందని వివరించారు. ప్రస్తుతం 13 నెలల సమయం ఉంది కాబట్టి పై రెండు షరతుల ప్రకారం ఉప ఎన్నిక అనివార్యం అవుతుందని వ్యాఖ్యానించారు. అధికార పార్టీ ఎమ్మెల్యే ఒకరు లాబీలో మీడియాతో మాట్లాడుతూ ఉప ఎన్నికలైనా, సాధారణ ఎన్నికలైనా 'వార్ వన్‌సైడే అవుతుంది' అని వ్యాఖ్యానించారు. నల్లగొండ, ఆలంపూర్‌లలో అధికార పార్టీ అభ్యర్థులే గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు.

అరాచకాలకు మద్దతిస్తారా?

- **బిజెపిపై సిఎం కెసిఆర్ ధ్వజం**
- **అసహనం మంచిది కాదు : కిషన్‌రెడ్డి**





మన తెలంగాణ/హైదరాబాద్: చట్టసభల్లో ప్లకార్డుల అంశంపైనా, కాంగ్రెస్ సభ్యుల సస్పెండ్ అంశంపైనా ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు, బిజెఎల్‌పి నేత జి.కిషన్ రెడ్డిల మధ్య శాసనసభలో మంగళవారం వాదనలు చోటుచేసుకున్నాయి. కాంగ్రెస్ సభ్యుల నిరసనలపై కిషన్‌రెడ్డి ప్రస్తావన తీసుకురాగానే, ముఖ్యమంత్రి జోక్యం చేసుకొని 'అరాచకాలకు మద్దతునిస్తారా..? సభలో లేనివారి గురించి మాట్లాడొద్దని సూచించారు. 'వారి పద్ధతిలో (పార్లమెంట్‌లో ఎంపిలు) వారు, అక్కడి పరిస్థితులకు అనుగుణంగా నిరసన తెలుపుతున్నారు. చాలా పార్టీలవారు నిరసన తెలుపుతున్నారు. తాము పోకపోతే వెనుకబడుతామనే టిఆర్ఎస్‌వారు కూడా పోయార'ని చెప్పారు. అందుకు కిషన్‌రెడ్డి స్పందిస్తూ 'అసహనం మంచిదికాదు. ఇలా బుల్‌డోజ్ చేయడమూ మంచికాద'న్నారు. పార్లమెంట్‌లో ప్లకార్డులు పట్టిన వారు ఇక్కడి ఎంపిలు కాబట్టే అక్కడి విషయాన్ని తాను ప్రస్తావించానని, పార్లమెంట్‌లో అలా చేయడం మంచిదా అని ప్రశ్నించారు. దీంతో సిఎం ప్రతిస్పందిస్తూ 'వితండవాదాలు వద్దు. సభలో ఒకసారి నిర్ణయం జరిగిన తర్వాత లేనిపోని కథలు వస్తున్నాయి. జరిగిన ఘటనను సమర్థిస్తున్నారా?' అని సిఎం ప్రశ్నించారు. ముగ్గురు, నలుగురు ఉన్న సభ్యులే ఇంత సమయం తీసుకున్నారని, సభ అంటే మీరేనా, సభలో ఉన్న మిగతా 2/3 ఉన్న సభ్యులు ఏం కావాలని, మౌనం పాటించాలా అని ప్రశ్నించారు.

జానారెడ్డి ఏం చేశారో తెలుసా...?


'జానారెడ్డి ఏం చేశారో మా దగ్గర రిపోర్టులు లేవా? ఉట్టిగానే సస్పెండ్ చేస్తామా? జానారెడ్డిపై మాకు గౌరవం లేదా? జానారెడ్డిని అందరికంటే మేమే ఎక్కువగా గౌరవించా'మని సిఎం కెసిఆర్ వ్యాఖ్యానించారు. 'జానారెడ్డి మీరు ఒకటవుతాకుంటే అలాగే కానీయండి' అని అన్నారు. సభ నుంచి జానారెడ్డిని సస్పెండ్ చేయడం మంచిది కాదని,తాము వ్యతిరేకిస్తున్నామని, సభలో ఆయన క్రమశిక్షణగా ఉన్నారని, బిఎసి సమావేశంలో జానా స్వచ్ఛందంగా పశ్చాతాపాన్ని, బాధను వ్యక్తం చేశారని, సస్పెండ్ నుంచి ఆయను మినహాయించాలని కిషన్‌రెడ్డి కోరగా సిఎం పై విధంగా స్పందించారు.

కాంగ్రెస్‌లో నైరాశ్యం: అక్బరుద్దీన్ ఒవైసి

దేశవ్యాప్తంగా ఓడిపోతుండడంతోనే కాంగ్రెస్ సభ్యులు నైరాశ్యంతో ప్రవర్తించారని ఎంఐఎం శాసనసభాపక్ష నేత అక్బరుద్దీన్ ఒవైసి అన్నారు. ప్రజాస్వామ్యంలో నిరసనలకు హక్కు ఉంటుందని,కాని ఆ హక్కుల పేరుతో హద్దులు దాటొద్దన్నారు. కాంగ్రెస్ నేతలు వీధి రౌడీల్లాగ వ్యవహరించారని చెప్పారు. ఈ ఘటనపై విచారణ జరిపి వాస్తవాలను వెల్లడించాలని కోరారు. జానారెడ్డి నిస్సహాయ పరిస్థితిలో ఉన్నారని, అందుకే ఆయనపై సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని కోరారు. సభలో కాంగ్రెస్ సభ్యులు సస్పెన్షన్ అంశంపై అక్బరుద్దీన్ ఒవైసి మాట్లాడుతూ తన ఇరవై ఏళ్ల కాలంలో సభ్యత్వం రద్దు ప్రస్తావనే వినలేదన్నారు. సభలో ప్లకార్డులను ప్రదర్శించాల్సిన అవసరం లేదని, మైక్ ద్వారానే తమ నిరసనను వ్యక్తం చేసే అవకాశం ఉంటుందని చెప్పారు.

పకడ్బందీగా 'పది' పరీక్షలు

- **మాల్ ప్రాక్టీస్ జరుగకుండా కట్టుదిట్టమైన చర్యలు**
- **రాష్ట్రవ్యాప్తంగా 2,542 కేంద్రాల ఏర్పాటు**



మనతెలంగాణ/హైదరాబాద్ : ఈ నెల 15 నుంచి ప్రారంభం కానున్న పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించనున్నామని, తగిన ఏర్పాట్లు చేశామని, మాల్ ప్రాక్టీస్ జరుగకుండా చర్యలు తీసుకుంటున్నామని, సమస్యాత్మక కేంద్రాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేశామని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ జి.కిషన్ తెలిపారు. మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ పరీక్షల విభాగం సంచాలకులు సుధాకర్‌తో కలిసి కమిషనర్ మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా 11,103 పాఠశాలల నుంచి 5,38,867 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్నారని, అందులో 2,76,388 మంది బాలురు అని తెలిపారు. 5,03,117 మంది రెగ్యులర్ విద్యార్థులు, 35,750 మంది ప్రైవేట్, 20,838 మంది ఒకేషనల్ అభ్యర్థులు పరీక్షలకు హాజరవుతున్నారని చెప్పారు. మొత్తం 2,542 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని అన్నారు. హాల్‌టికెట్లు www.bse.telangana.gov.in పొందుపరచామని, డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. హైకోర్టు మార్గదర్శకాల ప్రకారం పరీక్షలకు సంబంధించి ఫిర్యాదులు చేసేందుకు ప్రభుత్వ పరీక్ష సంచాలకులు కార్యాలయంలో 24 గంటలు పనిచేసే ఫోన్ నెంబర్ (04023230942) సౌకర్యంతో పాటు కంట్రోల్ రూంను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే డిఇఒ, ఎంఇఒ కార్యాలయాల్లో కంట్రోల్ రూంలు ఏర్పాటు చేశామని, వాటి ఫోన్ నెంబర్లను ప్రదర్శిస్తామని తెలిపారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఆర్‌టిసి ఉచిత రవాణా సౌకర్యం కల్పిస్తుందని, విద్యార్థులు తమ హాల్‌టికెట్లు చూపిస్తే సరిపోతుందని తెలిపారు. పరీక్షా కేంద్రాలకు తగినన్న బస్సులు నడపాల్సిందిగా ఆర్‌టిసిని కోరామని చెప్పారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని పరీక్షా కేంద్రాలలో అవసరమైన ఒఆర్ఎస్ ప్యాకెట్లు, మందులతో ఒక ఎఎన్ఎంను నియమించాలని వైద్య ఆరోగ్యశాఖను కోరామని పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో 144 సెక్షన్ అమలు చేయాలని, కేంద్రాల చుట్టుపక్కల పరీక్షా సమయం పూర్తయ్యే వరకు జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.విద్యార్థులు, తల్లిదండ్రులు ఒక రోజు ముందుగా పరీక్షా కేంద్రాలను చూసుకోవాలని, పరీక్ష రోజు ఉదయం 8.45 గంటల వరకు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. ఉదయం 9.30 గంటలకు పరీక్షలు ప్రారంభమవుతుందని, ఆ తర్వాత 5 నిమిషాల వరకు అనుమతిస్తామని తెలిపారు. విద్యార్థులు ప్రశ్నాపత్రంపై తమ హాల్‌టికెట్ నెంబర్ రాయాలని తెలిపారు. పరీక్ష ముగిసే వరకు ప్రతి విద్యార్థి పరీక్షా కేంద్రంలోనే ఉండాలని, మధ్యలో బయటకు వెళ్లేందుకు అనుమతి ఉండదని అన్నారు. విద్యార్థు లు సివిల్ డ్రెస్‌లో పరీక్షలకు హాజరు కావాలని, యూనిఫాంతో రావొద్దని తెలిపారు. ఛీఫ్ సూపరింటెండెంట్‌తో సహా అందరి ఫోన్లు పరీక్షా కేం ద్రం బయటనే ఉంచాలని స్పష్టం చేసినట్లు తెలిపారు.

SALGUTI INDUSTRIES LTD.
Regd. Off:1-2-288/6/4, Domalguda,
Opp:Kuchipudi Art Academy, Hyderabad-29
పోస్టల్ బ్యాలెట్ ఫలితములు

[illegible]


ఇ-ఓటింగ్	ఓట్లు	మొత్తం	%	ఇ-ఓటింగ్	ఓట్లు	మొత్తం	%
510	50,54,600	50,55,110	99.999	3	0	3	0.001%

[illegible]
ప్రదేశం: హైదరాబాద్
తేది: 13.03.2018
SALGUTI INDUSTRIES LIMITED కొరకు
Salguti, మేనేజింగ్ డైరెక్టర్

కాయర్ బోర్డు ఉప ప్రాంతీయ కార్యాలయము
NI-MSME క్యాంపస్, రహమత్‌నగర్, యూసుఫ్‌గూడ, హైదరాబాద్ - 500072. ఫోన్: 040-23552309, ఇ-మెయిల్: coirboardsrohyd@gmail.com

భారత ప్రభుత్వం వారి MSME మంత్రిత్వశాఖకు చెందిన కాయర్ బోర్డ్, కాయర్ పరిశ్రమపై, హైదరాబాద్, విద్యానగర్ శివం క్రాస్ రోడ్, సెట్విన్ శిక్షణా కేంద్రం వద్ద 15 నుండి 17 మార్చి, మూడు రోజుల పాటు HRD కార్యక్రమం నిర్వహించనున్నది.
ఇందులో పాల్గొనగోరు వారు ఉ॥9.30 గం॥లకు పైన తెలిపిన చిరునామాలో వారి పేరును నమోదు చేసుకొనవలసిందిగా వారిని కోరడమైనది. తదుపరి వివరముల కొరకు హైదరాబాద్- 45, యూసఫ్‌గూడ, ఉప ప్రాంతీయ కార్యాలయము వద్ద ఆఫీసర్ ఇన్-ఛార్జ్‌ని ఫోన్: 040-23202276 పై సంప్రదించవలసిందిగా కోరడమైనది.
ఆఫీసర్ ఇన్-ఛార్జ్

“మార్చలేని గతాన్ని గురించి ఆలోచించకుండా చేతిలో ఉన్న భవిష్యత్తుకై శ్రమించు.
– అబ్దుల్ కలాం”



పేదలకు ఆరోగ్య భద్రత ఎన్ని 'కలే'నా?

సంపాదకీయం

గ్రామీణ ప్రజలకు ప్రభుత్వ వైద్యసేవలు పూర్తిగా నిర్లక్ష్యం చేయబడిన నేపథ్యంలో, తాజా బడ్జెట్‌లో మోడీ ప్రభుత్వం ప్రకటించిన ఒక భారీ ఆకర్షక పథకం 'జాతీయ ఆరోగ్య భద్రత పథకం'(ఎన్‌హెచ్‌పిఎస్).10 కోట్ల కుటుంబాలకు (దాదాపు 50 కోట్లమంది) సాలీనా రు.5లక్షలవరకు ఆరోగ్య భీమా కల్పించనున్నట్లు ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీ 2018–19 బడ్జెట్‌లో ప్రకటించారు. అయితే బడ్జెట్‌లో నామమాత్రంగా రూ.2000 కోట్లు మాత్రమే కేటాయించటంతో దాన్ని అమలు పరిచే నిజాయితీపై ఎన్నో సందేహాలున్నాయి. మన దేశంలో తలసరి ఆదాయం రూ.1800. కొన్ని రాష్ట్రప్రభుత్వాలు తమంతటతాముగా కొన్ని విభాగాల ప్రజలకు అమలు చేస్తున్న ఆరోగ్య పథకాలను మినహాయిస్తే అత్యధిక జనాభాకు ఆరోగ్యబీమా లేదు. అందువల్ల కొత్త జాతీయ పథకాన్ని (వ్యయంలో 40 శాతం రాష్ట్రాలు భరించాలి) చిత్తశుద్ధి పూర్వకంగా అమలులోకి తెస్తే అది నిస్సందేహంగా పరిమితంగానైనా మేలు చేస్తుంది. ఆరోగ్యసూచికలో అథమస్థానం నుంచి దేశం ఎన్నో మెట్లు ఎగబాకుతుంది, దేశం ప్రతిష్ట ఇనుమడిస్తుంది.

గ్రామీణ ప్రాంతాల్లో అరకొరగా ఉన్న, సక్రమంగా సేవలు అందించలేని ప్రభుత్వాసుపత్రులే దిక్కు. ఆరోగ్య బీమా అనేది ప్రైవేటు కార్పొరేట్ ఆసుపత్రులతో ముడిపడిన అంశం. బీమా సౌకర్యం ఉంటే మాత్రం మారుమూల ప్రాంతాలనుంచి పేదలు నగరాల్లోని కార్పొరేట్ ఆసుపత్రులకు చేరుకోగలరా! సాధారణ జబ్బుల చికిత్సకైనా ప్రాథమిక స్థాయి ప్రభుత్వాసుపత్రులను పటిష్ట పరచటం, పనిచేయించటం తప్పనిసరి అవసరం. వాటిని నిర్లక్ష్యం చేస్తూ ఆరోగ్యబీమా ప్రవేశపెట్టటం కార్పొరేట్ బీమా కంపెనీలకు లాభం చేకూర్చుతుంది, ప్రభుత్వ ఆసుపత్రుల మెరుగుదల, విస్తరణకు డబ్బు ఉండదు. 10 కోట్ల కుటుంబాలకు ఆరోగ్య బీమా నిమిత్తం ప్రభుత్వం బీమా కంపెనీలకు ప్రీమియం కింద ఏటా రూ.10వేల కోట్లు చెల్లించాల్సి ఉంటుంది.

కొత్తగా జన్మించిన శిశువులు బరువు తక్కువ దామాషాలు, వారికి టీకాలు, క్షయ వ్యాధి చికిత్సలో సాఫల్యత రేటు, ప్రభుత్వాసుపత్రుల్లో పురుడుకు కుటుంబాలు చేస్తున్న ఖర్చు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఖాళీలు ప్రాతిపదికగా రాష్ట్రాల ఆరోగ్య సూచీ లెక్కకట్టబడుతుంది. ప్రభుత్వ ఆరోగ్య సేవలు మెరుగ్గా ఉన్న కేరళ, గుజరాత్, హర్యానా, కర్నాటక, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో సైతం గత రెండు–మూడు సంవత్స రాల్లో ఆరోగ్యసూచీలో తిరోముఖంలో ఉన్నట్లు జాతీయ ఆరోగ్య నివేదిక వెల్లడించింది.

ప్రభుత్వం ఏటా సగటున తలసరి రూ.1108 ప్రజారోగ్యంపై వెచ్చిస్తున్నది. కాగా కేంద్రప్రభుత్వోద్యోగులపై తలసరి రూ.6300 ఖర్చు చేస్తున్నది. జాతీయ ఆరోగ్యమిషన్ పై 2014–15లో కేంద్రప్రభుత్వ వ్యయం రూ.20,199కోట్లు, అనగా 125కోట్లమంది జనాభాపై తలసరి వ్యయం రూ.162. మెజారిటీ ప్రజలకు వైద్యసేవలు అందటం లేదని తేటతెల్లమవుతున్నది. డెంగ్యూ, మలేరియా, టిబి వంటి అంటు వ్యాధులు ప్రబలుతూనే ఉన్నాయి. మరోవైపున గుండె, శ్వాస, రక్తపోటు, మధుమేహం వంటి వ్యాధులు పెచ్చుపెరుగుతున్నాయి. పట్టణాలు, నగరాల్లో పేదలకు, ఆర్థిక బలహీన వర్గాలకు ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులు అందుబాటులో ఉన్నాయి. కాగా సువిశాల గ్రామీణ భారతంలో పరిస్థితి చాలా గడ్డుగా ఉందనేది నిర్వివాదాంశం. మనదేశంలో ప్రభుత్వ వైద్యం ఎంతగా నిర్లక్ష్యానికి గురైందో ప్రపంచబ్యాంక్ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. 2014లో ఆరోగ్యరంగంపై భారత్ వ్యయం జిడిపిలో 1.4శాతం. కాగా చైనాలో 3.1శాతం, శ్రీలంకలో 3 శాతం, ఇథియోపియాలో 2.9శాతం!

కాబట్టి వైద్యరంగంపై ప్రభుత్వ వ్యయం జిడిపిలో కనీసం 3 శాతానికి పెంచినపుడే ప్రభుత్వవైద్యంలో గుణాత్మక మెరుగుదల సాధ్యం. ఈ అంశాన్ని దాటవేస్తూ కేంద్ర ప్రభుత్వం జాతీయ ఆరోగ్యబీమాను ముందుకు తెచ్చింది. ఇది ఎలా అమలు జరుగుతుందో ఆసక్తిదాయకం. ఎన్నికల ఎరగా ఈ పథకాన్ని ప్రకటించారా, లేక చిత్తశుద్ధితో అమలు చేస్తారా – వేచిచూడాల్సిందే!

పెళ్ళిపై ప్రభుత్వ పెత్తనం !

చూపు


తమిళనాడులో సబ్ రిజిష్ట్రార్ ఆఫీసుకు వెళ్ళి పెళ్ళి రిజిష్టరు చేసుకోవాలనుకుంటే, వెంట తల్లిదండ్రులను తీసుకెళ్ళా లిప్పుడు. ఇంతకుముందు ముగ్గురు సాక్షులుంటే సరిపోయేది. ఇప్పుడు ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ రిజిస్ట్రేషన్స్ ఒక ఇంటర్నల్ సర్క్యులర్ ద్వారా నియమ నిబంధనలు మార్చేశారు. ఇది సెప్టెంబర్ 28, 2017న జారీ అయిన సర్క్యులర్ అని హిందూ పత్రిక కథనం. ఆ సర్క్యులర్ ప్రకారం పెళ్ళి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలనుకుంటే కొన్ని పత్రాలు సమర్పించడం తప్పనిసరి. ఈ పత్రాలు తప్పనిసరి అని చెప్పడం ద్వారా తల్లిదండ్రుల సమ్మతి వివాహానికి తప్పనిసరని పరోక్షంగా చెప్పేశారు. గుర్తింపు కోసం ఆధార్ కార్డు, వధూవరులు, సాక్షులు, తల్లిదండ్రుల సంతకాలు కావాలి. రెండవ విషయమేమంటే, తల్లిదండ్రుల పేర్లు, అడ్రసులు ఆ పత్రాలలో ఉన్నవి, ధరఖాస్తులో రాసినవి ఒకేలా ఉండాలి. ఆ అడ్రసులను సరిపోల్చుకున్న తర్వాతనే రిజిస్ట్రేషన్ చేస్తారు. ఒకవేళ తల్లిదండ్రుల్లో ఎవరైనా మరణించి ఉంటే వారి డెత్ సర్టిఫికేటు ఒరిజినల్ కూడా చూపించాలి. జిరాక్స్ కాపీ ఇవ్వాలి.

వ్యక్తి స్వేచ్ఛలను ఉప్పు పాతరేసిన చర్య ఇది. ఎలాంటి హడావిడి, హంగామా లేకుండా గుట్టు చప్పుడు కాకుండా చేసేశారు. ఇటీవల పెరియార్ విగ్రహానికి నష్టం కలిగించారని తమిళనాడులో పెద్ద పెట్టున ఆందోళనలు జరిగాయి. కాని పెరియార్ చెప్పిన విలువలను గప్‌చిప్ గా పాతరేస్తున్నా అడిగేవాడెవ్వడూ లేడు. ఈ సర్క్యులర్ ద్వారా తమిళనాడు ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ రిజిస్ట్రేషన్, పౌరుల ప్రైవసీలో రాజ్యం చొరబడేలా చేసింది. భారత రాజ్యాంగం ప్రకారం యుక్తవయస్కులైన ఆడ, మగ పెళ్ళి చేసుకోవాలంటే వారిద్దరి సమ్మతి చాలు. మరెవ్వరి అనుమతి అవసరం లేదు. రాజ్యాంగాన్ని కాపాడడం ప్రభుత్వ బాధ్యత. అంతేకాని పెళ్ళి చేసుకుంటున్న జంట తల్లిదండ్రులకు ఈ పెళ్ళి గురించి తెలిసేలా చేయడం ప్రభుత్వ బాధ్యతేమీ కాదు. ఆ పని ఇష్టమైతే పెళ్ళి చేసుకుంటున్న జంట చేస్తారు. లేకపోతే లేదు. కొత్త ఆదేశాలతో తమిళనాడులో పిల్లలు తల్లిదండ్రుల ఆస్తులైపోయా రిప్పుడు. యుక్త వయస్కులు పెళ్ళి విషయంలో తల్లిదండ్రుల అంగీకారం తీసుకునేలా నిబంధనలు విధించినవి దేశం ఏదైనా ఉందా?

ఇంతకు ముందు కేరళ హైకోర్టు కూడా ఇలాంటి అభిప్రాయాలే వెలిబుచ్చింది. హాదియా, షఫీ జహాంల పెళ్ళి రద్దు చేసేసింది.

పెళ్ళికి కావలసింది వధూవరుల అంగీకారం, వారిద్దరి గుర్తింపు, సాక్షుల గుర్తింపు. ఇంతకు మించి ఇతర పత్రాలు అడగడం, ఇతరుల నివాస ధ్రువీకరణలు అడగడం, ఆ చిరునామాలు క్రాస్ చెక్ చేయిస్తామనడం ఇవన్నీ దేన్ని సూచిస్తున్నాయి? నిరంకుశ పితృస్వామ్యాన్ని సూచించడం లేదా. రాజ్యాంగం ప్రసాదించిన వ్యక్తి స్వేచ్ఛలను రాజ్యం కబళిస్తున్న ఉదాహరణ ఇది.

భారతదేశంలో కులవ్యవస్థ చాలా బలంగా ఉంది. కులవివక్ష చాలా తీవ్రంగా ఉంది. ఈ దారుణమైన పరిస్థితి నుంచి బడుగు బలహీనవర్గాలను కాపాడేది చట్టం మాత్రమే. కులం, మతం, భాషా పరమైన దురభిమానాలు సమాజంలో వేళ్ళూనుకుపోయాయి. ఒకప్పుడు కులాంతర వివాహాలను ప్రోత్సహించడం గురించి అందరూ మాట్లాడేవారు. ఇప్పుడు కులాంతర వివాహాలు కష్టమయ్యే



పరిస్థితిని రాజ్యం సృష్టిస్తోంది.

కులాంతర వివాహాలకు పెద్దల అనుమతి ఉండదు. సాధారణంగా తల్లిదండ్రులు అనుమతించడం జరగదు. సాధారణంగా రిజిష్టర్ వివాహం చేసుకోవాలనుకుంటారు. అలాంటి వారికి ఇప్పుడు రిజిష్ట్రారు గారు మీ తల్లిదండ్రులు అడ్రసులు చెప్పండి, వారి ఆధార్ కార్డులు చూపించండి అని నిలదీసి ఆ పెళ్ళి జరక్కుండా రాజ్యానికి సహకరిస్తారని అర్థమవుతోంది. తమిళనాడులో ఈ సర్క్యులర్ ఎందుకు జారీ చేయవలసి వచ్చింది? కులాంతర వివాహాల కారణంగా హత్యలు, దాడులతో తమిళనాడు అప్రతిష్ఠ పాలైన రాష్ట్రం. 2016లో ఒక దళిత యువకుడు తీవార్ కులం అమ్మాయిని ప్రేమించి పెళ్ళి చేసుకున్నాడు. ఆ దళిత యువకుడిని నడిరోడ్డున నరికి చంపారు. ఇటీవల తమిళనాడులో కులవ్యవస్థ మరింత బలపడినట్లు తెలుస్తోంది. దళితులకు అగ్ర కులాలకు మధ్య ఘర్షణల వార్తలు తరచు వస్తున్నాయి. దళితులపై దాడులు, హత్యలు, దహనాలు కూడా జరుగుతున్నాయి. ఈ ఘర్షణల్లో ప్రేమ వివాహాలు కారణాలైనవి కూడా చాలా ఉన్నాయి. పరువు హత్యలకు కూడా తమిళనాడు పేరుపొందింది.

తన జీవితమంతా కులంపై పోరాడిన పెరియార్ రాష్ట్రమిది. కాని అలాంటి రాష్ట్రంలో ఇప్పుడు పట్టాలి మక్కల్ కచ్చీ వంటి పార్టీలు ప్రాణం పోసుకున్నాయి. ఈ పార్టీలు కులతత్వ రాజకీయాలే నడుపుతున్నాయి. దళిత యువకులు ఇతర కులాల అమ్మాయిలను ఆకర్షించి వలలో వేసుకుంటున్నారన్న ఆరోపణ బలంగా చేస్తున్నాయి. ముస్లిములకు వ్యతిరేకంగా లవ్ జిహాద్ వంటి ఆరోపణే ఇది. దళితులు ఇతర కులాల అమ్మాయిలను వలలో వేసుకుంటున్నారన్న వాదన కూడా ఇలాంటిదే.

పట్టాలి మక్కల్ కచీ పార్టీ 2014 లోక్‌సభ ఎన్నికలకు ముందు ఒక తీర్మానం కూడా చేసింది. దాని ప్రకారం మహిళలు కేవలం తల్లిదండ్రులు చూసిన సంబంధమే చేసుకోవాలి. ఇలా కులం కోసం పనిచేసే వారికి ఇప్పుడు రాజ్యం వత్తాసిస్తోంది. ఈ సర్క్యులర్ అందుకోసమే. తల్లిదండ్రుల నుంచి చాలా ఫిర్యాదులు వస్తున్నాయి కాబట్టి ఈ సర్క్యులర్ తీసుకొచ్చినట్లు తెలుస్తున్నదని 'ది హిందూ' పత్రిక రాసింది.

భారతదేశంలో పెళ్ళి సందర్భంగా కులం, మతం, జాతకం చూడ్డం చాలా ముఖ్యం అనుకుంటారు. తల్లిదండ్రులు కులాంతర వివాహానికి ఒప్పుకోరు. పిల్లల ఇష్టాయిష్టాల కన్నా కులంలోనే పెళ్ళి జరగడం, మతంలోనే పెళ్ళి జరగడం ముఖ్యమనుకుంటారు. కులం గోడలను కూల్చాలంటే కులాంతర వివాహాలు చాలా అవసరం. వ్యక్తి స్వేచ్ఛలకు రాజ్యం రక్షణ కల్పించినప్పుడే అది సాధ్యమవుతుంది

* వివి

విగ్రహాలు నవ్వుకుంటాయి



బి.నర్సన్
9440128169

ఒక మనిషి తదనంతరం ప్రజల మనసుల్లో నిలిచి ఉండాలంటే జీవితాన్ని సంపూర్ణంగా సమాజానికి అంకితం చేస్తే తప్ప సాధ్యం కాదు. ఒక ప్రాంతం, ఒక దేశం అని కాకుండా ప్రపంచంలోని దేశాల్లో ఒక వ్యక్తిని విగ్రహాల్లో నిలుపుకొని ఆయన మాటను, బాటను ఆచరణయోగ్యంగా మలుచుకోవడం సాధారణ విషయం అసలేకాదు. కోట్లాదిమందిలో ఒకరు అంత ఘనత సాధించడం ప్రపంచ వింతల్లో ఒకటిగానే భావించాలి.

అలాంటి వ్యక్తుల్లో ఒకరైన లెనిన్ విగ్రహాలను ఈనెల 6వ తేదీన త్రిపురలోని బెలోనియం, సబ్రామ్ పట్టణాల్లో కూలదోసిన సందర్భం అసెంబ్లీ ఎన్నికల్లో విజయమే అయినా ఆ చర్య మాత్రం విద్రోహ పూరితమైనది. ఒక త్రిపురలోనే బిజెపి గెలిచి ఉంటే అక్కడ ఈ సంఘటన జరిగి ఉండేది కాదు. కేంద్రంలో మేమే ఉన్నామన్న అహంకారానికి సూచిక ఇది.

దేశంలో త్రిపుర చిన్న రాష్ట్రాల్లో చివరినుండి రెండోది. సుమారు 40లక్షల జనాభాలో 30% గిరిజ నులున్నారు. గిరిజనులకు ప్రత్యేక రాష్ట్రంకోసం ఉద్యమం కొనసాగుతోంది. ఆ ఉద్యమ నేతల మద్దతు లో కేవలం 5% ఓట్ల మెజారిటీతో గెలుపొందిన బిజెపి ఒక రాజరికపు వ్యవస్థను కూలదోస్తున్నట్లుగా ఓడిన పార్టీకి చెందిన విగ్రహాలపై, కార్యాలయాలపై, కార్య కర్తలపై దాడి చేయడం హేయమైన చర్య. దేశవ్యాప్తంగా ఉన్న కమ్యూనిస్టులపై బిజెపికి ఉన్న అక్కసు ఈ రకంగా వెలకక్కుతోంది. బిజెపి గెలుపొందిన రాష్ట్రాల్లో వివిధ రాజకీయ నేతల, ప్రధానంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన, జాతీయ, స్థానీయ నాయకుల విగ్రహాలు పుష్కలంగా ఉన్నాయి. ఏనాడు వాటి జోలికి వెళ్లని బిజెపికి అతిచిన్న రాష్ట్రంలో ఉన్న లెనిన్ విగ్రహాలపై దాడి కేవలం శ్రామిక శ్రేయోరాజ్యానికి విరుద్ధంగానే భావించాలి.

విగ్రహాలుగా నిలబడి ఒక వర్గం చేత జేజేలు అందుకున్న నేతలు మరో వర్గం చేతిలో అవమానాల పాలు కావడం మన దేశంలో కొత్త కాదు. ఆ నేతలు తమ జీవనకాలంలో కూడా ఈ వ్యతిరేక వర్గాలపై యుద్ధం చేయకతప్పలేదు. ఆ విగ్రహాలకూ తెలుసు ఎవరెందుకు నిలబెడుతున్నారో. ఎవరెందుకు కూలదోస్తున్నారో. ఈ చిన్న చితక సంఘటనలు ఆ విగ్రహ రూపులకు మచ్చ తేలేవు. పైపెచ్చు ధ్వంసరచనా కారుల నైజాన్ని బయటపెడతాయి.

లెనిన్ విగ్రహాన్ని కూలదోసిన యంత్రం డ్రైవర్‌కేం తెలుసు, లెనిన్ ప్రపంచ కార్మికులారా ఏకంకండని నినదించాడని. భారత్ మాతాకి జై అంటూ కూల్చివేతను వేడుకగా చేసుకున్న యువతకేం తెలుసు లెనిన్ భూమి పంచి కర్షకుల దోపిడిని రూపుమాపాడనీ, పని గంటలు తగ్గించి శ్రామికుల కష్టా న్ని తగ్గించాడని, చెమట చుక్కలకు నిజమైన ఖరీదు కట్టించాడని.

అయితే రకరకాల వ్యాఖ్యానాలతో వారిని రెచ్చగొట్టిన బిజెపి నాయకులకు లెనిన్ ఎవరో స్పష్టంగా తెలుసు. మాయమాటలతో పారిశ్రామిక వేత్తలకు, బడా వ్యాపారులకు దేశ సంపదను దోచిపెడుతున్న ఈ నేతలకు కమ్యూనిజం పరమశత్రువు. వారంతా తమ అసలు నైజాన్ని బయట పెట్టుకుంటూ ఆమె పల్టాయె అని, లెనిన్ ఉగ్రవాది అని, ఒక ప్రభుత్వం నిలబెట్టింది మరో ప్రభుత్వం తొలగించడం సహజమేనని నోరు పారేసుకున్నారు.

రాజ్యాంగబద్ధమైన గవర్నర్ సీటులో కూచ్చున్న పెద్ద మనిషి కూడా ఈ విధ్వంసానికి వత్తాసు పలికాడు. తమ పాలన దైవసంకల్పమని భావిస్తూ, మత పెద్దల ఆదేశాలనే శిరోధార్యంగా తలచి పాలించిన రష్యన్ జారు చక్రవర్తులకు నేటి మన పాలకులకు పెద్ద భేదం కనపడదు. చివరి జారు చక్రవర్తి అయిన నికొలస్–II పాలనను కూలదోసి శ్రామిక రాజ్యం నెలకొల్పిన లెనిన్ సహజంగానే మత ఛాందస వాదులకు ఉగ్రవాదిగానే కనబడతాడు.

అయితే లెనిన్ సారధ్యంలో రష్యాలో 1917లో వచ్చిన అక్టోబర్ విప్లవాన్ని ప్రపంచ దేశాలు స్వాగతించాయి. గాంధీ నాయకత్వంలో మరోబాటలో భారత దేశ స్వాతంత్ర్య పోరాటం సాగుతున్నప్పుడే లెనిన్ నాయకత్వంలో సాగిన పోరు మమ్ముల్ని ప్రభావితం చేసిం దని నెహ్రూ వ్రాశారు. ప్రపంచంలో జాతులు విముక్తి కోసం రెండు విధాలుగా ఉద్యమాలు చేస్తున్నాయి. ఎవల్యూషన్ లేదా రివల్యూషన్ ద్వారా ముందుకు సాగుతున్నాయని గాంధీ పేర్కొన్నారు.

లెనిన్ కమ్యూనిజం మార్గదర్శి అయినా బ్రిటిష్ వలస పాలన నుండి భారత స్వాతంత్ర్యాన్ని కాంక్షించాడు. స్వదేశీ ఉద్యమం సందర్భంగా బాలగంగాధర తిలక్‌ను బ్రిటిష్ ప్రభుత్వం ఆరేళ్లపాటు బర్మాకు పంపించింది. లెనిన్ ఈ చర్యను ఖండిస్తూ ఇది బ్రిటిష్ నక్కల కుట్రపూరిత తీర్పని అభివర్ణించాడు. తిలక్ సైతం తన కేసరి పత్రికలో లెనిన్‌ను కొనియాడారు. లెనిన్ శాంతి కాముకుడు, బడుగుల మేలు కోరాడు, భూమిని రైతులకు పంచిన తొలినేత అని మెచ్చుకున్నాడు. రష్యా విప్లవాన్ని ఈ శతాబ్దపు గొప్ప సందర్భం అని గాంధీ ప్రవచించాడు.

భగత్‌సింగ్ రష్యా వెళ్లేందుకు బ్రిటిష్ ప్రభుత్వానికి అర్జీ పెట్టుకున్నాడు. అంగీకారం రాకపోవడంతో 21.1.1930 నాడు తాము రష్యాకు పంపే టెలిగ్రాం ను బ్రిటిష్ కోర్టులో చదివి వినిపించాడు. అందులో గ్రేట్ లెనిన్‌కు విప్లవాభివందనలు అని ఉంది.

లెనిన్ రష్యాలో తీసుకువచ్చిన మార్పు ఎన్నో దేశాలను ప్రభావితం చేసింది. దీనిద్వారా కమ్యూనిజం వ్యాప్తిచెంది ప్రపంచంలోని పలుదేశాల్లో లెనిన్ విగ్రహాల స్థాపన జరిగింది. ఇథియోపియా, క్యూబా, అమెరికా, అర్మేనియా, వెనుజులా ఇలా సుమారు 40కి పైగా దేశాల్లో లెనిన్ విగ్రహాలు స్థాపించబడ్డాయి. డిసెంబర్ 1958లో సోవియట్ శాస్త్రవేత్తలు అంటార్కిటికాలో లెనిన్ విగ్రహాన్ని విజయచిహ్నంగా నెలకొల్పారు. ఇప్పటికీ మాస్కోలో 82 లెనిన్ విగ్రహాలున్నాయి.

ఢిల్లీలోని నెహ్రూపార్కులో నవంబర్ 1987లో 2.7 మీటర్ల లెనిన్ కాంస్య విగ్రహాన్ని నిలబెట్టారు. ఈ విగ్రహాన్ని అప్పటి రష్యా ప్రెసిడెంటు గొర్బచెవ్, భారత ప్రధాని రాజీవ్‌గాంధీ కలిసి ఆవిష్కరించారు.

కమ్యూనిజం నిలబడడం, కూలదోయబడడం వైరివర్గాల ఎత్తుకు పై ఎత్తులకు సంబంధించిన విషయం. వాటికి అనుగుణంగానే నేతల బొమ్మలు ఉంటాయి, పోతాయి. నిలువెత్తు ప్రతిమల కన్నా సిద్ధాంత ఆచరణ, విజయం ముఖ్యం.

అయితే ప్రపంచవ్యాప్తంగా పేరు గడించిన నేతలను ఒక్క బుల్‌డోజర్‌తో కూల్చివేస్తే దానిపై పాలకుల జవాబీదారీ తప్పదు. దేశదేశాలు తిరిగే ప్రధాని మోడీకి ఇదో చిక్కుతెచ్చిపెడుతుంది. విదేశీ పాత్రికేయులకు సమాధానం చెప్పవలసి ఉంటుంది.

దేశంలోపల ఎన్నైనా కూయవచ్చు. బిజెపి నేతలు, మంత్రులు, పార్లమెంటు సభ్యులు, దేశ సమగ్రతకు, సామరస్యతకు, లౌకికతకు భంగం కలిగే మాటలు రోజూ వల్లిస్తూనే ఉంటారు. వాటిని దేశంలోని వివిధ జాతుల, సామాజిక వర్గాలు భరిస్తూ బతుకుతున్నాయి. అలాగని రెచ్చిపోతూ అంతర్జాతీయ విషయాల్లో వేలుపెడితే భంగపాటు తప్పదు.

ప్రపంచవ్యాప్తంగా పేరు గడించిన నేతలను ఒక్క బుల్‌డోజర్‌తో కూల్చివేస్తే దానిపై పాలకుల జవాబీదారీ తప్పదు. దేశదేశాలు తిరిగే ప్రధాని మోడీకి ఇదో చిక్కుతెచ్చిపెడుతుంది. విదేశీ పాత్రికేయులకు సమాధానం చెప్పవలసి ఉంటుంది. దేశంలోపల ఎన్నైనా కూయవచ్చు. బిజెపి నేతలు, మంత్రులు, పార్లమెంటు సభ్యులు, దేశ సమగ్రతకు, సామరస్యతకు, లౌకికతకు భంగం కలిగే మాటలు రోజూ వల్లిస్తూనే ఉంటారు. వాటిని దేశంలోని వివిధ జాతుల, సామాజిక వర్గాలు భరిస్తూ బతుకుతున్నాయి. అలాగని రెచ్చిపోతూ అంతర్జాతీయ విషయాల్లో వేలుపెడితే భంగపాటు తప్పదు.

సమాజ శాస్త్రాన్ని ప్రవేశపెట్టాలి



కందగట్ల శ్రవణ్ కుమార్

ఇంగ్లాండ్‌లో 18వ శతాబ్దంలో ఉద్భవించిన పారిశ్రామిక విప్లవం తర్వాత జరిగిన నగరీకరణ, సాంకేతిక నైపుణ్య అభివృద్ధి వలన మానవ సంబంధాల మధ్య సంఘర్షణ, పోటీ సమాజాన్ని ఉక్కిరిబిక్కిరి చేశాయి. ఇలాంటి మార్పులు ఎలా వచ్చాయి, భవిష్యత్తులో ఎలాంటి మార్పులు సంభవించకుండా ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలో తెలియని అగమ్య గోచర పరిస్థితిలో సమాజం పడింది. ఈ మార్పులను ఒక శాస్త్రీయ దృక్పథంతో అధ్యయనం చేసే సామాజిక లేక సాంఘిక శాస్త్రం ఇప్పటి విద్యార్థులకు అందుబాటులో లేదు. అలాగే ఫ్రెంచ్ విప్లవం తర్వాత సమాజంలో, కుటుంబంలో అనేక మార్పులు సంభవించి స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం కూడా ప్రజలకు చేరువయ్యే అవకాశం లభించింది. ఇలా సమాజం పరివర్తన ఎందుకు చెందింది, ఈ మార్పుల వెనుక ఏమైనా నియమాలు ఉన్నాయా తెలుసుకోడానికి ఒక సాంఘికశాస్త్ర అధ్యయనం అవసరం. సమాజంలోని మార్పులను, సమస్యలను, సంఘర్షణలను, మానవ సంబంధాలను అధ్యయనం చేయాలన్న ధ్యేయంతో ఉద్భవించిన శాస్త్రమే సమాజశాస్త్రం.

మొట్టమెదట క్రీ.శ 1837వ సంవత్సరంలో ఆగస్ట్ కోమ్టే అనే ఫ్రెంచ్ తత్వవేత్త సమాజశాస్త్రం(సోషియాలజీ) అనే పదాన్ని సృష్టించాడు. ఆ తరువాత సమాజశాస్త్ర రూపాన్ని, స్వభావాన్ని, పరిధిని వివరించి దాని అభివృద్ధికి దోహదపడిన వ్యక్తిగా ఆగస్ట్ కోమ్టేను సమాజ శాస్త్ర పితామహుడుగా వ్యవహరిస్తున్నారు. సమాజ శాస్త్రం అంటే సమాజ నిర్మితి, సామాజిక సంస్థలు, సమాజంలో త్వరిత గతిన సంభవిస్తున్న మార్పులు, సామజిక, సాంస్కృతిక సమస్య లను అధ్యయనం చేసేదే అత్యున్నత శాస్త్రం. సమాజశాస్త్రం అనేది సిద్ధాంతపరమైనది, నైతికమైనది కాదు, సమాజశాస్త్రం ఇతర సాంఘిక శాస్త్రాలైన చరిత్ర, ఆర్థిక, మానవ, రాజనీతి, తత్వ, మానసిక శాస్త్రాలతో అవినాభావ సంబంధం కలిగి ఉంటుంది.

ప్రప్రథమంగా 1919వ సంవత్సరంలో బొంబాయి విశ్వవిద్యాలయంలో సమాజశాస్త్రాన్ని ప్రవేశపెట్టారు. మన దేశానికి స్వాతంత్రం వచ్చాక అనేక విప్లవాత్మక మార్పులు సంభవించిన క్రమంలో సామాజిక సమస్యల పరిష్కారానికి సామజిక విశ్లేషణ, అన్వేషణ ప్రారంభమైంది. కుల, మత ప్రభావాలు ఉన్న సమాజంలో సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో ఉన్న మార్పుల ప్రభావం వివరించటంలో భారతదేశ సమాజ నిర్మితికి అనుగుణంగా అనేక సిద్ధాంతాలు, దృక్పథాలను వివరించటంలో సమాజశాస్త్రం సఫలీకృతం అయింది. ప్రపంచవ్యాప్తంగా సమాజశాస్త్ర నిర్మితి, అభివృద్ధిలో ఆగస్ట్ కోమ్టే, కారల్ మార్క్స్, హెర్బర్ట్ స్పెన్సర్, పార్సన్స్, రాబర్ట్. కె.మెర్టన్, జార్జ్ సిమ్మెల్, హోమన్స్, చార్లెస్ కూలే, హెర్బర్ట్ మీడ్, బ్లుమర్, గార్ఫెంకల్, మలినోస్కి మెదలగు సామజిక తత్వ, శాస్త్రవేత్తలు కృషి చేయగా భారతదేశంలో యం.యన్. శ్రీనివాస్, ఘుర్యే, యస్.సి.దూబే, కె.యం. కపాడియా, మొదలగు సామాజిక శాస్త్రవేత్తలు వివిధ సిద్ధాంతాలు, దృక్పథాల ద్వారా సమాజ శాస్త్ర అభివృద్ధికి కృషి చేసారు. 1951లో బొంబాయిలో స్థాపించబడిన ఇండియన్ సోషియోలాజికల్ సొసైటీ భారతదేశ అత్యున్నత సమాజ శాస్త్ర సంస్థ. ఈ సంస్థ సమాజ శాస్త్రానికి సంబంధించిన వివిధ అంతర్జాతీయ, జాతీయ సదస్సులు, పరిశోధన వర్క్ షాపులు, పరిశోధన పత్రాల ద్వారా సమాజ శాస్త్ర విద్యార్థులకు, పరిశోధకుల కు, అధ్యాపకులకు మధ్య అనుసంధానంలా భారతదేశంలో సమాజ శాస్త్ర అభివృద్ధికై కృషి చేస్తుంది.

సమాజశాస్త్రం వల్లే సమాజంలో ఉన్న సమస్యలను అర్థం చేసుకొని విశ్లేషించి అధ్యయనం చేయగలం. సమాజ శాస్త్రం పరిధి విస్తృతమైనది. సమాజశాస్త్రంలో గ్రామీణ, నగర, ఆరోగ్య, రాజకీయ, పర్యావరణ, నేర, క్రీడ తదితర ఉపశాఖలున్నాయి.

సమాజ శాస్త్రం ఉస్మానియా, కాకతీయ, శాతవాహన, నిజాం, యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్సు కళాశాలల్లో తదితర చాలాకొద్ది కాలేజీలలో మాత్రమే అందుబాటులో ఉండటం బాధాకరం. ఎందుకంటె సమాజాన్ని చెదివే సామజిక శాస్త్రం పట్ల చిన్న చూపువల్ల నిరాదరణ కోల్పోతుంది. ప్రొఫెషనల్ కోర్సులైన బి.యస్‌సి అగ్రికల్చర్, నర్సింగ్, ఫిజియోథెరపి, ఐదేళ్ళ ఇంటిగ్రేటెడ్ లా మరియు కెమిస్ట్రీ, బి.ఎడ్, అఖిల భారత సర్వీస్ మరియు తెలంగాణా రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ గ్రూప్ 1,2,3 అన్ని సర్వీస్‌లలో సమాజశాస్త్రం ఒక భాగంగా ఉంది. సమాజశాస్త్ర పట్టభద్రులు వివిధ విద్యా, పరిశోధన సంస్థలలో అవకాశాలు పొందుతున్నారు కానీ మన తెలంగాణా రాష్ట్రంలో వీరికి విద్యా, ఉద్యోగ అవకాశాలు తక్కువగా ఉన్నాయి. అన్ని జూనియర్, డిగ్రీ కళాశాలలో పూర్తిస్థాయిలో ఉండకపోవటం, ప్రభుత్వరంగాల్లో ఉన్న జూనియర్, డిగ్రీ అధ్యాపకులు, సి.డి.పి.వో వంటి ఉద్యోగాలను మహిళలకు మాత్రమే కేటాయించి పురుషులను విస్మరించటం జరుగుతున్నది. అన్ని ప్రభుత్వ జూనియర్, డిగ్రీ, పి.జి స్థాయిల్లో అన్ని విశ్వవిద్యాలయాలల్లో, ములుగులో ప్రవేశబెట్టబోయే జాతీయ గిరిజన విశ్వవిద్యాలయంలో కూడా సమాజ శాస్త్రాన్ని వచ్చే విద్యా సం॥రం నుండి ప్రవేశపెట్టాలి.అప్పుడే ప్రతి విద్యార్థి సమాజాన్ని చదువుతాడు.

దొంగ వికలాంగ సర్టిఫికెట్లతో టీచర్ ఉద్యోగాలు !

ఎడిటర్‌కు లేఖ

ఉమ్మడి వరంగల్ జిల్లాలో జరిగే పలు ఉపాధ్యాయ నియామకాల్లో దొంగచెవుడు, అంగవైకల్య పత్రాలు సంపాదించి విద్యాశాఖాధికారి కార్యాలయ సిబ్బందితో కుమ్మక్కై సుమారు వందమందికిపైగా ఉపాధ్యాయ ఉద్యోగాలు వెలగబెడుతున్నారు. ఈ దొంగ వ్యవహారంపై దివ్యాంగుల ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర విజిలెన్స్ విభాగ ఉన్నతాధికారి, లోకాయుక్త, విద్యాశాఖ కమిషనర్, మానవ హక్కుల కమీషన్ ఉన్నతాధికారులను కల్సి ఫిర్యాదు చేసిన కారణంగానే జిల్లా కలెక్టర్ గారి ద్వారా విచారణ జరిగింది. విచారణానంతరం పదిహేడుమంది దొంగచెవుడు టీచర్లపై జిల్లా కలెక్టర్ క్రిమినల్ కేసులు నమోదు చేయించి సస్పెండ్ చేయడం జరిగింది. దొంగచెవుడు టీచర్లపై నమోదైన కేసుల్లో హైకోర్టులో జిల్లా విద్యాశాఖ సమాచారం సమర్పణ ఆలస్యం కారణంగా క్రిమినల్ కేసులు నీరుగారిపోయి ఆ దొంగలంతా మళ్లీ టీచర్లుగా కొనసాగడం కూడా విద్యాశాఖ నిర్వాకమే. వీరిపై విచారణ జరుగుతున్న క్రమంలో ముగ్గురు జిల్లా విద్యాశాఖాధికారులు జైలుశిక్షకు గురికావడమైంది. వీరితోపాటు ముగ్గురు కార్యాలయ సిబ్బంది సస్పెన్షన్‌కు గురై పునర్విచారణ పేరిట అవినీతి సిబ్బందిని విధి నిర్వహణ చేయిస్తున్నారు. విచారణ తంతంతా జరిగి దొంగచెవుడుగా నిర్ధారణ జరిగినాక కూడా జిల్లా విద్యాశాఖ చేసిన అక్రమాలకే మళ్లీపాల్పడి అలసత్వంతో పాటు దొంగచెవుడు టీచర్లను తిరిగి నియమించడం తీరని అన్యాయం. ఈ వ్యవహారంలో రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ చొరవ తీసుకుని వారిని ఉద్యోగాలనుంచి తొలగించాలి. వీరికి సహకరించిన జిల్లా విద్యాశాఖ సిబ్బందిపై చట్టపరమైన చర్యలు గైకొనాలి.

– నల్లెల్ల రాజయ్య

హార్ట్ఎటాక్ అవునో కాదో ..!



మారిన జీవనశైలితో గుండె జబ్బుల ముప్పు పెరుగుతోంది. ఏటా ఇలాంటివి చాలా కేసులు నమోదవుతున్నాయి. చిన్న వయసులోనే గుండెబబ్బు బారిన పడుతున్న కేసుల సంఖ్య కూడా అధికమవుతోంది. ప్రాణాలు కోల్పోతున్న వారు కూడా ఎందరో. ఇది గుండెపోటు సంకేతమే అని గుర్తించి నిమిషాల వ్యవధిలో ఆస్పత్రికి వెళ్లగలిగితే నిండు ప్రాణాన్ని నిక్షేపంగా కాపాడుకునేందుకు ఎక్కువ శాతం అవకాశం ఉంటుంది. అందుకే గుండెపోటు లక్షణాలన్నవి తెలుసుకుని, ఆ విధమైన అవగాహనతో ఉండడం ఎంతో అవసరం.

హార్ట్ఎటాక్ అన్నది వైద్యపరంగా అత్యవసరపరిస్థితి. రక్త నాళాల్లో కొవ్వు పేరుకుపోవడం వల్ల గుండెకు రక్తసరఫరా నిలిచిపోయి హార్ట్ ఎటాక్ వస్తుంది. లేదా రక్తనాళాలు కుచించుకుపోయి గుండెకు రక్త సరఫరా తగినంత అందకపోయినా గానీ గుండెనొప్పి వస్తుంది. రక్త సరఫరా నిలిచిపోవడంతో శరీరంలోని కణాలకు ఆక్సిజన్ అందదు. దీంతో ప్రాణాంతకం అవుతుంది. ప్రతి 33 సెకన్లకు ఒకరు హార్ట్ ఎటాక్ కారణంగా మన దేశంలో ప్రాణాలు కోల్పోతున్నట్టు గణాంకాలు చెబుతున్నాయి. ఏటా 20 లక్షల మంది బలైపోతున్నారు. హార్ట్ ఎటాక్ బారిన పడుతున్న వారిలో 4 నుంచి 10 శాతం మంది 45 ఏళ్లలోపు వయసు వారుంటున్నారు.

ఛాతీ పట్టేసినట్టు: ఛాతీ భాగంలో గట్టిగా పట్టేసినట్టు ఉంటుంది. ఎక్కువ మందిలో కనిపించే ప్రథమ లక్షణం ఇది. గుండెకు సంబంధించి ఆర్టరీ పూడుకుపోయినా, హార్ట్ ఎటాక్ లోనూ ఛాతిలో నొప్పి, పట్టేసినట్టు, ఒత్తిడి అనిపిస్తుంది. ఒక్కొక్కరికీ ఒక్కోరకమైన అనుభవం కనిపించొచ్చు. కొందరికి గుండెపై ఏనుగు కూర్చున్నట్టు ఉంటుంది. కొందరిలో నొక్కినట్టు, కాలుతున్నట్టు భావన కలుగుతుంది. కొందరిలో చాతిలో అసౌకర్యంగానూ ఉండొచ్చు. ఇదేదో ఒకటి రెండు నిమిషాలు ఉండిపోయేది కాదు... అలా చాలా సేపు ఉంటుంది. ఏదైనా పనిచేస్తున్న సమయంలో, నిద్రలోనూ ఈ పరిస్థితి ఏర్పడవచ్చు. చాలా చిన్న నొప్పి అయి, అలా ఉన్న చోట చేతితో అదిమినప్పుడు నొప్పి పెరిగితే అది గుండెకు సంబంధించినది కాకపోవచ్చు. వైద్య పరంగా చాతీ నొప్పిని యాంజినాగా పేర్కొంటారు.

చేయి, భుజం నొప్పి: హార్ట్ ఎటాక్ సమయంలో ముందుగా కనిపించే లక్షణాల్లో ఇదీ ఒకటి. నొప్పి ప్రథమంగా ఛాతీలో మొదలై అక్కడి నుంచి ఎడమవైపు చేతిలోకి, భుజంలోకి విస్తరిస్తుంది. కొందరిలో రెండు చేతుల్లోనూ నొప్పి రావచ్చు. అలాగే వెన్ను, మెడ, కడుపులోనూ నొప్పి కనిపించొచ్చు.

తల తిరగడం, తల నొప్పి: బలహీనత, పోషకాహారం తీసుకోకపోవడం, ఆహారం మానేసిన సందర్భాల్లో తల తిగరడం, తలనొప్పి రావచ్చు. ఒకవేళ ఆహార పరంగా ఈ విధమైన లోపాలు లేకుండా, ఉన్నట్టుండి కళ్లు తిరుగుతూ, తలనొప్పి, ఛాతీ నొప్పి, ఊపిరి తీసుకోవడం కష్టంగా ఉంటే ఆలస్యం చేయకూడదు. బీపీ పడిపోవడం, గుండె రక్తాన్ని పంప్ చేయలేని స్థితిలో ఇలా ఉంటుందని అంటున్నారు వైద్యులు.

గొంతు లేదా దవడ నొప్పి: గొంతు లేదా దవడ నొప్పి అన్నవి జలుబు, సైనస్ సమస్యల్లో కనిపించే లక్షణాలు. కొన్ని సందర్భాల్లో గుండె నొప్పి సమయంలో ఛాతీ భాగంలోని అధిక ఒత్తిడి గొంతు, దవడ వైపునకు ఎగదన్నుతుందని అంటున్నారు.

అలసట, ఆయాసం, బరువు పెరగడం: గుండె ఆక్సిజన్తో కూడిన రక్తాన్ని శరీరానికి అవసరమైనంత పంప్ చేయలేని స్థితి వల్ల అలసట, ఆయాసం కనిపిస్తాయి. గుండె పనితీరు తగ్గుతోందన్న దానికి సంకేతంగా శరీర బరువు పెరగడాన్ని అనుమానించొచ్చు. పంపింగ్ బలహీనపడి రక్తం శరీరంలోని కింది భాగాలకు సరిగా సరఫరా కాదు. దీంతో కాలి మడమలు, కాళ్లు, తొడలు, పొత్తి కడపు భాగాల్లో ద్రవాలు నిండడం వల్ల బరువు పెరుగుతారు. అదే సమయంలో ఊపిరితిత్తుల్లోనూ నీరు చేరడం వల్ల రక్తంలోని కార్బన్ డై ఆక్సైడ్ స్థానంలో ఆక్సిజన్ను నింపి పంపే ప్రక్రియకు విఘాతం కలుగుతుంది. దీంతో త్వరత్వరగా అలసిపోతుంటారు. నడుస్తున్నా, మెట్లు ఎక్కుతున్నా ఎంతో అలసటగా ఉంటుంది.

కాళ్లలో వాపు: గుండె శరీరమంతటికీ రక్తాన్ని సరిగా పంప్ చేయలేని స్థితిలో వివిధ భాగాల్లో వాపు కనిపిస్తుంది. గుండె రక్తాన్ని వేగంగా పంప్ చేయ లేకపోతే రక్తం నరాల్లోకి వెనక్కి వచ్చేస్తుంది. దీంతో వాపు కనిపిస్తుంది. వాపు కనిపించినంత మాత్రాన అది గుండెజబ్బుగానే అనుకోవడానికి లేదు, మూత్రపిండాల వైఫ్యలంలోనూ ఇదే విధంగా ఉంటుంది.

చెమట: పైన చెప్పుకున్న లక్షణాల్లో చాతీ పట్టేసినట్టు ఉండి చెమటలు పడుతుంటే మాత్రం అది హార్ట్ ఎటాక్ కు సంకేతమేనంటున్నారు వైద్య నిపుణులు.

అదే పనిగా దగ్గు: అదే పనిగా దగ్గు వస్తుంటే గుండె జబ్బే అనడానికి లేదు కానీ, గుండె జబ్బులున్నవారు, గుండెజబ్బుల రిస్క్ ఉన్న వారిలో ఈ విధంగా నిరంతరంగా దగ్గు వస్తూ, కళ్లె పడుతుంటే వైద్యులను సంప్రదించాలి.

గురక: గురక వస్తుంటే గుండెకు సంబంధించిన సమస్య ఉందేమో అని అనుమానించడం మంచిదే. చిన్నగా ఎప్పుడో కొద్ది సమయం పాటే రావడం వేరు. అలా కాకుండా అదే పనిగా పెద్ద శబ్దంతో వస్తుంటే మాత్రం అది స్లీప్ ఆప్నియా సమస్యకు సంకేతం కావచ్చు.

క్రమం తప్పిన గుండె లయలు: గుండె ఓ లయబద్ధంగా కొట్టుకోవాలి. అలా కాకుండా వేగంగా కొట్టుకుంటున్నా, చాలా నిదానంగా కొట్టుకుంటున్నా అది గుండెకు సంబంధించిన సమస్యకు సంకేతమే.

స్త్రీలు, పురుషుల్లో భిన్నంగా: మగవారిలో గుండెపోటు సమయంలో ఎక్కువగా చాతీలో పట్టేసినట్టు, నొప్పి, ఎడమచేయి, భుజం, వెన్ను నొప్పి తరహా లక్షణాలు కనిపిస్తే... అదే మహిళల్లో ఊపిరి తీసుకోవడానికి ఇబ్బంది పడడం, తలతిరగడం, వాంతులు, దవడ నొప్పి, వెన్ను నొప్పి లక్షణాలు కనిపిస్తాయి. మగవారిలో ఇంకా వీపు భాగంలో ఉండే పెద్ద ఎముకల (షోల్డర్ బ్లేడ్స్) దగ్గర నొప్పి రావచ్చు. కడుపులో పైభాగంలోనూ నొప్పి వస్తుంది.

వీరికి రిస్క్ ఎక్కువ: కుటుంబంలో గుండె జబ్బుల చరిత్ర ఉంటే అటువంటి వారికి రిస్క్ ఎక్కువే. అధిక కొలెస్ట్రాల్, అధిక ట్రై గ్లిజరైడ్స్, అధిక రక్తపోటు (హైపర్ టెన్షన్), మధుమేహం, క్రమం తప్పకుండా మద్యసేవనం, పొగతాగడం, పొగాకు ఉత్పత్తుల అలవాట్లు, అధిక బరువు, శారీరక శ్రమ లేని వారు, అధిక ఒత్తిడితో కూడిన పనుల్లో ఉన్నవారు, తగినంత నిద్ర, విశ్రాంతి లేని వారికి గుండె జబ్బుల ముప్పు చాలా ఎక్కువ. మహిళలతో పోలిస్తే మగవారిలో గుండె జబ్బుల రిస్క్ ఎక్కువ. చిన్న వయసులో గుండె జబ్బులు, హార్ట్ ఎటాక్ బారిన పడుతున్న వారిలో పురుషులే అధికంగా ఉంటున్నారు. మహిళల్లోనూ మెనోపాజ్ తర్వాత రిస్క్ పెరుగుతోంది.

నిర్లక్ష్యం తగదు: పై తరహా లక్షణాల్లో ఏమున్నా గానీ, ఏం కాదులే అన్న నిర్లక్ష్యం తగదు. ముందుగా గుర్తిస్తే గుండెపోటుతో ప్రాణాపాయం తలెత్త కుండా నివారించేందుకు అవకాశం ఉంటుంది. గుండె పోటు బాధితుల్లో ఎక్కువ శాతం మందిలో ముందుగానే హెచ్చరికగా లక్షణాలు, సంకేతాలు కనిపిస్తుంటాయి. కానీ వారు వాటిని తేలికగా తీసుకోవడం వల్ల ప్రాణాలు కోల్పోతున్నారు. చాలా తక్కువ శాతం కేసుల్లోనే హార్ట్ ఎటాక్ అప్పటికప్పుడు రావడం వల్ల ప్రాణాంతకమవుతున్న వారుంటున్నారు. గుండె జబ్బులు, గుండె వైఫల్యం అన్నది అప్పటికప్పుడు ఒక గంటలోనో, ఒక రోజులోనే అవ్వడం అసాధ్యం. చాలా ముందు నుంచే (కొన్ని నెలలు) పనితీరులో మార్పు వస్తుంది. అందుకే 30 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరూ ఏడాదికోసారి, 45 ఏళ్లు దాటిన వారు ప్రతీ ఆరు నెలలకు ఓసారి, 60 ఏళ్లు దాటిన వారు ప్రతీ మూడు నెలలకోసారి వైద్య పరీక్షలు చేయించుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

వడదెబ్బకు చెక్ పెట్టండిలా..

వేసవి కాలంలో అధిక ఉష్ణోగ్రత, వేడిగాలులు కారణంగా వడదెబ్బ, డీహైడ్రేషన్లకు గురవుతుంటారు చాలామంది. సరైన సమయంలో చికిత్స తీసుకోకపోతే ప్రాణాలు పోయే ప్రమాదం ఉంది. ఎండాకాలంలో ఏమేం పనులు ఎప్పుడు చేయాలో చేయకూడదో తెలుసుకుందాం..

మండు వేసవిలో తీవ్ర ఉష్ణోగ్రత సమయంలో ఎక్కువగా తిరగకూడదు.

మద్యం సేవించకూడదు.

* రోడ్ల మీద అమ్మే చల్లని రంగు పానీయాలు తాగకూడదు.
* మాంసాహారాన్ని తగ్గించాలి. ఆహారంలో తాజా ఆకుకూరలను ఎక్కువగా తీసుకోవాలి.
* ఇంటిలో చుట్టుపక్కల ప్రాంతాల్లో శుభ్రత పాటించి, దోమలు లేకుండా చూసుకోవాలి.





చేయాల్సినవి...

* నీరు పళ్లరసాలు, కొబ్బరినీళ్లు, ద్రవపదార్థాలు ఎక్కువగా తీసుకోవాలి.
* రోజూ కనీసం 15 గ్లాసుల నీళ్లు తాగాలి.
* పరిశుభ్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలి.
* శుభ్రంగా రెండు పూట్ల స్నానం చేయాలి.
* భోజనం మితంగా చేయాలి.
* లేత వర్ణం, తేలికైన , కాటన్ దుస్తులు ధరించాలి.
* ఆరు బయట పడుకున్నా దోమతెరల వంటివి వాడుకోవాలి.
* ఎండవేళ ఇంటిపట్టునే ఉండాలి. బయటకు వెళ్లాల్సి వస్తే గొడుగు , టోపీ, స్కార్ఫ్లాంటివి తీసుకె ళ్లాలి.
* ఇంట్లో కిటికీ తలుపులు తెరిచి ఉంచండి. ఫ్యాన్ వేసి చల్లగా ఉంచుకోవాలి.

వడదెబ్బ తగిలితే ప్రథమ చికిత్స

* వడదెబ్బ తగిలిన వ్యక్తిని త్వరగా నీడగల ప్రదేశానికి చేర్చాలి.
* ఐస్ నీటిలో ముంచిన తడిగుడ్డతో శరీరం తుడవాలి.
* శరీర ఉష్ణోగ్రత సాధారణ స్థాయికి వచ్చేవరకు ఇలా చేస్తుండాలి.
* ఫ్యాను గాలి, చల్లని గాలి తగిలేలా ఉంచాలి.



* ఉప్పు కలిపిన మజ్జిగ లేదా చిటికెడు ఉప్పు కలిపిన గ్లూకోజ్ ద్రావణం లేదా ఓరల్ రీ హైడ్రేషన్ ద్రావణం (ఓఆర్ఎస్) తాగించవచ్చు.
* వడదెబ్బ తగిలి అపస్మారక స్థితిలో ఉన్న రోగికి నీరు తాగించకూడదు.
* వీలైనంత త్వరగా దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించాలి.



డా. శ్రీకాంత్ మోర్లావర్
CMD
హోమియోకేర్ ఇంటర్నేషనల్

హోమియోకేర్ ఇంటర్నేషనల్లో 'సయాటికా' నియంత్రణకు సమర్థవంతమైన చికిత్స

ఈ ఆధునిక యుగంలో 'సయాటికా' అనే పదం వినని వారు ఉండరు. ప్రతి ఒక్కరూ తమ జీవితకాలంలో - ఏదో ఒక సమయంలో 'సయాటికా' బారినపడే అవకాశం 70% వరకు ఉంటుంది. ముఖ్యంగా 30 నుండి 50 సం॥ల మధ్య వయస్సు వారిలో దీనిని గమనించవచ్చు. స్త్రీలలో మరియు పురుషులలో ఈ వ్యాధి సమాన స్థాయిలో ప్రభావం చూపుతుంది.

శరీరంలోనే అతి పెద్ద నరం అయిన 'సయాటికా' నరం - వెన్నుపాము నుండి ప్రారంభమై పిరుదుల గుండా తొడ వెనుక భాగంలోకి, అక్కడినుండి పిక్కలకు మరియు పాదాలకు ప్రయాణిస్తుంది. ఈ 'సయాటికా' నరం కాళ్ళు మరియు పాదాల పనితీరును మరియు వాటి యొక్క స్పర్శను నియంత్రిస్తుంది. ఇది 5 నరాల సమూహంతో ఏర్పడుతుంది. ఎప్పుడైతే ఈ నరాల పైన, ముఖ్యంగా 'సయాటికా' నరం పైన ఒత్తిడి పడుతుందో - అప్పుడు కలిగే నొప్పినే 'సయాటికా నొప్పి' అని అంటాము. 'సయాటికా' నరం ప్రయాణించే మార్గంలో ఎక్కడైనా నొప్పి కలగవచ్చు. ఈ నొప్పి చాలా భరించలేనిదిగా ఉంటూ, రోజువారి దినచర్యలను నిర్వహించుకోవడంలో కూడా ఇబ్బంది కలుగుతుంది.



కారణాలు: 'సయాటికా'కు ముఖ్యంగా 'కండరముల' మరియు 'వెన్నుపూస'కు సంబంధించిన సమస్యలు ప్రధాన కారణాలు.

1) హెర్నియేటెడ్ డిస్క్: దీనినే 'డిస్క్ ప్రొలాప్స్' అంటారు. వెన్నుపూసల మధ్యలో గల డిస్క్లు మృదులాస్థిని కలిగి ఉంటాయి. ఇవి ఒత్తిడిని తట్టుకునే 'షాక్ అబ్జార్బర్'లుగా పని చేస్తాయి. సాధారణంగా వయస్సు పెరిగే కొద్దీ డిస్క్లు బలహీనపడి - డిస్క్ అంచు అనగా అన్యులస్ ఫైబ్రోసిస్ చిరిగి, లోపల ఉండే మెత్తని జిగురు-'న్యూక్లియస్ పల్పోసస్' బయటకు రావడాన్ని హెర్నియేషన్ అంటారు. ఇలా బయటకు వచ్చిన హెర్నియేటెడ్ డిస్క్, నరాలపైన ముఖ్యంగా 'సయాటికా' నరంపైన ఒత్తిడి కలిగించినప్పుడు కనిపించే లక్షణాలను 'సయాటికా' అంటాము.

2) స్పాన్డైలోలిస్థిసిస్: వెన్నుపూసలోని ఎముకలు పరిమితికి మించి ముందుకు గానీ-వెనుకకు గానీ జరగడాన్ని 'స్పాన్డైలోలిస్థిసిస్' అని అంటాము. ఇది ఎముకలను పట్టి ఉంచే లిగమెంట్లు సాగడం వలన ఏర్పడుతుంది. ఎక్కువ బరువులు ఎత్తడం, కొన్నిరకాల క్రీడలు ఆడటం, వెన్నెముకకు దెబ్బ తగలడం, వయస్సు పెరిగే కొద్దీ వెన్నుపూసలు బలహీనపడటం, వంశపారంపర్యత మరియు జన్యుపరమైన అంశాలు దీనికి కారణాలు అవుతాయి. దీని వలన 'సయాటికా' నరం పైన ఒత్తిడి కలిగితే 'సయాటికా' నొప్పి వస్తుంది.

3) స్పైనల్ స్టీనోసిస్: సాధారణంగా వెన్నుపూసలలో నాళం ఉంటుంది. దీనిని 'స్పైనల్ కెనాల్' అంటారు. ఈ నాళం ఇరుకుగా మారటం లేదా మూసుకుపోవడాన్ని 'స్పైనల్ స్టీనోసిస్' అని అంటాము. ఈ నాళం నుండి వెన్నుపాము మరియు ఇతర నరాల సమూహం ప్రయాణిస్తుంది. ఏ కారణం చేతనైనా నడుము భాగంలోని ఈ నాళం ఇరుకుగా మారినట్లయితే వెన్నుపాము పైన ఒత్తిడి పడిన కారణంగా 'సయాటికా నొప్పి' మరియు లక్షణాలు కనిపిస్తాయి.

4) పైరిఫార్మిస్ సిండ్రోమ్: పైరిఫార్మిస్ అనే కండరం నడుము భాగంలోని సాక్రమ్ ఎముక నుండి ప్రారంభమై - తుంటి వరకు వచ్చి అంతమవుతుంది. ఒకవేళ ఈ కండర భాగంలో ఏవైనా గాయాలు సంభవించినప్పుడు లేదా ఎక్కువ సమయం కూర్చొని పనిచేసినప్పుడు ఆ కండరం బిగుసుకుపోవటంతో పాటు 'సయాటికా' నరంపై ఒత్తిడి పడుతుంది. దీని వలన 'సయాటికా' లక్షణాలు కనిపిస్తాయి. • గర్భిణీలలో చివరి నెలల్లో బిడ్డ బరువు పెరిగే కొద్దీ, వెన్నెముక పైన ఒత్తిడి పెరగడం వలన 'సయాటికా' సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. • మరికొందరికి వెన్నుపాముకు సంబంధించిన కణితులు ఏర్పడినందువలన కూడా 'సయాటికా' నరం ఒత్తిడికి గురికావడం జరుగుతుంది. ఇలాంటి పరిస్థితి 'సయాటికా నొప్పి'కి దారితీస్తుంది.

లక్షణాలు: 'సయాటికా నొప్పి' మొదట నడుమునొప్పితో ప్రారంభమై - పిరుదుల నుండి తొడల వెనుక భాగంలోకి, పిక్కలకు మరియు పాదాలకు పాకుతుంది. బరువులు ఎత్తినప్పుడు, దగ్గినప్పుడు లేదా అధిక శ్రమ కలిగినప్పుడు కాళ్ళలో నొప్పి, సూదులు గుచ్చినట్లుగా ఉండటం, తిమ్మిర్లు, మొద్దుబారటం, మంట, కండరాల బలహీనత, కాళ్ళు కదపలేకపోవడం, మరికొందరిలో మూత్రవిసర్జన మీద నియంత్రణ కోల్పోవడం వంటి లక్షణాలను గమనించవచ్చు.

వ్యాధి నిర్ధారణ పరీక్షలు: రోగి లక్షణాలను బట్టి మరియు X-Ray, సి.టి. స్కాన్, ఎమ్.ఆర్.ఐ. వంటి పరీక్షలు చేయించడం ద్వారా వ్యాధిని నిర్ధారించవచ్చు.

హోమియోకేర్ ఇంటర్నేషనల్ చికిత్స: హోమియోకేర్ ఇంటర్నేషనల్లో అందించబడే జెనెటిక్ కాన్స్టిట్యూషనల్ హోమియో వైద్య విధానం ద్వారా 'సయాటికా' లక్షణాలు - ముఖ్యంగా నొప్పి, తిమ్మిర్లు, కండరాల బలహీనత వంటి లక్షణాలను తగ్గించడమే కాకుండా 'సయాటికా'కు కారణమైన వెన్నుపూస సమస్యల నుండి కూడా ఉపశమనం లభించే అవకాశం ఉంది. రోగి యొక్క మానసిక మరియు శారీరక లక్షణాలను క్షుణ్ణంగా విచారించి, వారికి అనువైన వైద్యం అందించి, వెన్నెముకను దృఢంగా చేయడం ద్వారా 'సయాటికా' సమస్యను నియంత్రణలో ఉంచే అవకాశం ఉంది.

హోమియోకేర్ ఇంటర్నేషనల్

టోల్ ఫ్రీ 1800 108 1212 కన్సల్టేషన్ ఉచితం 955 000 1199

www.homeocare.in



Dr. K Ravikirane
M.D.,M.sc(psych),
P.G(virology)LONDON
గోల్డ్ మెడల్ ఫర్ ఎక్సలెన్సీ ఇన్ మెడిసిన్
మాస్టర్స్ హోమియోపతి

హెర్పిస్ సమస్య మళ్లీ రాలేదు

మా ఊరు రాజమండ్రి. నా పేరు రాజేష్. ఏడాది క్రితం ఆత్మహత్యకు ప్రయత్నించాను. అదృష్టం కొద్దీ బతికి బయటపడ్డాను. నా కథ ఏంటంటే ఒకరోజు స్నేహితుల బలవంతంపైన ఒక అమ్మాయితో శృంగారంలో పాల్గొన్నాను. ఆ తరువాత కొద్ది నెలలకు పురుషాంగంపైన చెమట పొక్కుల మాదిరిగా నీటి పొక్కులు వచ్చాయి. విపరీతంగా దురద పెట్టేది. ఆ నీటి పొక్కులు పగిలి పుండు మాదిరిగా అయ్యేవి. డాక్టర్ను కలిస్తే కొన్ని పరీక్షలు చేసారు. ఆ పరీక్షలో నాకు హెర్పిస్ ఉందని నిర్ధారణ అయింది. ఆ నీటిపొక్కులకు కారణం అదే అని తేలింది. ఆ రోజు ఎంత ఏడ్చానో చెప్పలేను. ఇక నా జబ్బు తగ్గదని నిర్ధారణకు వచ్చేశాను. ఆ సమయంలోనే డాక్టర్గారి ఆర్టికల్స్ను ఆంధ్రజ్యోతిలో చదివాను. ఆలస్యం చేయకుండా డాక్టర్గారిని కలిసాను. నా పరిస్థితి మొత్తం వివరిస్తే భయపడాల్సిన అవసరం లేదని, వ్యాధి గురించిన వివరాలన్నీ చెప్పారు. దాంతో నాకు కొండంత ధైర్యం వచ్చింది. ఆరు నెలల పాటు మందులు వాడితే హెర్పిస్ జాడలేకుండా పోతుందన్నారు. వైరస్ ఏమీ చేయలేని స్థితిలోనే ఉండిపోతుందన్నారు. డాక్టర్గారు చెప్పినట్టుగా మందులు వాడాను. మూడు నెలలో హెర్పిస్ పూర్తిగా పోయింది. నాకు పునర్జన్మను ప్రసాదించిన డాక్టర్గారికి జీవితాంతం రుణపడి ఉంటాను.

హెర్పిస్కు కారణం హెచ్ఎస్వి(హెర్పిస్ సింప్లెక్స్ వైరస్). ఇది ఒకరకమైన వ్యాప్తి చెందే వ్యాధి. ముఖ్యంగా నోరు, పెదాలు, నాలుక, జననాంగాలలో వచ్చే వ్యాధి ఇది. నోటిలో వచ్చే వ్యాధిని ఓరల్ హెర్పిస్ అంటారు. బుగ్గలపై, ముఖంపై రావచ్చు. జననాంగాలపై వచ్చే వ్యాధిని జెనిటల్ హెర్పిస్ అంటారు. ఇందులో రెండు రకాలుంటాయి. ఒకటి హెచ్ఎస్వి 1, రెండోది హెచ్ఎస్వి2.

హోమియో చికిత్స

హెర్పిస్ సింప్లెక్స్ వంటి లైంగిక వ్యాధుల నివారణకు హోమియో చికిత్స అద్భుతంగా పనిచేస్తుంది. హోమియో చికిత్స మూలకారణాన్ని తొలగించే విధంగా ఉంటుంది. రోగనిరోధక శక్తి బలపడటం ద్వారా అవకాశవాద వ్యాధులన్నీ దూరమవుతాయి.

హెపటైటిస్ బాధ ఇలా తగ్గింది

ఒకరోజు సుమారు 45 సంవత్సరాల వయస్సున్న ఒక వ్యక్తి మా క్లినిక్కు వచ్చాడు. అతన్ని చూడగానే తీవ్రమైన జబ్బుతో బాధపడుతున్నాడని అర్థమైంది. విషయం ఏంటని అడిగితే ఇలా చెప్పుకొచ్చాడు. "ఆరు నెలల క్రితం కడుపు నొప్పి మొదలయింది. పరీక్ష చేయిస్తే కామెర్లన్నారు. మందులు వాడాను. కానీ ఫలితం లేదు. ఆకలి బాగా తగ్గిపోయింది. వాంతి వస్తున్నట్టుగా ఉంటుంది. ఒళ్లంత నొప్పులు, మూత్రం పచ్చగా వస్తోంది. పొట్ట కూడా ఉబ్బుగా ఉంటోంది. కాళ్లు వాస్తున్నాయి" అని తన బాధనంత వివరించాడు. ఆల్కహాల్ తాగే అలవాటు ఉందా? అంటే ఉందని అన్నాడు. గత రిపోర్టులను చూస్తే జాండిస్ అని తెలుస్తున్నా హెపటైటిస్ ఉందేమో ఒకసారి కన్ఫార్మ్ చేసుకోవడం మంచిదని చెప్పా. ఈ పరీక్షలన్నీ చేయించి రిపోర్టులతో మళ్లీ వచ్చి కలువు అని చెప్పా. సాయంత్రం రిపోర్టులతో వచ్చాడు. నేను ఊహించినట్టుగానే హెపటైటిస్ ఉన్నట్టుగా తేలింది. అదే విషయాన్ని ఆయనకు చెప్పా. భయపడాల్సిన అవసరం లేదని మంచి మందులున్నాయని ధైర్యం చెప్పి క్రమం తప్పకుండా సూచించిన మందులు వాడమన్నా.

లక్షణాలు : హెపటైటిస్ బి వ్యాధి బయటపడటం చాలా ఆలస్యంగా జరుగుతుంది. కొన్ని సందర్భాలలో సంవత్సరాల తర్వాత కూడా వ్యాధి బయటపడవచ్చు. వైరస్కి పరిసరాలు సహకరించేంతవరకు అది వేచి ఉంటుంది. ఆ తర్వాతే అది దాడి చేస్తుంది. వాంతి వచ్చినట్టుగా వికారంగా ఉండటం, వాంతులు రావడం, ఆకలి వేయక పోవడం, ఆహారం సహించకపోవడం, మూత్రం పసుపు రంగుతో, కళ్లు పచ్చగా ఉండటం ఉండటం, ఆర్టరీస్ వాచిపోవడం, కిడ్నీకి సంబంధించిన సమస్యలు, ప్లేట్లెట్స్ కౌంట్ పడిపోవడం, తలనొప్పి,రక్తకణాల సంఖ్య క్రమంగా పడిపోవడం జరుగుతుంది. కొన్ని సార్లు లివర్ కేన్సర్కు కూడా దారితీస్తుంది.

చికిత్స తరువాత

హెపటైటిస్ వైరస్ను సమర్థవంతంగా అడ్డుకునే చికిత్స హోమియో విధానంలో ఉంది. వైరల్ లోడ్ను పూర్తిగా తగ్గించడం ద్వారా ఆరోగ్యవంత మైన జీవనం గడిపే అవకాశం దక్కుతుంది. కాలేయ సమస్య లకు హోమియో మందులు బాగా పనిచేస్తాయి. చికిత్స మొదలు పెట్టిన నెల రోజుల్లోనే మంచి ఫలితం కనిపించింది. మూడు నెలల తరువాత ఆకలి బాగా పెరిగిందని చెప్పుకొచ్చాడు.

ఆస్తమా శాశ్వతంగా పోయింది

ఆస్తమా ఒకసారి వస్తే తగ్గదని అనుకుంటారు. కానీ అది నిజం కాదని మా విష యంలో రుజువయింది. సరైన డాక్టర్ను ఎంపిక చేసుకుని చికిత్స తీసుకుంటే ఆస్తమా ఆనవాళ్లే కనిపించకుండా పోతాయి. మా బాబుకు ఇన్హేలర్ వాడటం తప్పనిసరి అన్నారు. కానీ మాకు హోమియో వైద్యంపై నమ్మకం ఉంది. అందుకే డాక్టర్ రవికిరణ్గా రిని కలిసి చూపించాను.

మా బాబు వయస్సు ఏడేళ్లు. చిన్నప్పటి నుంచి జలుబు సమస్య ఎక్కువగా ఉండేది. సాధారణ జలుబే కదా అనుకున్నాం. కానీ తరువాత ఆస్తమా మొదలయింది. రాత్రి పడు కున్నప్పుడు పిల్లికూతలు వచ్చేవి. శ్వాస తీసుకోవడానికి ఇబ్బంది పడేవాడు. దగ్గు వ చ్చేది. కొంచెం దూరం పరుగెత్తినా ఆయాసపడేవాడు. చలికాలంలో ఈ సమస్య మరింత ఎక్కువ ఉండేది. అల్లోపతి డాక్టర్ను కలిస్తే ఇన్హేలర్ వాడమని సూచించారు. ఇంత చిన్న వయసులోనే ఇన్హేలర్ వాడకం మొదలుపెడితే ఎలా? మాకు అసలు ఇష్టం లేదు. అందుకే డాక్టర్ రవికిరణ్గారి దగ్గరకు వెళ్లాం. మేం చెప్పినదంతా ఓపిగ్గా విని భయపడాల్సిన అవసరం లేదని ప్రారంభ దశలోనే ఉంది కాబట్టి హోమియో మందు లతో సులభంగా తగ్గిపోతుందని చెప్పారు. ఒకటి రెండు నెలలు మందులు వాడి మానేస్తే ఫలితం ఉండదని, పూర్తి కోర్సు తీసుకున్నప్పుడు ఫలితాలు బాగుంటాయని చెప్పారు. డాక్టర్ గారు చెప్పినట్టుగా పూర్తి కోర్సు మందులు వాడాం. ఇప్పుడు మా బాబు పూర్తి ఆరోగ్యంగా ఉన్నాడు. ఆస్తమా ఆనవాళ్లే లేకుండా పోయింది.

జీవనవిధానం మార్చుకోవడంతో పాటు హోమియో చికిత్స తీసుకుంటే ఆస్తమా ఇట్టే దూరమవుతుంది. మూలకారణాన్ని తొలగించే విధంగా హోమియో వైద్యం ఉంటుంది. హోమియో చికిత్స తరువాత ఆస్తమా తిరిగి రావడం అంటూ జరగదు.

మాస్టర్స్ హోమియోపతి
అమీర్పేట్, కూకట్పల్లి, దిల్సుఖ్నగర్, హైదరాబాద్, విజయవాడ, కరీంనగర్, విశాఖపట్నం,తిరుపతి
ఫోన్ : 7842 106 106, 9032 106 106

V6లో ప్రతి గురువారం మధ్యాహ్నం 3:30కి
సాక్షిలో ప్రతి శనివారం మధ్యాహ్నం 2:30కి
10టీవీలో ప్రతి ఆదివారం మధ్యాహ్నం 4:30కి
డాక్టర్గారి లైవ్ కార్యక్రమం ఉంటుంది.

మూడు మాసాల్లో బార్ కౌన్సిళ్లకు ఎన్నికలు : సుప్రీం ఆదేశం



మనతెలంగాణ/న్యూఢిల్లీ: తెలంగాణ, ఎపి బార్ కౌన్సిళ్లకు మూడు నెలల లోపు ఎన్నికలు నిర్వహించాలని బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు మంగళవారం సుప్రీంకోర్టు ధర్మాసనం ఆదేశాలిచ్చింది. దేశంలోని న్ని బార్ కౌన్సిళ్లకు సకాలంలో ఎన్నికలు పూర్తి చేయాలని, తెలుగు రాష్ట్రాలలో వేరు వేరు బార్ కౌన్సిళ్ల ఏర్పాటు చేయాలని వివేక్ నారాయణ శర్మ అనే వ్యక్తి దాఖలు చేసిన పిటీషన్ పై సుప్రీంకోర్టు ధర్మాసనం మంగళవారం విచారణ చేపట్టింది. మరో వైపు ఎపి, తెలంగాణ లకు బార్ కౌన్సిళ్ల ఏర్పాటు చేసి ఎన్నికలు నిర్వహించాలని ఆ రాష్ట్రాలకు చెందిన కొంతమంది న్యాయవాదులు కూడా ఈ కేసులో ఇంప్లీడ్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ రెండు పిటీషన్లపై జస్టిస్ ఆర్కే అగర్వాల్, జస్టిస్ అభయ్ మనోహర్ సప్రేలతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా తరపున సీనియర్ న్యాయవాది రాజీవ్ దత్తా వాదనలు వినిపిస్తూ.... తెలుగు రాష్ట్రాలకు వేరువేరు కౌన్సిళ్ల ఏర్పాటు చేసి ఎన్నికలను నిర్వహించడానికి సంవత్సరం గడవు ఇవ్వాలని కోరారు. దీన్ని తెలంగాణ తరపున అడ్వకేట్ ఆన్ రికార్డ్స్ ఉదయకుమార్ సాగర్, ఎపి తరపున అడ్వకేట్ ఆన్ రికార్డ్స్ గుంటూరు ప్రభాకర్, ఇంప్లీడ్ అయిన అడ్వకేట్ల తరపు న్యాయవాదుల తరపున అల్లంకి రమేశ్, అనుమోలు వెంకటేశ్వరరావు లు అభ్యంతరం వ్యక్తం చేశారు.

డిఎంఇ పోస్టుపై ఉత్కంఠ

మన తెలంగాణ / హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత వైద్య, విద్యా సంచాలకులు (డిఎంఇ), ఆరోగ్య సంచాలకులు (డిహెచ్)గా ఉన్న పోస్టులు ఆంధ్రప్రదేశ్‌కు వెళ్ళిపోవడంతో తెలంగాణ రాష్ట్రం ఈ పోస్టులను సృష్టించుకోవాల్సి వచ్చింది. విభజన చట్టం ప్రకారం రాష్ట్రానికి కొత్తగా ఈ పోస్టులపై ప్రభుత్వానికి ఇంకా స్పష్టత రాలేదు. దీంతో ఇప్పటి వరకు ఈ పోస్టుల సృష్టిపై ప్రభుత్వం దృష్టి సారించలేదు. ఈ పోస్టును సృష్టించి అర్హులైనవారితో భర్తీ చేసేందుకు తయారు చేస్తున్న డాక్టర్ల జాబితా తుదిదశకు వచ్చింది. కొన్ని కేసులున్నప్పటికీ జాబితాపై స్పష్టత ఏర్పడింది. వైద్య, విద్యా సంచాలకుల కార్యాలయం డాక్టర్ల సినియారిటీ లిస్టును తయారు చేసి ఇటీవల ప్రభుత్వానికి నివేదించింది. దీంతో ప్రభుత్వం ఈ పోస్టులను క్రియేట్ చేసి నియామకాలను చేపట్టే అవకాశముందని పలువురు ప్రొఫెసర్లు, వైద్యశాఖాధికారులు పేర్కొంటున్నారు. ఇప్పటి వరకు ఈ పోస్టులో ముగ్గురు వ్యక్తులను ప్రభుత్వం తాత్కలిక పద్ధతిన నియమించింది. ఇద్దరు శ్రీనివాస్‌తో పాటు రమణిలు ఇదే పోస్టు నుంచి పదవీ విరమణ పొందారు. ప్రస్తుతం రమేష్‌రెడ్డి ఈ పోస్టులో ఇదే పద్ధతిన కొనసాగుతున్నారు. వీరంతా ప్రొఫెసర్లుగానే తమ జీతభత్యాలను సైతం పొందుతున్నారు. డిఎంఇ, డిహెచ్ పోస్టులు సెలక్షన్ గ్రేడ్‌కు సంబంధించిన పోస్టులు కావడంతో వీటి నియామకానికి ప్రభుత్వం పాలన వ్యవహారాల్లో ప్రావీణ్యం ఉన్న వ్యక్తులను నియమించుకోవడం అనవాయితీ.

తాత్కలిక పద్ధతిన ఈ పోస్టులను భర్తీ చేస్తున్నందున ప్రభుత్వం సీనియారిటీ పరిగణలోకి తీసుకోవడం లేదని గాంధీ వైద్య కళాశాలలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న ఓ.శ్రవణ్‌కుమార్ ఇటీవల కోర్టును ఆశ్రయించారు. ప్రస్తుతం ఇంఛార్జిగా కొనసాగుతున్న రమేష్‌రెడ్డి ఆ పోస్టుకు అర్హుడు కాదంటూ ఆయన పిటిషన్ దాఖలు చేశారు. పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన కోర్టు ఆయన పదవి నుంచి తప్పించాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ వివాదం ఆరోగ్యశాఖలో కొత్త సమస్యకు దారితీయడంతో డాక్టర్లు రెండు వర్గాలుగా విడిపోయారు. దీనిపై ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోని పరిస్థితిని డాక్టర్లసంఘాలకు వివరించాల్సిన అవసరముందని కోరుతున్నారు.

యోగేంద్రతో కోదండరామ్ భేటీ

మన తెలంగాణ/హైదరాబాద్: రాజకీయ పార్టీ ఏర్పాటు అంశంపై స్వరాజ్ అభియాన్ పార్టీ అధ్యక్షులు ప్రొఫెసర్ యోగేంద్రయాదవ్‌తో తెలంగాణ జెఎసి ప్రొఫెసర్ ఎం.కోదండరామ్ పలువురు హైదరాబాద్‌లో మంగళవారం సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ప్రజా గాయకుడు గద్దర్, జెఎసి నేతలు ప్రొఫెసర్ ఇటిక్యాల పురుషోత్తం, జి.వెంకట్‌రెడ్డి, జి.శంకర్, మాదుసత్యంగౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర తాజా పరిణామాల నేపథ్యంలో కొత్త రాజకీయ పార్టీ నిర్మాణం, ప్రజా సమస్యలను అర్థం చేసుకోవడం తదితర అంశాలపై వారు చర్చించినట్లు తెలిసింది. రాష్ట్రంలోని సమ్యలు, రాజకీయ పార్టీ ప్రధాన్యత అంశాలు, ఏజెండాపై కూడా చర్చించినట్లు తెలిసింది.

'జాజుల' నామినేషన్ తిరస్కరణ

మన తెలంగాణ / హైదరాబాద్ : రాజ్యసభ ఎన్నికల్లో పోటీ చేసేందుకు జాజుల భాస్కర్ వేసిన నామినేషన్‌ను తిరస్కరణకు గురైంది. ప్రతిపాదకుల సంతకాలు లేకపోవడంతో దానిని తిరస్కరించారు. మూడు స్థానాలకు గాను మొత్తం ఐదు నామినేషన్‌లు దాఖలయ్యాయి. వాటిని మంగళవారం నాడు రిటర్నింగ్ అధికారి పరిశీలించారు. ఇందులో ఒకటి తిరస్కరణకు గురికాగా, టిఆర్ఎస్‌కు సంబంధించిన మూడు, కాంగ్రెస్‌కు చెందిన ఒక నామినేషన్‌లు సక్రమంగా ఉన్నట్లు తేలింది.

శాసన సభ్యత్వాల రద్దు

(మొదటిపేజీ తరువాయి)

ప్రసంగం సందర్భంగా చోటు చేసుకున్న ఘటనలు చాలా చాలా తీవ్రమైనవని, చట్ట సభలను అవమానపరిచేలా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. వారి అవాంఛనీయ, ఘర్షణపూరిత వ్యవహార శైలి సభ్యుల హక్కులకు భంగ పరిచినట్లుగా ఉన్నదని, సభ గౌరవానికి విఘాతం కలిగించిందని తీర్మానాన్ని ప్రవేశపెడుతూ వ్యాఖ్యానించారు. ఈ తీర్మానాన్ని మూజువాణి ఓటింగ్ ద్వారా సభ ఆమోదిస్తున్నట్లు స్పీకర్ మధుసూదనాచారి ప్రకటించారు. అనంతరం సభ చర్య తీసుకున్న సభ్యులు సభను విడిచి బయటకు పోవాలని స్పీకర్ పదేపదే విజ్ఞప్తి చేశారు. తమకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని ప్రతిపక్ష నాయకులు జానారెడ్డి కోరారు. మరోవైపు కాంగ్రెస్ సభ్యులు నినాదాలు చేయడం మొదలు పెట్టారు. దీంతో స్పీకర్ జోక్యం చేసుకుని సభను వదిలివెళ్లాలని మరోమారు సూచించారు. దీంతో కొద్ది సేపు సభ్యులకు మార్షల్స్‌కు మధ్య స్వల్ప వాదన జరిగింది. అనంతరం కాంగ్రెస్ సభ్యులు సభను వీడడంతో కార్యాకలాపాలు యథావిధిగా కొనసాగాయి.

దుర్మార్గ చర్యతో షాక్ గురయ్యా : స్పీకర్

గవర్నర్ ప్రసంగం సమయంలో కాంగ్రెస్ సభ్యులు చేసిన దాడిని చూసి తాను షాక్‌కు గురయ్యాయని స్పీకర్ మధుసూధనాచారి తెలిపారు. నాలుగేళ్లుగా సభ ఎంతో హుందాగా కొనసాగిందని, మన సభా వ్యహారాలను ఇతర రాష్ట్రాలు కూడా ప్రశంసించాయన్నారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి సంఘటనలు జరగడం బాధకరమని, అవాంఛనీయమని వ్యాఖ్యానించారు. నాలుగేళ్లుగా సభకు ఎలాంటి మచ్చ రాలేదన్నారు. తాను ఇదంతా మనస్థాపంతో, వర్ణించలేని ఆవేదనతో తాను మాట్లాడుతున్నానని చెప్పారు. ఇదిలా ఉండగా ప్రతిపక్ష నాయకులు జానారెడ్డిను సస్పెండ్ చేయడాన్ని బిజెపి వ్యతిరేకించగా, సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని ఎంఐఎం విజ్ఞప్తి చేసింది.

మండలిలో కూడాఃశాసనమండలిలో మంగళవారం సభ ప్రారంభమైన వెంటనే ఆరుగురు కాంగ్రెస్ సభ్యులను సస్పెండ్ చేయాలని ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. దీనిని మూజువాణి ఓటింగ్ ద్వారా ఆమోదిస్తూ బడ్జెట్ సమావేశాలు పూర్తయ్యేంత వరకు వారిని సస్పెండ్ చేస్తున్నట్లు మండలి డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్ ప్రకటించారు. దీంతో ప్రధాన ప్రతిపక్ష పార్టీ సభ్యులు లేకుండానే ఉభయ సభల్లో బడ్జెట్ సమావేశాలు కొనసాగనున్నాయి.

ఒంటిపూట బడులు

(మొదటిపేజీ తరువాయి)

ప్రకటించింది. ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత ప్రభుత్వ పాఠశాలలతో పాటు అన్ని ప్రైవేట్ స్కూల్ ఖచ్చితంగా షెడ్యూల్‌ను ఖచ్చితంగా అమలు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. గురువారం నుంచి అన్ని పాఠశాలలు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు మాత్రమే తరగతులను నిర్వహించాలన్నారు. టెన్త్ సెంటర్ ఉన్న పాఠశాలలు మాత్రం మధ్యాహ్నం 1 గంట నుంచి 5 గంటల వరకు తరగతులను నిర్వహించాల్సిందిగా పాఠశాల విద్యా కమిషనర్ జి. కిషన్ అదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి ఎవరూ పాఠశాలలను నిర్వహించినా కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

2 సీట్లు ఖాళీ

(మొదటిపేజీ తరువాయి)

శాసనసభ ఆమోదం తెలిపింది. హెడ్‌ఫోన్‌లను విసిరివేసిన సంఘటనకు సంబంధించి వీడియో దృశ్యాలను, సిసిటివి ఫుటేజ్‌ను క్షుణ్ణంగా పరిశీలించిన శాసనసభ అధికారులు మరో ఇద్దరు శాసనసభ్యుల ప్రమేయం కూడా ఉందన్న నిర్ధారణకు వచ్చారు. వారిపై కూడా సీరియస్ చర్యలు ఉండవచ్చని ప్రభుత్వవర్గాల సమాచారం. బుధవారం సమావేశాల్లో దీనిపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. మరోవైపు మండలిలో సైతం ఆరుగురు కాంగ్రెస్ ఎమ్ఎల్సిలను సెషన్ మొత్తానికి సస్పెండ్ చేస్తూ తీర్మానం ఆమోదం పొందింది.

నిర్ణయించాల్సింది గవర్నర్

- స్పీకర్ నిర్ణయం అప్రజాస్వామికం : జానారెడ్డి



మన తెలంగాణ/హైదరాబాద్ : గవర్నర్ ప్రసంగం సందర్భంగా జరిగిన ఘటనలపై నిర్ణయాధికారం గవర్నర్‌కు ఉంటుందే తప్ప అసెంబ్లీకి, రాష్ట్ర ప్రభుత్వానికి ఉండదని శాసనసభ విపక్ష నేత కుందూరు జానారెడ్డి అన్నారు. ఇద్దరు కాంగ్రెస్ ఎంఎల్‌ఎల సభ్యత్వాలను రద్దు చేస్తూ, మరో 11 మంది ఎంఎల్‌ఎలను సభ నుంచి సస్పెండ్ చేస్తూ శాసనసభ స్పీకర్ తీసుకున్న నిర్ణయం అప్రజాస్వామికమని, సంప్రదాయాలకు విరుద్ధంగా, నియంతృత్వంగా ఉందని విమర్శించారు. శాసనసభలో కాంగ్రెస్ సభ్యుల సస్పెన్షన్, ఇద్దరు సభ్యుల శాసనసభ సభ్యత్వం రద్దు చేయడం బ్లాక్ డే అని ఆయన పేర్కొన్నారు. స్పీకర్ నిర్ణయంపై నిపుణలతో చర్చించి న్యాయపరంగా పోరాటం చేస్తామని ప్రకటించారు. శాసనసభ నుంచి సస్పెండైన అనంతరం కాంగ్రెస్ సభ్యులతో కలిసి మంగళవారం మధ్యాహ్నం మీడియా పాయింట్ వద్ద జానారెడ్డి మాట్లాడారు. వారం రోజులుగా పార్లమెంట్‌లో టిఆర్ఎస్ ఎంపిలు ఆందోళన చేస్తున్నారని, ఇక్కడ మాత్రం టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిపక్షం గొంతు నొక్కుతుందని ఆయన విమర్శించారు. బడ్జెట్‌లో ఉండే లోపాలు, ప్రభుత్వ వైఫల్యాలు ఎత్తిచూపి నిలదీయకుండా ఉండేందుకే తమను సభ నుంచి సస్పెండ్ చేశారన్నారు. ప్రజలు, మేధావులు, అన్ని పార్టీల నేతలు దీనిని ముక్త కంఠంతో ప్రభుత్వ అప్రజాస్వామిక చర్యలను ఖండించాలని కోరారు. అసెంబ్లీలో ప్రజల వాణి వినిపించలేకపోతున్నామని, ప్రజల మధ్యలోకి వెళ్లి ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ శాసనసభలో టిఆర్ఎస్ ప్రభుత్వం కాంగ్రెస్ సభ్యుల పట్ల వ్యవహరించిన తీరును రాష్ట్రపతి దృష్టికి తీసుకెళ్తామ ని, రాజ్యాంగం, చట్టం ప్రకారం వ్యవహరిస్తామన్నారు. ప్రజలతో ఎన్నుకోబడిన ఎంఎల్‌ఎలను ప్రభుత్వం పోలీసులతో గెంటివేస్తున్నదని, ఇది తెలంగాణ సమాజాన్ని, ప్రజలను అవమానపర్చడమేనన్నారు. శాసనమండలి చైర్మన్ స్వామిగౌడ్‌పై అసలు దాడే జరగలేదని ఉత్తమ్ చెప్పారు. ఛైర్మన్‌తో సిఎం కెసిఆర్ నాటకం ఆడిస్తున్నారన్నారు. సిఎం చెబితేనే ఆసుపత్రిలో చేరానని స్వయంగా స్వామి గౌడ్ చెప్పారన్నారు. సభ్యులు నిబంధనలను ఉల్లంఘిస్తే అఖిలపక్ష సమావేశం నిర్వహించడంతో పాటు ఎథిక్స్ కమిటీకి నివేదించి కమిటీ నివేదిక ప్రకారం నిర్ణయం తీసుకోవడం ఆనవాయితీగా ఉందని, అలా కాకుండా సభ ప్రారంభమైన వెంటనే సస్పెండ్ చేయడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. గతంలో హరీశ్ రావు సభలో బెంచ్‌లపైకి సెక్యూరిటీ సిబ్బందిని దాటుకుని గవర్నర్‌పైకి దూసుకెళ్లారని, అప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం హుందాగా వ్యవహరించిందని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఇప్పుడు అదే హరీశ్‌రావు మంత్రిగా ప్రజాస్వామ్యయుతంగా నిరసన తెలిపిన తమను సస్పెండ్ చేయాలని తీర్మానాన్ని ప్రవేశపెట్టేందుకు సిగ్గు ఉండాలన్నారు. భట్టివిక్రమార్క మాట్లాడుతూ కాంగ్రెస్ ఎంఎల్‌ఎల సభ్యత్వం రద్దు, సస్పెన్షన్ విషయంలో స్పీకర్, టిఆర్ఎస్ ప్రభుత్వం సుప్రీంకోర్టు నిర్ధేశించిన సహజ న్యాయ సూత్రాలను కూడా పాటించకుండా సభ్యుల నుండి కనీసం అభిప్రాయం తీసుకోకుండా ఏకపక్షంగా వ్యవహరించిందని, ఇది ప్రజాస్వామ్యంపై జరిగిన అతి పెద్ద దాడి అన్నారు. జీవన్ రెడ్డి మాట్లాడుతూఇతర పార్టీల నుంచి ఎన్నికైన ఎంఎల్‌లను పార్టీ ఫిరాయించుకోవడం లేదా అనర్హులుగా ప్రకటించడం కెసిఆర్ మార్క్ రాజకీయంగా నడుపుతున్నారన్నారు.

సస్పెన్షన్లపై న్యాయ పోరాటం

గాంధీభవన్‌లో కాంగ్రెస్ నేతల సమాలోచనలు

మన తెలంగాణ/ హైదరాబాద్: ఇద్దరు కాంగ్రెస్ ఎంఎల్‌ఏల శాసనసభ సభ్యత్వం రద్దు, బడ్జెట్ సమావేశాలు పూర్తయ్యేంత వరకు కాంగ్రెస్ ఎంఎల్‌ఏలు, ఎంఎల్‌సిలపై సస్పెన్షన్ వేటు వేయడంపై న్యాయస్థానాన్ని ఆశ్రయించాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. శాసనసభ, శాసనమండలిలో మంగళవారం ఈ మేరకు తీర్మా నాలను ఆమోదించి కాంగ్రెస్ సభ్యులను బైటికి పంపిన వెంటనే వారంతా సిఎల్‌పి కార్యాలయంలో సమావేశమయ్యారు. సిఎల్‌పి నేత కె.జానారెడ్డి, మండలి పక్ష నాయకులు షబ్బీర్ అలీ, పిసిసి ఛీఫ్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లు భట్టి విక్రమార్కల ఆధ్వర్యంలో ఎంఎల్‌ఏలు, ఎంఎల్‌సిలతో తదుపరి కార్యాచరణపై సమాలోచనలు జరిపారు. ఈ సందర్భంగా న్యాయ పోరాటంపై న్యాయ నిపుణులను పిలిపించి సంప్రదింపులు జరిపారు. గతంలో ఇలాంటి సంఘటనలు ఎక్కడెక్కడ జరిగాయి, ఏమి చర్యలు తీసుకున్నారో, వాటిపై న్యాయస్థానాలు ఎలా స్పందించాయనే సమాచారాన్ని సేకరించారు. అనంతరం ఎంఎల్‌ఏల సభ్యత్వాల రద్దు, ఉభయ సభల నుండి సస్పెన్షన్‌లపై విడివిడిగా హైకోర్టులో రెండు పిటిషన్‌లు వేయాలని నిర్ణయించారు. 1977లో హర్ద్వారీ లాల్ కేసులో పంజాబ్, హర్యానా హైకోర్టు చట్ట సభ సభ్యుల సభ్యత్వాన్ని రద్దు చేసే అధికారం లేదని, 1986లో మధ్యప్రదేశ్ హైకోర్టు హక్కు ఉందని భిన్న తీర్పులు వచ్చినట్లు కాంగ్రెస్ నేత ఒకరు తెలిపారు. పరస్పర విరుద్ధమైన ఈ రెండు కేసులపై 2007లో సుప్రీం ధర్మాసనం చట్టసభ సభ్యుల సభ్యత్వాన్ని రద్దు చేసే అధికారం సభకు ఉన్నదని, అయితే అందుకు సహజ న్యాయ సూత్రాలు పాటించకపోతే న్యాయ సమీక్షకు వెళ్ళవచ్చని తీర్పు నిచ్చినట్లు వివరించారు. దాని ప్రకారం సభ్యత్వం రద్దుకు ముందు సదురు ఘటనను ఎథిక్స్ కమిటీకి పంపాలని, అలాగే దానిపై విచారణ చేయాలని, సభ్యునికి తన వాదన వినిపించే అవకాశం కల్పించాక నిర్ణయం తీసుకోవాలని సూచించినట్లు తెలిపారు.



గాంధీభవన్‌లో ప్రజాస్వామ్య పరిరక్షణ దీక్ష

మన తెలంగాణ/ హైదరాబాద్ : గవర్నర్ ప్రసంగానికి నిరసనలు తెలిపే సమయంలో ఎన్ని రకాలుగా ఆలోచించినా మండలి చైర్మన్ స్వామిగౌడ్‌కి దెబ్బ తగిలే అవకాశం లేదని, ఒకవేళ తగిలిందనుకుంటే దానికి సంబంధించిన వీడియో పుటేజీని విడుదల చేయాలని టిపిసిసి అధ్యక్షులు ఎన్.ఉత్తమ్ కుమార్‌రెడ్డి డిమాండ్ చేశారు. అలా చూపించకపోతే స్వామిగౌడ్‌పై దాడి జరిగిందని చెప్పడం పూర్తిగా నాటకమని ఆయన అన్నారు. కాంగ్రెస్ సభ్యులపై ఉభయ సభల్లో చర్యల కు నిరసనగా శాసనసభ సభ్యత్వం రద్దయిన కోమటి రెడ్డి వెంకట్‌రెడ్డి, ఎస్.ఎ.సంపత్‌కుమార్‌లు "ప్రజాస్వా మ్య పరిరక్షణ దీక్ష" పేరుతో గాంధీభవన్‌లో మంగళవారం సాయంత్రం 5 గంటల నుండి 48 గంటల దీక్షను ప్రారంభించారు. వీరికి సంఘీభావంగా బుధవారం ఉదయం పది గంటల నుండి కాంగ్రెస్ ఎంఎల్‌ఏలు, ఎంఎల్‌సిలు దీక్షలో కూర్చుంటారు. ప్రజాస్వామ్య పరిరక్షణ దీక్ష ప్రారంభ కార్యక్రమంలో ఉత్తమ్‌తో పాటు శాసనసభ ప్రతిపక్ష నాయకులు జానారెడ్డి, మండలి విపక్ష నేత షబ్బీర్ అలీ, టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లు భట్టి విక్రమార్క, ఎంఎల్‌ఏలు జీవన్ రెడ్డి, చిన్నారెడ్డి, డి.కె .అరుణ, రామ్మోహన్‌రెడ్డి, పద్మావతి, రేవంత్‌రెడ్డి, వంశీచంద్ రెడ్డి, ఎంఎల్‌సిలు ఆకుల లలిత, దామోదర్‌రెడ్డి, సీనియర్ నేతలు వి.హనుమంతరావు, దానం నాగేందర్, మర్రి శశిధర్ రెడ్డి, గూడురు నారాయణరెడ్డి, అంజన్ కుమార్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వానికి ఇదే చివరి బడ్జెట్ కావడంతో ప్రజా సమస్యలపై క్కడ నిలదీస్తామోననే భయంతోనే చర్యలకు దిగారన్నారు. దేశ చరిత్రలో మొత్తం ప్రధాన ప్రతిపక్షాన్ని పార్లమెంటు లేదా శాసనసభ నుండి బడ్జెట్ సమావేశాలు ముగిసేంత వరకు వెలివేయడం ఇదే తొలి సారి అన్నారు. మల్లుభట్టి విక్రమార్క మాట్లాడుతూ గవర్నర్ ప్రసంగంలో ప్రజా సమస్యలు లేనందున నిరసన తెలిపే ప్రయత్నం చేశామన్నారు. సభలో తమకు నిరసన వ్యక్తం చేయడం తప్ప దాడి చేసే ఉద్దేశమేదీ లేదన్నారు. జానారెడ్డి మాట్లాడుతూ ప్రజాభిప్రాయాన్ని మన్నించి ప్రజాస్వామ్య స్ఫూర్తితో తెలంగాణలో పాలన సాగుతుందని అనుకున్నామన్నారు. అయితే టిఆర్‌టస్ ప్రజలకు తప్పుడు హామీలు ఇచ్చి భ్రమలు కల్పించి అధికారంలోకి వచ్చిందన్నారు. షబ్బీర్ అలీ మాట్లాడుతూ మోజారిటీ ఉందని ఎంఎల్‌ఏల సభ్యత్వరం రద్దు చేస్తే, రేపు రాజ్యసభకు ఇద్దరు , ముగ్గురు ఓట్లు తక్కువయ్యాయని, సభ్యత్వాలు రద్దు చేస్తారా? అని ప్రశ్నించారు. కోమటిరెడ్డి, సంపత్‌లు మాట్లాడుతూ అసెంబ్లీలో ప్రజా సమస్యలపై పోరాడేందుకే ప్రజలు తమను గెలిపించారన్నారు. తమ సభ్యత్వం రద్దయినా నాలుగు కోట్ల మంది మద్దతు ఉందన్నారు.

డ్రగ్స్ కేసులో 3 చార్జిషీట్లు

(మొదటిపేజీ తరువాయి)

ప్రముఖులను ఈ కేసులో సాక్షలుగా చేర్చారా లేక నిందితులుగా చేర్చారా అనే అంశం చార్జిషీట్ వెలుగులోకి వస్తే తేలిపోతుంది. చార్జిషీట్ కాపీలు ఇంకా బయటికి రాకపోవడంతో సినీ పరిశ్రమలో పలువురు గుబులు చెందుతున్నారు. ఛార్జిషీట్‌లను దాఖలు చేసిన విషయం కూడా బైటకు పొక్కకుండా జాగ్రత్త తీసుకున్నప్పటికీ ఏసిబికి చెందిన ఒక పోలీసు ఉన్నతాధికారి మూడు ఛార్జిషీట్లను దాఖలు చేసినట్లు ధృవీకరించారు. డ్రగ్స్ కేసులో సినీ ప్రముఖులు రవితేజ, పూరీ జగన్నాథ్, సుబ్బరాజు, ముమైత్‌ఖాన్, నందు, తరుణ్, నవదీప్, చార్మీ, అఖిల్ చౌదరి, శ్యాం కే నాయుడు, తనీష్‌తో పాటు పలువురు విచారణను ఎదుర్కొన్నారు. వీరి పేర్లు చార్జిషీట్లో నిందితులుగా చేర్చారా లేదా అనే విషయం తెలియరాలేదు. పేర్లను వెల్లడించడానికి ఆ అధికారి నిరాకరించారు. డ్రగ్స్ సరఫరాదారులు, వాడకందారులు అనే విషయాన్ని సిట్ అధికారులు చార్జిషీట్లో స్పష్టంగా పేర్కొన్నట్లు తెలిసింది. ఇప్పటికే 11 కేసుల్లో 22 మందిని 'సిట్' అరెస్టు చేసిన విషయం తెలిసిందే. డ్రగ్స్ కేసులో విచారణ ఎదుర్కొన్న సినీ ప్రముఖుల ఫోన్ నుంచి ప్రధాన నిందితుడు కెల్విన్‌కు 40 ఎస్ఎమ్ఎస్‌లు వెళ్లాయని, అందులో ఒక్క ఎస్ఎమ్ఎస్‌లో మాత్రమే ఎల్‌ఎస్‌డి అనే పదం ఉందని, మిగతా వాటిలో బ్లాటింగ్, మెటీరియల్ అనే పదాలను వాడినట్లు సిట్ అధికారులు తేల్చారు. చార్జిషీట్లు దాఖలు కావడంతో సంచలనం రేపిన డ్రగ్స్ కేసులో సిట్ విచారణ దాదాపుగా ముగిసినట్లే భావించవచ్చు.

సిట్‌కు అందిన ఫోరెన్సిక్ నివేదిక...

సినీ ప్రముఖుల విచారణ సందర్భంగా వారు డ్రగ్స్ ఉపయోగించారా లేదా అనేది రూఢీ చేసుకునేందుకు అధికారులు వారి వెంట్రుకలు, రక్తం, వేలిగోర్లను ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌కు పరీక్షల నిమిత్తం పంపించారు. ఇందులో నలుగురికి చెందిన ఫోరెన్సిక్ నివేదికలు సిట్ అధికారులకు అందాయి. సినీ ప్రముఖులు డ్రగ్స్ వాడినట్లు ఇందులో ఒకవేళ తేలినట్లు ఉన్నా వారు ఎక్కడ డ్రగ్స్ తీసుకున్నారో చెప్పడం కష్టమని, ఫలానా చోట, ఫలానా దేశంలో డ్రగ్స్ తీసుకున్నాడని నిరూపించటం సాధ్యం కాదని న్యాయ నిపుణులు చెబుతున్నారు. కొన్ని దేశాల్లో సందర్భం, అవసరాన్ని బట్టి డ్రగ్స్ వాడకానికి చట్టబద్ధత ఉందని, ఆ దేశాల్లో డ్రగ్స్ తీసుకుని ఉంటే పరిస్థితి ఏమిటన్న అంశాన్ని కోర్టు పరిగణలోకి తీసుకునే అవకాశముందని పేర్కొంటున్నారు.

13,329 మందిపై అనర్హత

లెక్కలు చెప్పలేదని 'స్థానిక' ప్రతినిధులపై వేటు

మన తెలంగాణ/ హైదరాబాద్ : స్థానిక సంస్థల్లో పోటీ చేసే నేతలకు ఊహించని ఎదురుదెబ్బ తగిలింది. గత ఎన్నికల్లో పోటీ చేసి లెక్కలు చెప్పని 13,329 మంది సర్పంచ్‌లు, వార్డుసభ్యులపై వేటు వేసింది. మూడేళ్ల పాటు ఎన్నికల్లో పోటీ చేయడానికి వీలు లేకుండా అనర్హత వేటు వేసింది. ఎన్నికలు ముగిసిన 40రోజుల్లో అభ్యర్థులు వారు పెట్టిన ఖర్చు వివరాలను సమర్పించాలనే నిబంధన ఉన్నప్పటికీ దాన్ని పాటించనందుకు ఎన్నికల సంఘం ఈ నిర్ణయం తీసుకుంది. ఇది పాత నిబంధనే అయినా ఇంతకాలం ఎన్నికల సంఘం చూసిచూడనట్లుగా వ్యవహరించింది. ఇక నుంచి నిబంధనలతో పాటు డిక్లరేషన్, స్వంత పూచికత్తు, నేరచరిత్ర వివరాలు, ఆస్తులు ఇలా అన్నింటినీ కచ్చితంగా అమలు చేయాలని నిర్ణయించింది. లెక్కలు సమర్పించని 6,127 మందిపై అనర్హత వేటు తప్పదని జనవరిలోనే సంకేతాలు జారీచేసింది. ఎన్నికల సంఘం ఇలా ప్రకటించడం సర్వసాధారణమేనని స్థానిక నేతలు పెద్దగా పట్టించుకోలేదు. ఒక్కసారిగా కొరడా ఝుళిపించడంతో రాబోయే పంచాయతి ఎన్నికల కోసం ఆశగా ఎదురుచూస్తున్న లోకల్ లీడర్లు దిగ్భ్రాంతికి గురయ్యారు. ప్రస్తుతం జయశంకర్ భూపాలపల్లి, జగిత్యాల, సిద్ధిపేట, వరంగల్ అర్బన్, పెద్దపల్లి, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లాలకు చెందినవారిపైనే వేటు వేసింది. ఇందులో తొమ్మిది మంది సర్పంచ్‌లుకాగా, 1300 మంది వార్డు సభ్యులు. అత్యధికంగా కరీంనగర్ జిల్లాలో 3,126 మందిపై అనర్హత వేటు పడగా అత్యల్పంగా జయశంకర్‌భూపాలపల్లి జిల్లాలో 278 మందిపై వేటు పడింది.

వాసవి ఇంజనీరింగ్ కళాశాలలో

15న 'ఆకుమెన్' సాంకేతిక సదస్సు

మనతెలంగాణ/హైదరాబాద్ : వాసవి ఇంజనీరింగ్ కళాశాలలో ఈ నెల 15న 'ఆకుమెన్' పేరుతో సాంకేతిక సదస్సు జరుగనుంది. హైదరాబాద్‌లో మొదటిసారి ఇబ్రహీంబాగ్‌లో జరుగనున్న ఈ టెక్నికల్ సింపోజియంకు దేశవ్యాప్తంగా వివిధ యూనివర్సిటీలు, ఐఐటి, ఎన్‌టిల విద్యార్థులు, ప్రొఫెసర్లు, స్కాలర్లు హాజరుకానున్నారు. ఇప్పటికే పలు ప్రతిష్టాత్మక విద్యాసంస్థల నుంచి సుమారు 180 పరిశోధన పత్రాలు అందాయి. ఈ సింపోజియంలో విద్యార్థులు అడిగే పలు సాంకేతిక ప్రశ్నలకు రోబో తన కృత్రిమ మేధస్సుతో సమాధానాలు చెప్పనుంది. 'ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్'ను ఈ సంవత్సరపు ఇతివృత్తంగా ఎంచుకున్నట్లు సింపోజియం నిర్వాహకులు పేర్కొన్నారు. 'వీనస్' అంటే 'వాసవి ఎనిగ్మాటిక్ నాసెంట్ యూనిక్ సిస్టమ్' అనే అర్థంలో ఈ సంవత్సరపు 'ఆకుమెన్' సాంకేతిక ఉత్సవాన్ని నిర్వహించేలా కార్యక్రమాలను రూపొందించారు. ఈ సింపోజియంలో సాఫ్ట్‌వేర్‌కు సంబంధించిన కోడర్స్, డీ కోడర్స్ నిపుణులు పాల్గొంటారు.

చూస్తూ ఊరుకోవాలా?

(మొదటిపేజీ తరువాయి)

కొనసాగిస్తున్న అరాచకానికి పరాకాష్ఠ అని, అరాచకం చేస్తామంటే భరించే ప్రశ్నే ఉత్పన్నం కాదని స్పష్టం చేశారు.తాము తీసుకున్న నిర్ణయాలు తప్పే అయితే ప్రజలే అంతిమ న్యాయనిర్ణేతలని సిఎం కెసిఆర్ అన్నారు. ప్రజలే తమ తీర్పు వెల్లడిస్తారన్నారు. కాంగ్రెస్ సభ్యులపై చర్య తీసుకున్న అనంతరం ఆయన శాసనసభలో ప్రసంగించారు. ఇలాంటి పరిస్థితులు మన శాసనసభలో వస్తాయని ఊహించలేదని, ఇది బాధాకరం, దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. నిర్ణయం కఠినమైనదైనా తప్పదని చెప్పారు. తాము కొడతామనుకున్నది గవర్నర్‌ను అని, అది తప్పి మండలి చైర్మన్ స్వామిగౌడ్‌కు తగిలిందని టివిలో కాంగ్రెస్ సభ్యులు అనడాన్ని ప్రపంచమంతా చూసిందని, ఇంత దారుణమైన , అసహన వైఖరి ఎందుకని ప్రశ్నించారు. నాలుగేళ్ళ నుండి శాంతి భద్రతలు రాష్ట్రంలో బ్రహ్మాండంగా ఉన్నాయని, ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు జరగడం లేదని, దీనిని చూసి ఓర్వలేక మేము అరాచకలు సృష్టిస్తామంటే ఊరుకోబోమన్నారు. రాజకీయ నాయకుల ముసుగులో ఇష్టమొచ్చిన అరాచకం చేస్తామంటే సహించబోమని, మైకులు విసిరికొట్టి, మార్షల్స్ అడ్డం ఉంటే బల్ల ఎక్కి కొట్టి నగ్నంగా బైట పడి నాటకమాడుతున్నారని, పైగా చైర్మన్‌ను పట్టుకొని నాటకమాడుతున్నారనడం అవమానకరమన్నారు. కాంగ్రెస్ నేతలు ప్రవర్తించిన తీరు సిగ్గుచేటన్నారు. గొడవ చేయాలనే ఉద్దేశం, రభస చేయాలని కాంగ్రెస్ ముందే నిర్ణయం తీసుకున్నట్లు తమకు ముందే సమాచారం ఉన్నదని తెలిపారు. 2014 తర్వాత ఏ ఎన్నికలు జరిగినా ఏ ఒక్క ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ గెలువలేదని, కనీసం డిపాజిట్లు కూడా రాలేవన్నారు. అచ్చంపేట మున్సిపాలిటీలో అందరూ కలిసినా ఒక్కసీటు కూడా దక్కలేదన్నారు. అందుకు తమపై కక్ష, ఇర్ష్యను పెంచుకున్నారన్నారు. నాలుగు సంవత్సరాలుగా ప్రజలు బ్రహ్మాండగా ఉన్నారని, ఎంతో సంతోషంగా ఉన్నారని, దీనిని ఓర్వలేకనే కాంగ్రెస్ ఇలా ప్రవర్తిస్తున్నారని చెప్పారు. ఇలాంటి అరాచక శక్తుల పీచమణచివేస్తామని, ఎవరినీ ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు. గత సమావేశాల్లో విపక్షాలు ఎన్ని రోజులు కోరితే అన్ని రోజులు సభ నిర్వహించామని ఈ సారి కూడా అదే విధంగా నిర్వహిస్తామని చెప్పినా తొలిరోజే వారు ఆందోళన చేపట్టడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. బిఎసి సమావేశంలో అన్నింటికీ అంగీకరించి, సభలోకి రాగానే ఆందోళన చేయడాన్ని ఏ రకంగా అర్థం చేసుకోవాలని ప్రశ్నించారు. సభలో ఇష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తే చూస్తూ ఊరుకోవాలా ..? అని అన్నారు. సభ హుందాతనంగా నడిపించడంలో తాము కఠినంగానే ఉంటామని, సభలోపల, బయట ఇలాంటి చర్యలను సహించబోమన్నారు.

తనకు ఏదో విష జబ్బు ఉన్నదని, త్వరలోనే అమెరికా పోతాడని, నాలుగేళ్లుగా విషపూరిత ప్రచారం చేశారని సిఎం కెసిఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నేతలు ఇలాంటి చీఫ్ పాలిటిక్స్ చేశారన్నారు. కాంగ్రెస్ అరాచకాలు పరాకాష్ఠకు చేరాయన్నారు. అధికారంలోనికి వచ్చి ఐదు రోజులకు తాను ఢిల్లీ వెళ్లానని, అప్పటి నుంచే కాంగ్రెస్ నేతలు ఇష్టమొచ్చినట్లు వ్యవహారించారని, తమ పార్టీ జెండా దిమ్మెలను కూల్చివేశారని, రాష్ట్రం ఏర్పడిన తర్వాత కెసిఆర్ ఇంటి ముందు కుక్క కూడా రాదన్నారని, ప్రభుత్వం కూలిపోతుందని ఇలా అనేకరకాలుగా ప్రచారం చేశారన్నారు.

9 మంది జవాన్లు బలి

(మొదటిపేజీ తరువాయి)

కొద్దిసేపటి వరకు రెండువైపుల నుంచి కాల్పులు కొనసాగాయని పేర్కొన్నారు. మృతుల్లో సిఆర్‌పిఎఫ్ కానిస్టేబుళ్లు అజయ్ కెఆర్ యాదవ్, మనోరాజన్ లంక, జితేంద్ర సింగ్, శోభిత్ శర్మ, మనోజ్ సింగ్,దర్మేంద్రసింగ్, చంద్రా, హెడ్‌కానిస్టేబుల్ లక్ష్మ ణ్ ఉన్నట్లు తెలిపారు. వీరి మృతదేహాలను హెలికాప్టర్ ద్వారా భద్రాచలం ఆసుపత్రికి తరలించారు. గాయాలపాలైన జవాన్లను రాయ్‌పూర్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ దాడిలో వంద మంది మావోయిస్టులు పాల్గొనట్టు తెలుస్తుంది. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశాలు కూడా ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. ఉదయం ఎనిమిది గంటల సమయంలో కూంబింగ్ నిర్వహిస్తున్న 208 బెటాలియన్‌కు చెందిన కోబ్రా బలగాలు ప్రయాణిస్తున్న వాహనాన్ని మందుపాతరతో పేల్చారని, ఆ తర్వాత కాల్పులు జరిపి అడవుల్లోకి పారిపోయారని, మధ్యాహ్నం పన్నెండు గంటల సమయంలో కిస్టారం, పాలోడి గ్రామాల మధ్య 212 బెటాలియన్‌కు చెందిన కోబ్రా బలగాలపై మావోయిస్టులు కాల్పులు జరిపారని పేర్కొన్నారు. ఈ నెల 2న తెల్లవారు జామున తెలంగాణ ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో అటవీ ప్రాంతమైన పూజారకాంకేర్ జిల్లా సమీపంలోని ఊసురు పోలీసు స్టేషన్‌కు 25 కి.మీ దూరంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 10 మంది మావోయిస్టులు, గ్రేహౌండ్స్ కానిస్టేబుల్ మృతి చెందిన తర్వాత ఇప్పుడు మందుపార పేల్చి కోబ్రా బలగాలపై ప్రతిఘటనకు పాల్పడడం గమనార్హం.





ఘనంగా ఎంపి కవిత జన్మదిన వేడుకలు

మన తెలంగాణ/ఇందూరు: తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం అనేక ఉద్యమాలు నడిపించడంలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారిణి ఎంపి కవిత జన్మదినోత్సవాన్ని టిఆర్‌ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. నిజామాబాద్ రైల్వేస్టేషన్ ప్రాంగణంలో అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్‌గుప్త ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ముందుగా నగర మేయర్ ఆకుల సుజాత, ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఈగ గంగారెడ్డితో కలిసి కేక్ కట్ చేసి ఉద్యమనేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మహిళా కార్పొరేటర్లు, మహిళా విభాగం కార్యకర్తలు బతుకమ్మ ఆడారు. ఎంపి కవిత భావిజీవితం బాగుండాలని ఆశిస్తూ సర్వమత ప్రార్థనలు నిర్వహించారు. ఆ తరువాత పేద ప్రజలకు అన్నదానం చేసి తమ నేతకు కృతజ్ఞతాభివందనాలు తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ సుజాత, ఈగ గంగారెడ్డి మాట్లాడుతూ అప్పుడు తెలంగాణ రాష్ట్ర సాధనకై కృషి చేసి, ఇప్పుడు బంగారు తెలంగాణ కోసం పాటుపడుతున్నారని అన్నారు. నిజామాబాద్ నియోజికవర్గ అభివృద్ధి కొరకు అహర్నిశలు కృషి చేస్తుందని, పెద్దపల్లి, నిజామాబాద్ రైల్వే పనులు చేయించిన ఘనత ఎంపికి దక్కిందని కొనియాడారు. బతుకమ్మను ప్రపంచ వ్యాప్తం చేయడంలో కవిత ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. ఎంపి నేతృత్వంలో జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి దిశలో ముందుకుసాగుతుందని సంతోషం వ్యక్తం చేశారు.

పెట్రోల్ బంక్ సీజ్



మన తెలంగాణ/కామారెడ్డి: జిల్లా కేంద్రంలోని నిజాంసాగర్ రోడ్‌లో గల హెచ్‌పి పెట్రోల్ బంక్‌లో పట్టణానికి చెందిన యువకులు పెట్రోల్ పోయించుకోగా కొలతలో తక్కువ రావడంతో సివిల్ సప్లై, తూనికలు, కొలతల శాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఇన్‌స్పెక్టర్ భూలక్ష్మి , సివిల్ సప్లై అధికారి రమేష్, హెచ్‌పి పెట్రోల్ బంక్‌ను తనిఖీ చేసి పెట్రోల్ కొలతల్లో తేడా లున్నాయని బంక్‌ను సీజ్ చేశారు. ఈ మేరకు యజమానిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

దొంగల ముఠాకు అరదండాలు

32 సెల్‌ఫోన్లు, మూడు కార్ల స్వాధీనం



మన తెలంగాణ/సిద్దిపేట ప్రతినిధి : బస్టాండ్లలో రద్దీ సమయంలో బస్సులు ఎక్కుతుండగా ప్రయాణికుల నుంచి డబ్బులను, విలువైన సొత్తును చోరీ చేస్తున్న తొమ్మిది మంది సభ్యులు గల ముఠాను మంగళవారం సిద్దిపేట జిల్లా చేర్యాలలో పట్టుకున్నట్టు సిపి వి.శివకుమార్ తెలిపారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తొమ్మిది మంది పాత నేరస్తులు ఒక ముఠాగా ఏర్పడి సిద్దిపేట, కొమురవెల్లి, చేర్యాల, ధర్మపురి, జగిత్యాల, గౌరారంలలో గత రెండు సంవత్సరాలుగా చోరీలకు పాల్పడుతున్నట్టు తెలిపారు. వీరి వద్ద నుంచి 33 వేల రూపాయల నగదుతోపాటు ఆరు తులాల బంగారం, మూడు కార్లు, 32 సెల్ ఫోన్లతో పాటు పాత ఇండియన్ కరెన్సీ, 13 దేశాలకు చెందిన విదేశీ కరెన్సీని స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. బస్టాండ్లతో చోరీలకు పాల్పడుతూ జల్సాగా జీవితాన్ని గడపటానికి వీరు అలవాటుపడ్డారని తెలిపారు. ఖరీదైన కార్లను కిరాయికి తీసుకుని తిరుగుతూ దొంగతనాలు చేస్తున్నారని వివరించారు. దొంగల ముఠా లో నిజామాబాద్‌కు నగేష్, రేణుక, రాజేష్, పద్మ, రాజేష్, కొత్తగూడెంకు చెందిన నితిన్, తాండూరుకు చెందిన బస్వరాజు, కామారెడ్డికి చెందిన హతాఫ్, సికింద్రాబాద్‌కు చెందిన కుడి రాజేష్ లున్నారని తెలిపారు. వీరిలో హతాఫ్‌పై ఒక కేసు, ఇంద్రగల రాజేష్‌పై తొమ్మిది కేసులు, నగేష్‌పై 4 కేసులు, రాజేష్‌పై 4 కేసులున్నాయని తెలిపారు. అంబాల నితీష్ జగిత్యాల జిల్లా ధర్మపురిలో కానిస్టేబుల్‌ను కొట్టి పోలీసు కస్టడీ నుంచి పారిపోయిన కేసులో నిందితుడని వివరించారు. వీరిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపుతున్నట్టు తెలిపారు. పట్టుకున్న పోలీసులకు నగదు పురస్కారంతో పాటు, శాఖాపరంగా రివార్డును కూడా అందజేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ డిసిపి జి.నరసింహారెడ్డి, ఎసిపి మహేందర్, చేర్యాల సిఐ రఘు, ఎస్సై లక్ష్మణ్‌రావు పాల్గొన్నారు.

ఈశాన్యంలో బిజెపిది చారిత్రక విజయం

జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధర్‌రావు

మన తెలంగాణ / కరీంనగర్ టౌన్ : ఈశాన్యరాష్ట్రాలలో బిజెపి చారిత్రాత్మకమైన విజయం సాధించిందని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధర్‌రావు అన్నారు. మంగళవారం కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో ఎప్పుడు ఎక్కడ ఎన్నికలు జరిగినా ధీటైనా ఫలితాలు వస్తున్నాయని అన్నారు. త్రిపురలో కూడా సిపిఎంకు రాజకీయ ప్రత్యాయంగా బిజెపి నిలిచి అధికారం చేజిక్కించుకుందన్నారు. బిజెపికి కాంగ్రెస్ ప్రత్యమ్నయం కాదని అన్నారు. ఇందుకు నిదర్శనం ఈశన్యరాష్ట్రాల ఫలితాలే అన్నారు. నార్త్‌లో కూడా కాంగ్రెస్ పార్టీని రిజెక్ట్ చేసి బిజెపికే ఓటు వేశారని అన్నారు. ప్రతి రాష్ట్రంలో బిజెపి గెలుచుకుంటు పోతుందని మే లో జరిగే కర్నాటకలో కూడా బిజెపిదే అధికారం అన్నారు. దక్షిణాదిలో కూడా బిజెపి గెలుపుకు ద్వారాలు తెరుచుకుంటున్నాయని తెలిపారు. కర్ణాటకలో కాంగ్రెస్ అంటే ప్రజలకు విరక్తి ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో టిఆర్‌ఎస్‌కు వాగ్దానాలే తప్ప ఆచరణ లేదన్నారు. టిఆర్‌ఎస్ పార్టీ కేంద్రానికి సహకరించడం లేదని ఆరోపించారు. అసభ్యపదజాలంతో తిట్లతో తెలంగాణ సంస్కృతిని అవమానపరుస్తున్నారని అన్నారు. థర్డ్ ఫ్రంట్ ఒక పగటి కల అని అన్నారు. ఫ్రంట్‌కు నాయకుడు లేరని ఎద్దేవా చేశారు. దేశంలో బిజెపి సుపరిపాలన అందిస్తుందని అన్నారు. జరుగుతున్న అన్ని రాష్ట్రాలలో కూడా ప్రజలు బిజెపికే పట్టం కడుతున్నారని అన్నారు. ఈ సమావేశంలో జాతీయ నాయకులు సుగుణాకర్‌రావు, జిల్లా అధ్యక్షులు కొత్త శ్రీనివాస్ రెడ్డి, మహిళ విభాగం జిల్లా అధ్యక్షురాలు రాపర్తి విజయ, సుజాత రెడ్డి, స్వప్న, అనిత పాల్గొన్నారు.

రిమ్స్‌లో వైద్యం అందక మహిళ మృతి



మన తెలంగాణ/ఆదిలాబాద్ టౌన్ : ఆదిలాబాద్ బాద్ జిల్లా ఉట్నూర్‌కు చెందిన అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు చంద్రకళ (42) రిమ్స్ ఆసుపత్రిలో సరైన వైద్యం అందక మంగళవారం మృతి చెందారు. వైద్యుల నిర్లక్ష్యంతోనే మరణించిందని మృతురాలి కొడుకు వసంత్, బంధువులు ఆందోళనకు దిగారు. ఓ సమయంలో సిబ్బందిపై దాడికి యత్నించారు. విధుల్లో ఉన్న వైద్యులు, సిబ్బంది సైతం మృతురాలి బంధువులు ఆసుపత్రిలో ఉన్నంత వరకు తాము కూడా వేరే వారికి చికిత్సలు చేయబోమని స్పష్టం చేశారు. మధ్యాహ్నం డ్యూటి వైద్యులు, సిబ్బంది రావడంతో వారు అక్కడి నుంచి వెళ్లిపోయారు. విషయం తెలుసుకున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లేష్ సంఘటన స్థలానికి చేరుకొని న్యాయం చేయాలని కోరుతూ బాధితులకు అండగా నిలిచారు. బాధ్యులపై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హామీ ఇవ్వడంతో ఆందోళన సద్దుమణిగింది.

పార్లమెంటు వద్ద టిఆర్‌ఎస్ ఎంపిల ఆందోళన

- రిజర్వేషన్లపై కేంద్రం తీరు సరికాదని నినాదాలు
- జనాభా మేరకు రిజర్వేషన్లు పెంచుకునే హక్కు రాష్ట్రాలకు ఇవ్వాలని డిమాండ్



పార్లమెంటు వెలుపల మంగళవారం నాడు ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేస్తున్న టిఆర్‌ఎస్ ఎంపిలు

మన తెలంగాణ/న్యూఢిల్లీ : తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో ఆమోదించిన రిజర్వేషన్ల పెంపు బిల్లును పార్లమెంటులో కూడా ఆమోదించి రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చాల్సిందేనని టిఆర్‌ఎస్ ఎంపిలు డిమాండ్ చేశారు. మంగళవారం ఏడవరోజు కూడా ఆ పార్టీ ఎంపిలు పార్లమెంట్ లోపల, బయట ఈ విషయంపై ఆందోళన నిర్వహించారు. పార్లమెంట్ ప్రధాన ద్వారం ఎదురుగా ఉన్న గాంధీ విగ్రహం దగ్గర ప్లకార్డులతో నినాదాలు చేశారు. తమ న్యాయబద్ధమైన డిమాండ్ పై కేంద్రం ఎందుకు తాత్సారం చేస్తుందో అర్థం కావడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా లోక్ సభలో టిఆర్‌ఎస్ పక్షనేత జితేందర్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఒకే నీతి ఉండాలనేదే తమ పార్టీ కోరిక అన్నారు. జనాభా ప్రకారం రిజర్వేషన్లు పెంచుకునే హక్కు రాష్ట్రాలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మరో ఎంపి సీతారాం నాయక్ మాట్లాడుతూ జనాభా ప్రకారం రిజర్వేషన్లు ఇచ్చి వారి అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేయకపోతే, జాతులు అంతరించి పోయే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈశాన్య రాష్ట్రాల మాదిరిగా, తెలంగాణాలోనూ రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్ల పై కేంద్రం తీరు సరికాదని ఆయన ఆరోపించారు. ఎంపి బాల్కసుమన్ మాట్లాడుతూ... రాష్ట్రంలో ప్రజలకిచ్చిన హామీ మేరకు, కెసిఆర్ అసెంబ్లీలో చేసిన రిజర్వేషన్ల పెంపు బిల్లును కేంద్రం విస్మరించడం సరికాదన్నారు. వరంగల్ ఎంపి దయాకర్ మాట్లాడుతూ విభజన అనంతరం రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీల జనాభా శాతం పెరిగిందని, దానికి అనుగుణంగా వారికి రిజర్వేషన్ల శాతాన్ని పెంచకపోతే నష్టపోతారని అన్నారు. రాజ్యసభ ఎంపి డిఎస్ మాట్లాడుతూ ఇప్పటికే బిజెపి మైనార్టీలకు వ్యతిరేకమైందని, ఇప్పుడు ఎస్సీ, ఎస్టీల గురించి కూడా పట్టించుకోరా అని ప్రశ్నించారు. రిజర్వేషన్ల పెంపు కోసం, న్యాయమైన డిమాండ్ కోసం తాము పోరాటం చేస్తామని అన్నారు.

అలాగైతే మళ్లీ అల్లర్లు జరుగుతాయేమో?

రిజర్వేషన్ల విషయంలో గతంలో జరిగిన అల్లర్లు మరోసారి జరుగుతాయేమో అని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ టిఆర్‌ఎస్ ఎంపిలతో లోక్ సభ వాయిదా పడిన సందర్భంగా వ్యాఖ్యానించినట్లు సమాచారం. నాడు వీపిసింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు మండల్ కమిషన్ సిఫార్సులు వచ్చిన సమయంలో దేశవ్యాప్తంగా ఆందోళనలు జరిగిన విషయాన్ని టిఆర్‌ఎస్ ఎంపిలతో ప్రస్తావించినట్లు సమాచారం. రిజర్వేషన్ల అంశం టిఆర్‌ఎస్ పార్టీకి రాజకీయంగా ఉపయోగపడుతుంది, కాని దీనివల్ల ఆ వర్గాలకు ఎటువంటి లాభం ఉండదని కేంద్ర మంత్రి వ్యాఖ్యానించినట్లు సమాచారం. మంగళవారం లోక్ సభ వాయిదా పడిన సమయంలో టిఆర్‌ఎస్ ఎంపిలు జితేందర్ రెడ్డి, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, సీతారాంనాయక్‌లు కేంద్రమంత్రులు నితిన్ గడ్కరీ, అనంతకుమార్‌లతో కొద్దిసేపు మాట్లాడారు. అనంతకుమార్ మహారాష్ట్రలో రిజర్వేషన్లు పెంచిన విషయాన్ని, సుప్రీంకోర్టు కొట్టివేసిన విషయాన్ని ప్రస్తావించారు.ప్రస్తుతానికి రాష్ట్రప్రభుత్వం పంపిన బిల్లును ఆమోదించి, రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూలులో పెట్టాలని, ఒకవేళ సుప్రీంకోర్టు జోక్యం చేసుకుంటే అప్పుడు చూద్దామని వారు మంత్రులతో అన్నట్లు తెలుస్తోంది.

దేశానికి దిక్సూచిగా..

- రైతు సమన్వయ సమితి పని చేస్తుంది
- అధ్యక్షుడు గుత్తా



మన తెలంగాణ/యాదాద్రి : దేశంలోనే తొలిసారిగా సమస్యల పరిష్కారానికి రైతులను సంఘటితం చేసే రైతే రాజుగా సంకల్పంతో ముఖ్యమంత్రి కెసిఆర్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రం రైతు సమన్వయ సమితి ఏర్పాటు చేయడం జరిగిందని నూతన రైతు సమన్వయ సమితి రాష్ట్ర అధ్యక్షులు, నల్గొండ పార్లమెంటు సభ్యుడు గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. రైతు సమన్వయ సమితి తొలి అధ్యక్షుడిగా భాద్యతలు స్వీకరించిన ఆయన కుటుంబ సభ్యులతో కలిసి మంగళవారం యాదాద్రిలక్ష్మి నరసింహుని దర్శించుకున్న సందర్భంగా కొండపైన గల హరిత అథితి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారించడం కోసం గ్రామ, మండల, జిల్లాస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు 1 లక్ష 61 వేలు సభ్యులతో రాష్ట్రంలో రైతు సమన్వయ సమితి ఏర్పటు చేయడం జరిగిందని రైతు పంటను పండించే స్థాయి నుండి పంటను అమ్మే వరకు రైతులను సమన్వయ పరుస్తూ నష్టాలు, కష్టాలు కలుగకుండా అధికారులతో సమన్వయం చేస్తు రైతు సంక్షేమానికి కృషి చేసే దిశగా రైతు సమన్వయ సమితి ఏర్పడిన లక్ష్యమని తెలిపారు. దేశంలోనే తెలంగాణలో రైతు సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన రైతు సమన్వయ సమితి దేశానికి దిక్సూచిగా నిలబడుతుందని అన్నారు. రాష్ట్రంలో 72 వేల రైతులకు సంవత్సరానికి ఎకరాకు రెండు పంటలకు 8 వేల చొప్పున అందించడం కోసం బడ్జెట్‌లో తొలిసారిగా 12 వేల కోట్లను కేటాయించి అందచేయనున్నట్టు తెలిపారు. వ్యవసాయాన్ని యాంత్రీక రించడానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని వరి నాటు వేయడానికి 5వేల మిషన్‌లను మండలానికి సుమారు 12 నుంచి 15 మిషన్‌లు అందించేలా చర్యలు జరుగుతున్నాయన్నారు. రంగారెడ్డి, నల్గొండ జిల్లా పాల ఉత్పత్తి సహకార సంఘం చైర్మన్ గుత్తా జిత్తేందర్‌రెడ్డి, టిఆర్‌ఎస్ రాష్ట్ర రైతు విభాగం ప్రధాన కార్యదర్శి గొంగిడి మహేందర్‌రెడ్డి, ఆల్డా చైర్మన్ మోతె పిచ్చిరెడ్డి పాల్గొన్నారు.

సభ్యుల సభ్యత్వ రద్దు ప్రజాస్వామ్య ఖూనీయే



మన తెలంగాణ / హైదరాబాద్ : శాసనసభలో ఇద్దరు కాంగ్రెస్ ఎంఎల్‌ఎల సభ్యత్వాన్ని రద్దు చేయడం ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు అని, ఇది ప్రజాస్వామ్యాన్ని హత్య చేయడమేనని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి అన్నారు. కాంగ్రెస్ సభ్యులను సస్పెండ్ చేసిన తీరు టిఆర్‌ఎస్ ప్రభుత్వ అహకారానికి నిదర్శనమని, శాసనసభ ప్రతిపక్షనేత జానారెడ్డిని సస్పెండ్ చేయడం సభ పెద్దరికాన్ని పాతరేయడమేనని, సభ ఔన్నత్యాన్ని కాలరాయడమేనని ఆయన అన్నారు. కాంగ్రెస్ సభ్యుల సభ్యత్వ రద్దు, సస్పెన్షన్‌పై ప్రభుత్వం పునరాలోచన చేయాలన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పశ్య పద్మ, ఈర్ల నరసింహా, మల్లెపల్లి ఆదిరెడ్డి, టి.శ్రీనివాస్, ఎన్.బాలమల్లేష్‌లతో కలిసిమఖ్దుంభవన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చాడ మాట్లాడారు. సభ్యులు తప్పు చేస్తే ఎథిక్స్ కమిటీకి నివేదిస్తారని, కమిటీ నివేదిక ప్రకా రం సభ చర్యలు తీసుకుంటుందన్నారు.శాసనసభ్యుల సభ్యత్వాన్ని రద్దు చేసే సమయంలో సభ్యుల వివరణను కూడా తీసుకోకపోవడం భాధాకరమన్నారు.పార్లమెంట్‌లో కవిత ప్లకార్డులు చూపిస్తూ నిరసన చేస్తున్నారని, కెసిఆర్‌కు అక్కడో న్యాయం ఇక్కడో న్యాయమా అని ప్రశ్నించారు. టిఆర్‌ఎస్‌లో చేరిన సిపిఐ ఎంఎల్‌ఎ ఆర్.రవీంద్రకుమార్ సభ్యత్వాన్ని రద్దు చేయాలని స్పీకర్‌కు లేఖ ఇచ్చి ఆరు నెలలైనా ఇప్పటికీ స్పందన లేదన్నారు. తెలంగాణ ప్రభుత్వ భాగోతం త్వరలో బయటకు వస్తుందన్నారు.

కొట్టారన్న అవమానంతోనే హత్య

కూకట్‌పల్లిలో ఇంటర్ విద్యార్థి హత్యకేసులో ముగ్గురు అరెస్ట్ : పరారీలో మరో ఇద్దరు



మన తెలంగాణ/ హైదరాబాద్ / మూసాపేట : సంచలనం సృష్టించిన ఇంటర్ విద్యార్థి హత్యకేసులో ప్రధాన నిందితుడితో సహా ముగ్గురిని కూకట్‌పల్లి పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారు. మూసాపేటకు చెందిన ఎలగందుల సుధీర్ సోమవారం మిత్రులతో కలిసి ఇంటర్ పరీక్షలు రాయడానికి వెళుతుండగా నలుగురు యువకులు వేట కొడవళ్ళతో దాడి చేసి దారుణంగా హత్య చేసిన విషయం తెలిసిందే. కాగా మంగళవారం కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఎసిపి భుజంగరావు , సిఐ ప్రసన్నకుమార్‌తో కలిసి హత్య కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. హత్యకేసులో ప్రధాన నిందితుడిగా భావిస్తున్న మూసాపేటకు చెందిన కూరగాయల వ్యాపారి జిల్లా మహేష్(19)ను ప్రధాన నిందితుడిగా పోలీసులు గుర్తించారు. వీరితో పాటు బైపేట నవీన్ (20)కొర్రె తేజ, ఇప్పల కృష్ణలు సుదీర్‌ను హత్య చేసిన వారిలో ఉన్నారు. కాగా హతుడి ఇంటి సమీపంలో ఉండే డిగ్రీ ద్వితీ య సంవత్సర విద్యార్థి బైరెడ్ల శివ హతుడి కదలికపై ఎప్పటికప్పుడు నిందితులకు సమాచారం అందించారు. దీంతో అతన్ని కూడా ఈ కేసులు ఎ 5 నిందితుడిగా చేర్చారు.

గొడవే కారణం..

ఈనెల 9న మూసాపేట ఆంజనేయనగర్ మైదానంలో ఇప్పలి కృష్ణ మృతుడు సుధీర్‌లకు మధ్య చిన్నపాటి గొడవ జరిగినట్లు ఎసిపి భుజంగరావు తెలిపారు. దీంతో హతుడు సుధీర్ అతని అన్న ప్రసాద్ మరి కొంతమందితో అదే రోజు సాయం త్రం మూసాపేట గూడ్స్‌షెడ్‌రోడ్డులో హత్యకేసు నిందితులైన మహేష్, నవీన్, కృష్ణలపై దాడిచేశారు. ఆ తరువాత స్థానిక మల్లిఖార్జునస్వామి ఆలయంలో మరో మారు ఇరువర్గాలకు ఘర్షణ జరిగింది. దీంతో ఈ పరిణామాన్ని మహేష్ తీవ్రమైన విషయంగా పరిగణించారు. తనను జీవితంలో ఎవరూ కొట్టలేదని మిత్రుల వద్ద వాపోయి అప్పటికప్పుడు సుధీర్‌ను హత్య చేయాలని నిర్ణయించుకున్నారు. నలుగురు కలిసి ఈనెల 12న వేటకొడవళ్ళతో సుధీర్‌పై దాడిచేసి అతి దారుణంగా హత్య చేశారు. కాగా ఘటనా స్థలంలోనే నవీన్‌ను ట్రాఫిక్ పోలీసులు పట్టుకుని పోలీసులకు అప్పగించారు. మహేష్‌తో పాటు హతుడి సమాచారాన్ని చేరవేసిన శివను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు పోలీసులు ముగ్గురిని రిమాండ్‌కు తరలించారు.

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ మెయిన్ బ్రాంచ్, మొబైల్ నెం.9966326260, ఫోన్: 040-23468989

SARFAESI యాక్ట్,2002 క్రింద టెండర్/వేలం అమ్మకం ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా SARFAESI యాక్ట్‌లోని సెక్షన్ 13(2) క్రింద తేది: 14.11.2017న జారీ చేసిన డిమాండ్ నోటీసును మరియు సెక్షన్ 13(4) క్రింద తేది: 16.02.2018న జారీ చేసిన స్వాధీనతా నోటీసు ప్రకారం సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి అధీకృత అధికారి రుణ బకాయి వసూలు కొరకు అనగా రూ.65,46,016/- (తేది: 13.11.2017 నాటికి ...) ... రూల్స్,2002లోని రూల్ 8లో ... మరియు SARFAESI యాక్ట్‌లోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (4) మరియు (12) క్రింద సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ మెయిన్ బ్రాంచ్, హైదరాబాద్ వారి అధీకృత అధికారి ... ఇ-వేలం ద్వారా అమ్ముటకు నిర్ణయించినారు.

రుణగ్రహీత: మెస్సర్స్ ... రిజిస్టర్డ్ కార్యాలయము: 8-2-120/112/ఎ/17, రోడ్ నెం.9, జూబ్లీహిల్స్, హైదరాబాద్ - 500033 ...

లాట్ నెం.	రిజర్వ్ ధర	ధరావతు	ధరావతు మరియు పత్రముల దాఖల కొరకు ఆఖరి తేది	బిడ్డు పెంపుదల మొత్తం	ఆస్తుల తనిఖీ తేది
లాట్ నెం.1	రూ.1,58,46,000/-	రూ.15,85,000/-	13.04.2018న సా.4.00గం.లలోపుగా	రూ.1,00,000/-	11.04.2018న ఉ.11.00గం.ల నుండి మ.3.00గం.ల వరకు

వేలం తేది & సమయం	16.04.2018న మ.12.00గం.ల నుండి మ.1.00గం.ల వరకు
చెల్లింపు పద్ధతి	ఖాతా నెం.3622342175, ఖాతా పేరు: TD Adjustment account, IFSC code: CBIN0280808 ద్వారా RTGS/NEFT ద్వారా ...

అమ్మకం యొక్క నియమ నిబంధనలు :
1) సదరు వేలం / బిడ్డింగ్ మా సర్వీస్ ప్రొవైడర్ అనగా https://bankauctions.in నుండి "ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ పద్ధతి" ద్వారా మాత్రమే నిర్వహించబడును.
3) ... M/s Foreclosure India, Hyderabad, Email: Info@bankauctions.in సంప్రదించవలసిన నెంబరు: +91-40-23836405 & 8142000061/66.
11) పైన తెలిపిన ఇ-వేలమును "ఏది ఎక్కడ ఎలా ఉన్నదో అది అలానే" పద్ధతిన నిర్వహించబడును.
12) బ్యాంక్‌కు తెలిపిన సమాచారము మేరకు సదరు ఆస్తిపై ఎటువంటి రుణములు లేవు.
... మొబైల్ నెం. 9966326260, ఫోన్ నెం. 040-23468989కు సంప్రదించవచ్చును. ... https://www.foreclosureindia.com & https://bankauctions.in వద్ద చూడవచ్చును.

తేది: 09.03.2018, ప్రదేశం: హైదరాబాద్. అధీకృత అధికారి, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.

सिंडिकेटबैंक సిండికేట్ బ్యాంక్ ఆర్‌పి రోడ్ బ్రాంచ్, 8-1-384, 385 & 468, ఆర్‌పి రోడ్, సికింద్రాబాద్ - 500003, తెలంగాణ రాష్ట్రం. ఫోన్: 040-27702266, 27805566. ఫ్యాక్స్: 27807755 Email : br.3018@syndicatebank.co.in IFSC CODE: SYNB0003018 Website: www.syndicatebank.in

SARFAESI చట్టం, 2002 క్రింద ఇ-వేలం అమ్మకము ప్రకటన

రుణగ్రహీత పేరు మరియు చిరునామా	మెస్సర్స్ భాగ్యనగర్ హోటల్స్ ప్రైవేట్ లిమిటెడ్, 1-8-333&334, ఎ-వాని, బేగంపేట్, పోలీస్‌లైన్స్ ఎదురుగా, ... సికింద్రాబాద్ - 500003. ...
తేది: 30.09.2013 నాటికి బకాయి మొత్తం	రూ.28,52,29,560.09 ...
బ్యాంకుకు తెలిసినంతవరకు సదరు ఆస్తిపై రుణముల వివరములు	—
వేలం తేది మరియు సమయము	తేది: 31.03.2018న ఉ.10.30 గం.ల నుండి గం12.30లవరకు
ఆస్తి యొక్క రిజర్వు ధర	రూ. 41,14,00,000/-
ఇ-వేలము వెబ్‌సైట్ చిరునామా	http://syndicatebank.auctiontiger.net
ధరావత్తు సొమ్ము (ఇఎండి)	Rs.4,11,40,000/-
బిడ్డు దాఖలుకు ఆఖరు తేది	29.03.2018
బిడ్డు ఇంక్రిమెంటు కనీస మొత్తము	Rs. 20,00,000/-
ఔత్సాహిక కొనుగోలుదారులు ఆస్తి తనిఖీ చేసుకొనుటకు తేదీ మరియు సమయము	తేది: 27.03.2018 మరియు 28.03.2018న ఉ.11.00గం.ల నుండి. మ.3.00గం.ల వరకు. సిండికేట్ బ్యాంక్, ఆర్‌పి రోడ్, సికింద్రాబాద్. మొబైల్: 9440905015, ల్యాండ్‌లైన్: 27807755, 27702266
సర్వీసు ప్రొవైడర్ వెబ్‌సైట్ చిరునామా & సంప్రదించవలసిన వివరములు	... Website: https://syndicatebank.auctiontiger.net

నియమ నిబంధనలు
1. ధరావత్తు ... RTGS/NEFT/FUND TRANSFER ఖాతా నం. 30183170000027, సిండికేట్ బ్యాంక్, ఆర్‌పి రోడ్ బ్రాంచ్, IFSC CODE : SYNB0003018 ...
2. ... "BID for PARTICIPATING IN E AUCION SALE" ...
7. ... ఫోన్ : 040-27805566, 040-27702266, 040-27807755, ఫ్యాక్స్: 040-27807755, సెల్: 09440905015 మరియు ఇ-మెయిల్ ఐడి: br.3018@syndicatebank.co.in ...

ప్రదేశం: ఆర్‌పి రోడ్, సికింద్రాబాద్, తేది: 13.03.2018 సం/- అధీకృత అధికారి, సిండికేట్ బ్యాంక్

'2.0' పూర్తయ్యాకే ఆ సినిమా

'రోబో' సీక్వెల్‌గా వస్తున్న సినిమా '2.0'. సౌతిండియా సూపర్‌స్టార్ రజనీకాంత్ హీరోగా తెరకెక్కుతున్న ఈ చిత్రం శంకర్ దర్శకత్వంలో రూపుదిద్దుకుంటోంది. రెండేళ్లుగా ఈ చిత్ర నిర్మాణపు పనులు కొనసాగుతూనే ఉన్నాయి. గ్రాఫిక్స్ అత్యున్నత స్థాయిలో ఉండాలన్న లక్ష్యంతో సినిమా విడుదలను పలుసార్లు వాయిదా వేశాడు శంకర్. ఇప్పుడు ఆ పరిస్థితి అతనికే ఎసరు తెచ్చింది. శంకర్, కమల్‌హాసన్ కాంబినేషన్‌లో రావాల్సిన సినిమా పనులకు బ్రేక్ పడే స్థితి వచ్చింది. '2.0' సినిమా ఎప్పుడు పూర్తయి సినిమా థియేటర్లలోకి వస్తుందా అని ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. గ్రాఫిక్స్ మూలంగా సినిమా ఆలస్యం అవుతోంది. ముందుగా సినిమా వీఎఫ్ఎక్స్ పనులను లాస్‌ఏంజిల్స్‌లోని ఓ సంస్థతో చేయించారు. సగం పని అయ్యాక ఆ సంస్థ మూత పడింది. ఇప్పుడు మరో కంపెనీకి గ్రాఫిక్స్ పనులను అప్పజెప్పారు. దీంతో ఈ సినిమా ఈ ఏడాది విడుదలవుతుందా అనే అనుమానాలు వచ్చేశాయి. అయితే ఈ సినిమా విడుదల కాకముందే శంకర్ 'భారతీయుడు' సీక్వెల్‌ను తెరకెక్కించేందుకు సిద్ధపడ్డాడు. అందులో బాలీవుడ్ నటుడు అజయ్‌దేవ్‌గన్‌కు ఓ ముఖ్యమైన పాత్ర ఇచ్చాడట. కథ కూడా రాసేశాడని టాక్. అయితే '2.0' చిత్ర నిర్మాతలు తమ చిత్రం పూర్తయ్యే వరకు మరో సినిమాను మొదలుపెట్టవద్దని శంకర్‌కు చెప్పారట. దీంతో 'భారతీయుడు' సీక్వెల్ సెట్స్‌పైకి వెళ్లడానికి చాలా సమయం పట్టే అవకాశం ఉంది.





అఖిల్, నాగార్జున, నాగచైతన్య

అక్కినేని హీరోలకు స్పెషల్‌గా ఉగాది

అక్కినేని హీరోలు ఈ ఉగాది నుంచి బాగా బిజీ కానున్నారు. తెలుగు సంవత్సరాదిన తమ కొత్త సినిమాలతో పండుగ చేసుకోబోతున్నారు. నాగార్జునతో పాటు ఆయన ఇద్దరు కొడుకులు నాగచైతన్య, అఖిల్‌కు ఈ ఉగాది ఎంతో స్పెషల్‌గా మారనుంది. నాగార్జున ప్రస్తుతం రామ్‌గోపాల్ వర్మ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'ఆఫీసర్' సినిమాలో నటిస్తున్నాడు. గత నెల రోజులకు పైగా ముంబయ్‌లో ఉంటూ షూటింగ్‌లో పాల్గొంటున్నాడు. ఈ సినిమా షూటింగ్ పూర్తిచేసుకొని ఈ ఉగాది లోపు హైదరాబాద్‌కు వచ్చేయనున్నాడు నాగార్జున. ఉగాది రోజున నానీతో కలిసి తాను చేయబోయే మల్టీస్టారర్ సినిమాను ఆయన మొదలుపెట్టబోతున్నాడు. ఇక నాగచైతన్య ఇప్పటికే చేతినిండా సినిమాలతో బిజీగా ఉన్నాడు. ప్రస్తుతం విడుదలకు సిద్ధమవుతున్న చైతన్య చిత్రం 'సవ్యసాచి' ఫస్ట్‌లుక్‌ను ఉగాది రోజునే విడుదల చేసేందుకు చిత్ర యూనిట్ సిద్ధమవుతోంది. ఈ చిత్రంలో అతని లుక్ ఎలా ఉంటుందో ఉగాది రోజే తెలిసిపోతుంది. ఇక నాగార్జున చిన్న కొడుకు అఖిల్ తన మూడవ సినిమా కోసం సిద్ధమవుతున్నాడు. 'తొలిప్రేమ'తో మంచి హిట్‌ను అందుకున్న వెంకీ అట్లూరి దర్శకత్వంలో ఈ చిత్రం తెరకెక్కనుంది. అఖిల్‌తో అతను ఓ రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌ను తీయబోతున్నాడు. ఉగాది రోజున ఈ సినిమాను ఓకే చేయబోతున్నారు. బివిఎస్ఎన్ ప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తాడు. ఈవిధంగా ముగ్గురు అక్కినేని హీరోలకు ఈ ఉగాది ఎంతో స్పెషల్‌గా మారనుంది.

సిక్స్‌ప్యాక్ బాడీ కోసం...

వరుస విజయాలతో ఎన్‌టిఆర్ జోరు మీదున్నాడు. గత ఏడాది 'జై లవ కుశ'తో హిట్ అందుకున్న ఈ స్టార్ హీరో చేతిలో రెండు బడా ప్రాజెక్టులు ఉన్నాయి. ఒకటి త్రివిక్రమ్‌తో చేయబోయే సినిమా అయితే మరొకటి రాజమౌళి దర్శకత్వంలో రామ్‌చరణ్‌తో కలిసి నటించే మల్టీస్టారర్. త్రివిక్రమ్ సినిమా షూటింగ్ త్వరలో మొదలవనుండగా ఈ గ్యాప్‌లో రామ్‌చరణ్‌తో కలిసి ఎన్‌టిఆర్ అమెరికా వెళ్లాడు. రాజమౌళితో చేయనున్న సినిమా టెస్ట్ ఫోటోషూట్ కోసం చరణ్‌తో పాటు లాస్‌ఏంజిల్స్ వెళ్లాడు. అయితే అక్కడ ఓ స్టూడియోలో ప్రమాదవశాత్తు తారక్ గాయపడ్డాడని కొన్ని యూట్యూబ్ ఛానళ్లు హోరెత్తించాయి. అయితే ఇవన్నీ కేవలం వదంతులేనని స్పష్టమైపోయింది. రాజమౌళి కొడుకు కార్తికేయ, మరికొందరు టెక్నీషియన్లతో కలిసి నిర్వహించిన ఫోటోషూట్ ముగిసి ... ఎన్‌టిఆర్ హైదరాబాద్ చేరుకున్నాడు. అతను క్షేమంగా, పూర్తి ఆరోగ్యంగా ఉన్నట్టు ఆయన సన్నిహితులు క్లారిటీ ఇచ్చారు. ప్రస్తుతం త్రివిక్రమ్ సినిమా కోసం తారక్ జిమ్ లో కసరత్తులు చేస్తున్నాడని సమాచారం. మేకోవర్‌లో భాగంగా సిక్స్‌ప్యాక్ బాడీ కోసం జిమ్‌లో ఎక్సర్‌సైజ్ చేస్తున్న ఎన్‌టిఆర్ ఫోటోను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశారు. ఇప్పుడు ఈ ఫోటో సోషల్ మీడియాలో సందడిచేస్తోంది.



ఎన్‌టిఆర్

ఉగాదికి ఫస్ట్‌లుక్

ఎస్‌ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రవితేజ హీరోగా సోగ్గాడే చిన్ని నాయనా, రారండోయ్ వేడుక చూద్దాం వంటి సూపర్‌హిట్ చిత్రాల దర్శకుడు కళ్యాణ్‌కృష్ణ ఓ చిత్రాన్ని తెరకెక్కిస్తున్న విషయం తెలిసిందే. రామ్ తాళ్లూరి నిర్మిస్తున్న ఈ సినిమా ఫస్ట్‌లుక్‌ను ఉగాది పండుగ సందర్భంగా విడుదల చేయనున్నారు. రవితేజ సరసన మాళవిక శర్మ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రంలో జగపతిబాబు, బ్రహ్మానందం, జయప్రకాష్, రఘుబాబు, సుబ్బరాజు, అలీ, పోసాని కృష్ణమురళి, అన్నపూర్ణమ్మ, ప్రియదర్శి, సురేఖవాణి, ప్రవీణ్ తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. దాదాపు 60 శాతం షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రాన్ని మే చివరి వారంలో విడుదల చేయాలని నిర్మాతలు అనుకుంటున్నారు. ఈ చిత్రానికి కెమెరాః ముఖేష్, సంగీతంః శక్తికాంత్, ఎడిటింగ్ః బ్రహ్మ కడలి.



రవితేజ



హన్సిక, ప్రభుదేవా

నిధి కోసం అన్వేషణ

ప్రభుదేవా, హన్సిక జంటగా నటించిన తమిళ చిత్రం 'గులేబకావళి'. కల్యాణ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో సీనియర్ నటి రేవతి ఓ శక్తివంతమైన పాత్రలో నటించారు. తమిళనాట సంక్రాంతికి విడుదలైన ఈ చిత్రం అక్కడ ఘన విజయాన్ని అందుకుంది. ఇప్పుడు ఈ చిత్రాన్ని అదే పేరుతో సురక్ష్ ఎంటర్‌టైన్‌మెంట్ ఇండియా ప్రై.లి. పతాకంపై మల్కాపురం శివకుమార్ తెలుగులోకి అనువదిస్తున్నారు. ఈనెల 23న ఈ చిత్రం తెలుగు ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా మల్కాపురం శివకుమార్ మాట్లాడుతూ ''తమిళంలో ఘన విజయం సాధించిన ఈ చిత్రం తెలుగు నేటివిటీకి దగ్గరగా ఉంటుంది. యూనివర్సల్ కాన్సెప్ట్‌తో తెరకెక్కిన ఈ చిత్రం తప్పకుండా తెలుగు ప్రేక్షకులకు నచ్చుతుందనే విశ్వాసంతో తెలుగులోకి అనువదిస్తున్నాను. గులేబకావళి అనే గ్రామంలో నిక్షిప్తమైన నిధి కోసం జరిగే అన్వేషణ నేపథ్యంలో ఈ కథ కొనసాగుతుంది. వినోదాత్మకంగా సాగే ఈ చిత్రానికి స్క్రీన్‌ప్లే హైలైట్‌గా ఉంటుంది. ఇండియన్ మైఖేల్ జాక్సన్ ప్రభుదేవా నృత్యాలు, నటన ప్రధాన ఆకర్షణగా ఉంటాయి''అని తెలిపారు. మన్సూర్ అలీఖాన్, మధు, ఆనంద్‌రాజ్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరాః ఆర్ఎస్ ఆనంద్‌కుమార్, సంగీతంః వివేక్ మెర్విన్, పాటలుః స్రామాట్, ఫైట్స్ః పీటర్ హెయిన్స్.

క్యూట్ లవ్‌స్టోరీ



తేజ, హరిణి రెడ్డి

రాజేష్ కనపర్తి దర్శకత్వంలో రేణుక నరేంద్ర నిర్మాతగా సెవన్ వండర్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రొడక్షన్ నం.1గా తెరకెక్కనున్న చిత్రం 'డ్రీమ్‌బాయ్'. తేజ, హరిణి రెడ్డి హీరోహీరోయిన్లుగా నటిస్తున్న ఈ చిత్రం హైదరాబాద్‌లో ప్రారంభమైంది. ముహూర్తపు సన్నివేశానికి నిర్మాత రాజ్ కందుకూరి క్లాప్ కొట్టగా... మరో నిర్మాత ఏంవి రావు కెమెరా స్విచ్చాన్ చేశారు. ఈ కార్యక్రమంలో ధనరాజ్, రాకేష్, సుఖేష్ రెడ్డి, లడ్డు, వెంకట్ సన్నిధి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దర్శకుడు రాజేష్ కనపర్తి మాట్లాడుతూ ''ఇదొక థ్రిల్లింగ్ ఎంటర్‌టైనర్. ప్రేమతో నిండిన క్యూట్ స్టోరీ. అలాగే సంగీతానికి ప్రాధాన్యమున్న చిత్రమిది. కొత్త, పాత నటీనటులతో ఈ చిత్రాన్ని లావిష్‌గా తెరకెక్కించనున్నాం. ఆద్యంతం కామెడీతో ఈ చిత్రం ప్రతి ఒక్కరిని ఆకట్టుకుంటుంది''అని అన్నారు. నిర్మాత రేణుక నరేంద్ర మాట్లాడుతూ ''మా దర్శకుడు రాజేష్ చెప్పిన కథ ఎంతో నచ్చింది. ఈ చిత్రంలో అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ ఉంటాయి. మాకు, మా బ్యానర్‌కు మంచి పేరు తెచ్చే చిత్రమిది''అని తెలిపారు. ధనరాజ్, రాకేష్, సుఖేష్‌రెడ్డి, లడ్డు, గౌతమ్‌రాజు తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరాః నాని, సంగీతంః సుభాష్ ఆనంద్.

టాలీవుడ్‌లో రెండు ఆఫర్లు

యంగ్ బ్యూటి అమలాపాల్ సినిమాల కన్నా ఎక్కువగా వివాదస్పద వార్తలతోనే అందరికి దగ్గరైంది. ఈ భామ తమిళ్, మలయాళ సినిమాలు ఎక్కువగా చేసిందే తప్ప టాలీవుడ్‌లో పెద్దగా నటించలేదు. ఆమధ్య నాయక్, ఇద్దరమ్మాయిలతో సినిమాల్లో మెరిసిన అమలాపాల్‌కు ఆతర్వాత అవకాశాలు అంతగా రాలేదు. అయితే ఇప్పుడు ఈ కేరళ బ్యూటీకి టాలీవుడ్ నుంచి మంచి ఆఫర్లు వస్తున్నట్టు తెలిసింది. ఈమధ్య తెలుగులో నటిస్తున్న స్టార్ హీరోయిన్లు రెమ్యునరేషన్‌ను బాగా పెంచేయడంతో దర్శక నిర్మాతలు యంగ్ హీరోయిన్లపై దృష్టిపెట్టారు. దీంతో మీడియంగా రెమ్యునరేషన్‌ను తీసుకునే అమపాల్‌కు అవకాశాలు వస్తున్నాయట. అయితే ఈ భామ తనకు సెట్ అయ్యే కథలను మాత్రమే ఎంపికచేసుకుంటోంది. తాజాగా ఈ ముద్దుగుమ్మకు రెండు మంచి ఆఫర్లు దక్కినట్లు తెలిసింది. నాగార్జున, మంచువిష్ణు సినిమాల్లో ఆమె నటించనున్నట్లు సమాచారం. మంచు విష్ణు నెక్స్ట మూవీలో ఆమెను దాదాపుగా ఖరారు చేశారు. ఇక నాగార్జున, నాని కాంబినేషన్‌లో వస్తున్న మల్టీస్టారర్‌లో అమలాపాల్ హీరోయిన్‌గా సెట్ అయ్యింది. దర్శకుడు శ్రీరామ్ ఆదిత్య ఇప్పటికే కథకు తగ్గట్టుగా నటీనటులను ఎంపికచేశాడు. భారీ బడ్జెట్‌తో అశ్వనీదత్ ఈ చిత్రాన్ని నిర్మించనున్నాడు.



అమలాపాల్



తమన్నా

సీనియర్ స్టార్ సరసన తమన్నా

ఇటు టాలీవుడ్ అటు కోలీవుడ్‌లో కొంతకాలం పాటు స్టార్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగింది తమన్నా. అయితే యంగ్ హీరోయిన్ల రాకతో ఆమెకు అవకాశాలు తగ్గిపోయాయి. ఇప్పుడు ఈ భామ ఓ కొత్త సినిమాలో నటించేందుకు సిద్ధమవుతోంది. సీనియర్ స్టార్ హీరో వెంకటేశ్‌కు జోడీగా తమన్నా హీరోయిన్‌గా నటించనుంది. అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఈ చిత్రం తెరకెక్కనుంది. ఇంతవరకు తమన్నా దాదాపు తన వయసు ఉన్న స్టార్ హీరోలతోనే నటించింది. అల్లు అర్జున్, రామ్‌చరణ్, ఎన్టీఆర్ తదితరులతో కలిసి సినిమాలు చేసి ప్రేక్షకులను అలరించింది. తొలిసారి ఆమె ఓ సీనియర్ స్టార్‌తో కలిసి సినిమా చేయడానికి సిద్ధమవుతోంది. శ్రియా, కాజల్ వంటి హీరోయిన్లు మాత్రమే ఇప్పటివరకు సీనియర్ స్టార్‌లతో సినిమాలు చేశారు. వారి జాబితాలో తమన్నా కూడా చేరింది. అనిల్ రావిపూడి 'ఎఫ్ 2' పేరుతో ఓ సినిమా తీయనున్నాడు. ఇందులో వెంకటేష్, వరుణ్‌తేజ్ హీరోలుగా నటించనున్నారు. ఈ చిత్రంలో వెంకటేష్‌కు జోడీగా తమన్నా ఎంపికైంది. సినిమాలో వీరిద్దరి మధ్య కెమిస్ట్రీ ఎలా ఉంటుందో చూడాల్సిందే. ఇక వరుణ్‌తేజ్‌కు జోడీగా ఇంకా ఎవరిని ఎంపిక చేయలేదు. ప్రస్తుతం తమన్నా తెలుగులో కళ్యాణ్‌రామ్ పక్కన 'నా నువ్వే' సినిమాలో నటిస్తోంది. అలాగే బాలీవుడ్ హిట్ మూవీ 'క్వీన్' రీమేక్‌లో చేస్తోంది.

కబడ్డీ ఛాంపియన్‌గా పల్లెటూరి అమ్మాయి

ఆర్.కె.ఫిలింస్ పతాకంపై ప్రతాని రామకృష్ణగౌడ్ స్వీయ దర్శకత్వంలో నిర్మిస్తున్న లేడీ ఓరియెంటెడ్ చిత్రం 'మహిళా కబడ్డీ'. రచన స్మిత్ ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ చిత్రం మూడవ షెడ్యూల్ పూర్తిచేసుకుంది. ఈ చిత్రం కోసం ఉగాది పండుగపై ఒక ప్రత్యేక పాటను సంగీత దర్శకుడు బోలే షావళి సంగీత సారథ్యంలో రూపొందించడం జరిగింది. ఈ పాటను హైదరాబాలోని ఫిలిం ఛాంబర్‌లో 'మా' అధ్యక్షుడు శివాజీరాజా చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శివాజీరాజా మాట్లాడుతూ ''ఆర్.కె. ఫిలింస్ అంటే నా సొంత బ్యానర్‌లాంటిది. నా కెరీర్ ప్రారంభంలో ఈ బ్యానర్‌లో నటించాను. ఉగాది పండుగపై చేసిన పాటను నేను లాంచ్ చేయడం చాలా ఆనందంగా ఉంది. బోలే షావళి అద్భుతంగా రాసి కంపోజ్ చేయగా వరం అనే నూతన గాయని ఎంతో వినసొంపుగా పాడింది. ఈ పాటతో ఉగాది పండుగ ముందే వచ్చినట్టుగా అనిపిస్తోంది. ఈ పాటలా సినిమా కూడా అద్భుతంగా ఉండనుందని అర్థమవుతోంది'' అని అన్నారు. దర్శక నిర్మాత ప్రతాని రామకృష్ణగౌడ్ మాట్లాడుతూ ''మా బ్యానర్‌లో చాలా గ్యాప్ తర్వాత నేను దర్శకత్వం వహిస్తూ నిర్మిస్తున్న చిత్రమిది. ఈ చిత్రంలో ఉగాది పండుగపై వచ్చే పాటను బోలే రాసి కంపోజ్ చేయగా గాయని వరం అద్భుతంగా ఆలపించింది. మహిళలు ఎందులోనూ తక్కువ కాదనే కాన్సెప్ట్‌తో లేడీ ఓరియెంటెడ్ చిత్రంగా ఈ సినిమాను తెరకెక్కిస్తున్నాం. ఒక పల్లెటూరు అమ్మాయి భారతదేశం గర్వపడే స్థాయిలో కబడ్డీ ఛాంపియన్‌గా ఎలా ఎదిగిందనేది సినిమా కథాంశం. రచన స్మిత్ టైటిల్ రోల్‌లో నటిస్తుండగా శివాజీరాజా ఒక కీలక పాత్ర పోషిస్తున్నారు. మా బ్యానర్ తొలి హీరో అయిన శివాజీ రాజా చేతుల మీదుగా సినిమాలోని తొలి పాటను లాంచ్ చేయడం సంతోషంగా ఉంది. అలాగే మా చిత్రంలో ఫేమస్ సింగర్ మంగిలి కూడా ఒక పాట పాడారు. రాజ్‌కిరణ్ కంపోజ్ చేసిన ఆ పాటను ఉగాది పండుగ తర్వాత రిలీజ్ చేయడానికి ప్లాన్ చేస్తున్నాం''అని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగు ఫిలిం ఛాంబర్ కార్యదర్శి ముత్యాల రాందాస్, ఏడిద శ్రీరామ్, బోలే షావళి, వరం, వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



రచన స్మిత్, ముత్యాల రాందాస్, శివాజీరాజా, ప్రతాని రామకృష్ణ గౌడ్, బోలే షావళి



తొలిరోజు భారత్ డైనమిక్స్ ఐపిఒకు 32 శాతం సబ్‌స్క్రిప్షన్

న్యూఢిల్లీ: భారత్ డైనమిక్స్ లిమిటెడ్ ఐపిఒ(ఇనిషియల్ పబ్లిక్ ఆఫర్) తొలి రోజు బిడ్డింగ్ 32 శాతం సబ్‌స్క్రిప్షన్ నమోదైంది. మంగళవారం ఈ సంస్థ ఐపిఒకు వచ్చింది.. మార్చి 15 చివరి తేదీగా నిర్ణయించారు. ఈ షేర్ ధరను రూ.413 నుంచి రూ.428 శ్రేణి మధ్య నిర్ణయించారు. ఈ ఐపిఒలో మొత్తం 22,451,953 షేర్లను విక్రయానికి పెట్టారు. అయితే మొదటి రోజు 7,249,970 షేర్లు సబ్‌స్క్రైబ్ అయ్యాయని ఈమేరకు ఎన్‌ఎస్‌ఇ గణాంకాలు తెలిపాయి. ఈ ఐపిఒతో అత్యధికంగా రూ.960.94 కోట్లు సమీకరించే అవకాశం ఉంది. ఈ కంపెనీకి రక్షణ మంత్రిత్వ శాఖ ద్వారా భారత రాష్ట్రపతి ప్రమోటర్‌గా వ్యవహరిస్తున్నారు. కంపెనీ ఉద్యోగుల కోసం 4,58,203 షేర్లను రిజర్వు చేశారు. ఉద్యోగులు, రిటైల్ కొనుగోలుదారులు రూ.10 డిస్కౌంట్ పై షేర్లను కొనుగోలు చేస్తారు. ఈ ఐపిఒలో 35 షేర్లు చొప్పున కేటాయిస్తారు. ఈ కంపెనీ ఈక్విటీ షేర్లను బిఎస్‌ఇ, ఎన్‌ఎస్‌ఇల్లో నమోదు చేస్తారు. ఈ ఐపిఒకు మేనేజర్లుగా ఎస్‌బిఐ కాపిటల్ మార్కెట్, ఐడిబిఐ కాపిటల్ మార్కెట్స్ అండ్ సెక్యూర్టీస్, యస్ సెక్యూరిటీస్‌లను నియమించారు.

ఆర్‌బిఐ సంచలన నిర్ణయం

అన్ని బ్యాంకుల ఎల్‌ఒయు, ఎల్‌ఒసిలు రద్దు



న్యూఢిల్లీ: పంజాబ్ నేషనల్ బ్యాంక్‌లో డైమండ్ వ్యాపారి నీరవ్ మోడీ మోసం నేపథ్యంలో ఆర్‌బిఐ(భారతీయ రిజర్వు బ్యాంక్) సంచలన నిర్ణయం తీసుకుంది. ఆథరైజ్డ్ డీలర్లకు అన్ని బ్యాంకుల ఎల్‌ఒయు (లెటర్ ఆఫ్ అండర్ టేకింగ్, లెటర్ ఆఫ్ కంఫర్ట్, లెటర్ ఆఫ్ క్రెడిట్స్‌ను రద్దు చేసింది. పిఎన్‌బి కుంభకోణం కారణంగా ఆర్‌బిఐ ఈ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు మంగళవారం ప్రత్యేక ఆదేశాలు జారీ చేసింది. ఆర్‌బిఐ సర్క్యులర్‌లో.. భారత్‌లో దిగుమతులకు ట్రేడ్ క్రెడిట్ కోసం ఎల్‌ఒయు/ ఎల్‌ఒసిలను రద్దు చేస్తున్నామని పేర్కొంది. ఈ చర్యతో దిగుమతిదారులపై ప్రభావం పడనుంది. భారత్‌లో దిగుమతులకు ఉద్దేశించిన వాణిజ్య రుణాలకోసం ఎల్‌ఓయు జారీ చేస్తారు. ఎల్‌ఒయు అంటే.. ఒక బ్యాంకు మరో విదేశీ బ్యాంక్ బ్రాంచి నుంచి రుణం పొందానికి తన కస్టమర్‌ను అనుమతించే పత్రంగా చెప్తారు. పిఎన్‌బి కుంభకోణంలో నీరవ్ మోడీ ఈ ఎల్‌ఒయుల ద్వారానే మోసం చేశాడు. అందువల్ల వీటి జారీ ప్రక్రియను నిలిపివేయాలని ఆర్‌బిఐ నిర్ణయించింది. తక్షణమే తమ ఆదేశాలు అమల్లోకి వస్తాయని ఆర్‌బిఐ సర్క్యులర్‌లో ప్రకటించింది. 2015 జూలై 1 నాటి బ్యాంకింగ్ నిబంధనలను లోబడి లెటర్ ఆఫ్ క్రెడిట్ జారీ కొనసాగుతుందని స్పష్టం చేసింది. ఆర్‌బిఐ నిర్ణయంపై పరిశ్రమ వర్గాలు దిగ్భ్రాంతిని వ్యక్తం చేశాయి.

పిఎన్‌బి స్కామ్ మొత్తం పెరిగింది..

పంజాబ్ నేషనల్ బ్యాంక్ కుంభకోణం మొత్తం విలువ పెరుగుతూ వస్తోంది. తాజాగా పిఎన్‌బి మరో షాకింగ్ వార్తను చెప్పింది. కీలక నిందితుడుగా ఉన్న గీతాంజలి ప్రమోటర్ మెహుల్ చోక్సీపై పంజాబ్ నేషనల్ బ్యాంక్ సిబిఐ వద్ద మరో ఫిర్యాదును నమోదు చేసింది. ఈ కేసులో అదనంగా మరో రూ.942 కోట్ల మోసాన్ని గుర్తించినట్టు బ్యాంక్ తెలిపింది. దీంతో గీతాంజలి జెమ్స్ మొత్తం అక్రమాల విలువ రూ.7 వేల కోట్లకు పైగా చేరింది. తొలుత పిఎన్‌బిని డైమండ్ వ్యాపారి నీరవ్ మోడీ, ఆయన మామ మెహుల్ చోక్సీలు 12వేల కోట్లకు పైగా మోసం చేశారని పిఎన్‌బి ఫిర్యాదు చేసింది. ఆ తర్వాత బ్యాంకు అందించిన సమాచారం ప్రకారం, కుంభకోణం విలువ 13 వేల కోట్లను దాటింది. తాజా ఫిర్యాదుతో ఈ కుంభకోణం విలువ మరింతగా పెరగనుంది.

బ్యాంకులకు బకాయిలు చెల్లిస్తాం: పిఎన్‌బి

పంజాబ్ నేషనల్ బ్యాంక్(పిఎన్‌బి) నుంచి అక్రమంగా పొందిన లెటర్ ఆఫ్ అండర్‌టేకింగ్ (ఎల్‌ఒయు)లతో వజ్రాల వ్యాపారి నీరవ్ మోడీ విదేశాల్లోని భారతీయ బ్యాంకుల నుంచి వేల కోట్ల రుణాలు తీసుకున్నారు. ఈ రుణాల మొత్తం విలువ రూ.12వేల కోట్ల పైనే ఉండగా.. ఈ రుణాలను పిఎన్‌బినే చెల్లించాల్సి ఉంది. అయితే ఇతర బ్యాంకులకు చెల్లించాల్సిన బకాయిలు చెల్లిస్తామని పిఎన్‌బి తాజాగా అంగీకరించినట్టు తెలుస్తోంది. తొలుత బ్యాంకులకు బకాయిల చెల్లింపును వ్యతిరేకించి.. కొత్త మొత్తమే ఇస్తామని చెప్పింది.

ఇప్పుడు బకాయిలు చెల్లిస్తాం కానీ అందుకు కొన్ని షరతులు ఉన్నాయని పిఎన్‌బి అధికారులు చెప్పినట్లు ఓ వార్తా సంస్థ తెలిపింది. మార్చి చివరి నాటికి పిఎన్‌బి ఇతర బ్యాంకులకు రూ.6వేల కోట్లు చెల్లించాల్సి ఉంది. ఎస్‌బిఐ(స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా)తో పాటు యూనియన్ బ్యాంక్, యూకో బ్యాంక్, అలహాబాద్ బ్యాంకులకు పిఎన్‌బి బకాయిలు పడింది.

గీతాంజలి జెమ్స్, 23 ఇతర సంస్థలపై ఎన్‌ఎస్‌ఇ జరిమానా



ముంబై: టాప్ స్టాక్ ఎక్స్చేంజ్ ఎన్‌ఎస్‌ఇ(నేషనల్ స్టాక్ ఎక్స్చేంజ్) గీతాంజలి సహా 24 కంపెనీలపై జరిమానా విధించింది. డిసెంబర్ 31 ముగింపు నాటి మూడో త్రైమాసిక ఫలితాలను దాఖలు చేయనందుకుగాను ఈ నిర్ణయం తీసుకుంది. లిస్టింగ్ నిబంధనల ప్రకారం, త్రైమాసికం ముగింపు నుంచి 45 రోజుల్లోగా కంపెనీలు ఆర్థిక ఫలితాలను వెల్లడించాల్సి ఉంటుంది. ఆర్థిక ఫలితాలను వెల్లడించకపోతే కంపెనీలపై ఎన్‌ఎస్‌ఇ రద్దు చర్య తీసుకునే అవకాశముంది. ఈ విషయాన్ని సదరు కంపెనీల ఇన్వెస్టర్లకు లేఖల ద్వారా సిడిఎస్‌ఎల్(సెంట్రల్ డిపాజిటరీ సర్వీస్ లిమిటెడ్) తెలియజేయాలని ఎన్‌ఎస్‌ఇ సూచించింది. కంపెనీల మూడో త్రైమాసిక ఫలితాలను వెల్లడించలేదనే విషయం మదుపరులకు తెలియజేయాలని ఎన్‌ఎస్‌ఇ పేర్కొంది. ఫలితాలను వెల్లడించని కంపెనీల్లో మెహుల్ చోక్సీ కంపెనీ గీతాంజలి జెమ్స్ సహా 24 కంపెనీలు ఉన్నాయి. మిగతా సంస్థల్లో.. ఎబిజి షిప్‌యార్డ్, అమ్టెక్ ఆటో, డిఎస్ కులకర్ణి డెవలపర్స్, భారతీ డిఫెన్స్ అండ్ ఇన్‌ఫ్రా, ఎడ్యుకంప్ సొల్యూషన్స్, శ్రీ రేణుక సుగర్స్, మోసర్ బేర్, స్టెర్లింగ్ బయోటెక్ వంటివి ఉన్నాయి. ఈ సంస్థల్లో ఇన్వెస్ట్ చేసినవారికి ఆర్థిక ఫలితాలను వెల్లడించలేదని లేఖల ద్వారా సమాచారం అందించనున్నట్టు సిడిఎస్‌ఎల్ పేర్కొంది. ఈ కంపెనీలపై ఎక్స్చేంజ్ జరిమానా విధించగా.. ఆ తర్వాత కంపెనీల నుంచి ఎలాంటి స్పందన లేకపోతే రెగ్యులేటరీ చర్యలు చేపట్టనున్నట్టు తెలియజేసింది. సెబీ ప్రకారం.. 45 రోజుల్లోగా ఆర్థిక ఫలితాలను వెల్లడించకపోతే ఎక్స్చేంజీలు తొలుత జరిమానా విధించవచ్చు. ఆ తర్వాత ట్రేడింగ్ రద్దుకు చర్యలు తీసుకోవచ్చు.

ఎస్‌బిఐ కస్టమర్లకు శుభవార్త

- కనీస బ్యాలెన్స్ చార్జీల్లో 75 శాతం కోత
- మెట్రో, అర్బన్ కేంద్రాల్లో రూ.50– రూ.15కు తగ్గింపు



ముంబై: ప్రభుత్వ రంగ అతిపెద్ద బ్యాంకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్‌బిఐ) ఖాతాదారులకు శుభవార్త వినిపించింది. సేవింగ్ ఖాతాల్లో కనీస నిల్వల(యావరేజ్ మినిమమ్ బాలెన్స్– ఎఎంబి) చార్జీలను 75 శాతం తగ్గించింది. సవరించిన ఛార్జీలు 2018 ఏప్రిల్ 1నుంచి అమల్లోకి రానున్నాయి. ప్రస్తుతం మెట్రో, అర్బన్ కేంద్రాల్లోని ఎస్‌బిఐ సేవింగ్ ఖాతాల్లో కనీస నిల్వలు లేకపోతే నెలకు రూ. 50 (జిఎస్‌టి కాకుండా) చొప్పున, సెమీ అర్బన్, గ్రామీణ ప్రాంతాల్లో నెలకు రూ. 40(జిఎస్‌టి కాకుండా) చార్జీలను వసూలు చేస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ ఛార్జీలను 75శాతం వరకు తగ్గిస్తున్నట్టు ఎస్‌బిఐ ప్రకటించింది. దీని ప్రకారం, ఇకపై మెట్రో, అర్బన్ కేంద్రాల్లోని పొదుపు ఖాతాల్లో కనీస నిల్వలు లేకపోతే రూ. 15(జిఎస్‌టి కాకుండా) చొప్పున, సెమీఅర్బన్ అయితే రూ. 12(జిఎస్‌టి కాకుండా), గ్రామీణ ప్రాంతాల్లోని ఖాతాలకైతే రూ. 10(జిఎస్‌టి లేకుండా) చొప్పున వసూలు చేయనున్నట్టు ఎస్‌బిఐ ప్రకటించింది.

ఆరు సంవత్సరాల విరామం తర్వాత 2017 ఏప్రిల్‌లో ఎస్‌బిఐ కనీస బ్యాలెన్స్ చార్జీలను పునరుద్ధరించింది. ఈ నిర్ణయం తీసుకున్న తర్వాత కనీస నిల్వలపై ఛార్జీల పట్ల విమర్శలు వెల్లువెత్తాయి. కనీస బ్యాలెన్స్ చార్జీల పేరిట ఎస్‌బిఐ రూ.వేల కోట్ల ఆర్జిస్తోందని, కేవలం ఎనిమిది నెలల్లోనే ఎస్‌బిఐ రూ. 1,771 కోట్లు గడించిందని కొందరు ఆరోపించారు. ఈ నేపథ్యంలో ఛార్జీలను తగ్గిస్తూ ఎస్‌బిఐ తాజాగా నిర్ణయం తీసుకుంది. అయితే జన్‌ధన్ ఖాతాలు, బిఎస్‌బిడి(బేసిక్ సేవింగ్ బ్యాంక్ డిపాజిట్స్) ఖాతాలు, పెన్షనర్లు, సామాజిక పథకాల ప్రయోజనాలు పొందేవారు, మైనర్ల ఖాతాలకు కనీస చార్జీల నుంచి మినహాయింపు ఉన్న విషయం తెలిసిందే.

41.16 లక్షల సేవింగ్ ఖాతాలు క్లోజ్

నెలవారీ కనీస బ్యాలెన్స్ మెయింటేన్ చేయనందుకు గాను ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2017–18) ఏప్రిల్–జనవరి మధ్య కాలంలో దాదాపు 41.16 లక్షల సేవింగ్ ఖాతాలను ఎస్‌బిఐ క్లోజ్ చేసింది. ఈమేరకు ఆర్‌టిఐ (సమాచార హక్కు చట్టం) కింద ఎస్‌బిఐ ఈ వివరాలను వెల్లడించింది.

ఎస్‌బిఐ ఖాతాల్లో కనీస బ్యాలెన్స్ లేకపోతే పడే చార్జీలు

మెట్రో, అర్బన్(ఎంఎంబి రూ.3000)	ప్రస్తుత చార్జీ(నెలకు)	ప్రతిపాదిత చార్జీ(నెలకు)
50% లోపు బ్యాలెన్స్ ఉంటే..	రూ.30 + జిఎస్‌టి	రూ.10 + జిఎస్‌టి
50 నుంచి 75% లోపు బ్యాలెన్స్	రూ.40 + జిఎస్‌టి	రూ.12 + జిఎస్‌టి
75 శాతం లోపు బ్యాలెన్స్	రూ.50 + జిఎస్‌టి	రూ.15 + జిఎస్‌టి

సెమి అర్బన్ (ఎంఎంబి రూ.2000)	ప్రస్తుత చార్జీ(నెలకు)	ప్రతిపాదిత చార్జీ(నెలకు)
50% లోపు బ్యాలెన్స్ ఉంటే..	రూ.20 + జిఎస్‌టి	రూ.7.50 + జిఎస్‌టి
50 నుంచి 75% లోపు బ్యాలెన్స్	రూ.30 + జిఎస్‌టి	రూ.10 + జిఎస్‌టి
75 శాతం లోపు బ్యాలెన్స్	రూ.40 + జిఎస్‌టి	రూ.12 + జిఎస్‌టి

గ్రామీణ (ఎంఎంబి రూ.1000)	ప్రస్తుత చార్జీ(నెలకు)	ప్రతిపాదిత చార్జీ(నెలకు)
50% లోపు బ్యాలెన్స్ ఉంటే..	రూ.20 + జిఎస్‌టి	రూ.5 + జిఎస్‌టి
50 నుంచి 75% లోపు బ్యాలెన్స్	రూ.30 + జిఎస్‌టి	రూ.7.50 + జిఎస్‌టి
75 శాతం లోపు బ్యాలెన్స్	రూ.40 + జిఎస్‌టి	రూ.10 + జిఎస్‌టి



రూ. 2,175 కోట్ల అమ్మకం పన్ను స్కాం

ఇండియన్ టెక్నోమాక్ కంపెనీపై కేసు



నహన్(హిమాచల్‌ప్రదేశ్): సిర్‌మౌర్‌లో ఉన్న ఇండియన్ టెక్నోమాక్ కంపెనీ రూ. 2175 కోట్ల అమ్మకపు పన్ను ఎగవేసిందని హిమాచల్‌ప్రదేశ్‌లోని ఎక్సైజ్, పన్ను శాఖ మంగళవారం మోసపు కేసును నమోదు చేసింది. 2009లో ఏర్పాటు చేసిన ఈ కంపెనీ బ్యాంకుకు నకిలీ పత్రాలు చూపి కేంద్ర పన్ను మినహాయింపు పొందింది. 2009 నుంచి 2014 వరకు అమ్మకపు పన్ను కట్టలేదు. తర్వాత ఈ కంపెనీని 2014లో మూసేశారు. నకిలీ పత్రాల ఆధారంగా పెద్ద ఎత్తున రుణాలు పొందేందుకు ఆ కంపెనీ అనేక బ్యాంకులను ఆశ్రయించింది. ఆ కంపెనీ ప్రమోటర్ కనీసం 16 బ్యాంకుల వద్దకు వెళ్లి రుణాలు పొందారని సమాచారం. సిర్‌మౌర్ జిల్లాలోని మజ్రా పోలీస్ స్టేషన్‌లో ఆ కంపెనీపై భారతీయ శిక్షా స్మృతిలోని సెక్షన్ 420, 487,468,470, 471 కింద కేసును నమోదు చేశారు. ఇండియన్ టెక్నోమాక్ కంపెనీ చైర్మనర్, మేనేజింగ్ డైరెక్టర్ రాకేశ్ కుమార్, డైరెక్టర్లు వినయ్ శర్మ, రంజన్ మోహన్, అశ్వనీ సాహులపై కేసును నమోదు చేశారు. 'పోలీసుల దర్యాప్తు అనంతరం విషయాన్ని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఇడి)కి అప్పగిస్తాం' అని నహన్‌లోని అసిస్టెంట్ ఎక్సైజ్ అండ్ ట్యాక్సేషన్ కమిషనర్ జిడి ఠాకుర్ తెలిపారు.

బీమా, మ్యూచువల్ ఫండ్లను ప్రారంభించనున్న పేటీఎం

న్యూఢిల్లీ: ఆన్‌లైన్ పేమెంట్ దిగ్గజం పేటీఎం తన పేమెంట్స్ బ్యాంక్ ద్వారా బీమా, మ్యూచువల్ ఫండ్స్, జనరల్ ఇన్సురెన్స్, అనేక బ్యాంకింగ్ సేవలను ప్రారంభించాలని నిర్ణయించింది. వచ్చే కొద్ది నెలల్లో పేటిఎం కంపెనీ ఈ సేవలను ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తోంది. విజయ్ శేఖర్ శర్మ నేతృత్వంలోని పేటీఎం ఇటీవల పేమెంట్స్ బ్యాంక్ సేవలను ప్రారంభించిన విషయం తెలిసిందే.

తీవ్ర ఒడిదుడుకులు

సెన్సెక్స్ మైనస్‌లో.. నిఫ్టీ ప్లస్‌లో ముగింపు

న్యూఢిల్లీ: క్రితం రోజు రంకెలు వేసిన బుల్.. మంగళవారం ఒడిదుడుకుల మధ్య ఫ్లాట్‌గా ముగిసింది. ఓ వైపు సెన్సెక్స్ నష్టపోతే.. మరోవైపు నిఫ్టీ స్వల్పంగా లాభపడింది. చివరి సమయంలో తీవ్ర హెచ్చుతగ్గులకు గురైన సూచీలు.. ఫ్లాట్‌గా ముగిశాయి. ఫిబ్రవరి నెలలో సిపిఐ ద్రవ్యోల్బణం, జనవరి నెలలో పారిశ్రామికోత్పత్తి వృద్ధి మెరుగవ్వడం వంటి అంశాలు ఇన్వెస్టర్లకు కొంత ఉత్సాహం ఇవ్వడంతో లాభాల్లో పయనించినా.. చివరికి మార్కెట్ డీలాపడింది. సోమవారం భారీ లాభాల నేపథ్యంలో ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణ మొగ్గుచూపడంతో మార్కెట్ నష్టాలతో ప్రారంభమైంది. మార్కెట్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 61.16 పాయింట్ల నష్టంతో 33,856 వద్ద స్థిరపడింది. నేషనల్ స్టాక్ ఎక్స్ చేంజ్ సూచీ నిఫ్టీ 5.45 పాయింట్ల లాభంతో 10,426.85 వద్ద ముగిసింది. పిఎస్‌యు బ్యాంక్, రియాల్టీ, ఫార్మా, మీడియా, మెటల్ రంగాల షేర్లు లాభాల్లో ముగిశాయి. ఐటి, ఎఫ్‌ఎంసిజి షేర్లు నష్టాలతో ముగిశాయి. కీలమైన బ్యాంక్ నిఫ్టీ 74.45 పాయింట్లు లాభపడి 24,738.65 వద్ద స్థిరపడింది. మిడ్‌సెషన్ వరకు పటిష్టమైన లాభాలతో కదిలిన మార్కెట్ అమ్మకాలు పెరగడంతో ఒక్కసారిగా నష్టాలలోకి జారుకున్నాయి. అయితే యూరోపియన్ మార్కెట్ల పాజిటివ్ ట్రేడింగ్ ఫలితంగా చివరకు భారత్ సూచీలు ఫ్లాట్‌గా ముగిసాయి.

5శాతం పతనమైన టిసిఎస్

అనూహ్యంగా ఐటి దిగ్గజం టిసిఎస్(టాటా కన్సెల్టెన్సీ సర్వీసెస్) షేరు భారీగా నష్టపోయింది. ఈ కంపెనీలో టాటా సన్స్ రూ.8,122 కోట్ల (1.25 బిలియన్ డాలర్లు) విలువైన వాటాను బల్క్‌డీల్ రూపంలో అమ్మివేసినట్లు వార్తలు రావడంతో షేరు 5 శాతం పతనమైంది. టిసిఎస్, కొటక్ బ్యాంక్, ఎన్‌టిపిసి, హిందాల్కో, అంబుజా సిమెంట్స్ షేర్లు పతనమయ్యాయి. సన్ ఫార్మా, గెయిల్, ఇన్‌ఫ్రాటెల్, బిపిసిఎల్, హెచ్‌పిసిఎల్ షేర్లు లాభాలను నమోదు చేశాయి.



స్టాక్ మార్కెట్


ఈరోజు మార్కెట్	ముగింపు	మార్పు	%
సెన్సెక్స్	33856.78	–61.16	–0.18%
నిఫ్టీ	10426.85	5.45	0.05%

కరెన్సీ మారక రేట్లు

అమెరికన్ డాలర్	63.28
యూరో	76.12
బ్రిటిష్ పౌండ్	85.87
ఆస్ట్రేలియన్ డాలర్	49.75
కెనెడియన్ డాలర్	50.98
ఎమిరైట్ దిర్హామ్	17.23
స్విస్ ఫ్రాంక్	64.89
చైనీస్ యువాన్	9.75
మలేషియన్ రింగిట్	15.83
న్యూజిలాండ్ డాలర్	45.36
హాంగ్‌కాంగ్ డాలర్	8.09
జపనీస్ యెన్	0.56
కువైట్ దినార్	209.96
సౌతాఫ్రికన్ రాండ్	5.14

బులియన్






బంగారం ధర

నగరం	ధర (రూ / 10 గ్రాములు)		
	22 క్యారట్	24 క్యారట్	మార్పు(%)
చెన్నై	28970	30983.96	–0.14%
ముంబై	29760	31828.88	–0.3%
ఢిల్లీ	29750	31818.18	–0.34%
కోల్‌కతా	29980	32064.17	–0.03%
కేరళ	28150	30106.95	0%
బెంగళూరు	28450	30427.81	–0.35%
హైదరాబాద్	29020	31037.43	–0.31%
గల్ఫ్	140.48	150.25	–0.5%

వెండి ధర (రూ./ కిలో)

నగరం	సోమవారం	ఆదివారం	మార్పు (%)
చెన్నై	41400.00	41500.00	–0.24
ముంబై	41400.00	41500.00	–0.24
ఢిల్లీ	41400.00	41500.00	–0.24
కోల్‌కతా	41400.00	41500.00	–0.24
హైదరాబాద్	41400.00	41500.00	–0.24



కోడిగుడ్లు (100కు) నెక్ రేటు

హైదరాబాద్	330	విశాఖపట్నం	330
వరంగల్	332	చిత్తూరు	362
విజయవాడ	322	చెన్నై	370
గోదావరి	322	బెంగళూరు	365

టాప్ గెయినర్స్ (+)

కంపెనీ పేరు	గరిష్టం	కనిష్టం	ముగింపు ధర	క్రితం ముగింపు	మార్పు	లాభం %
బిపిసిఎల్	468.40	445.55	466.65	446.75	19.90	4.45
హెచ్‌పిసిఎల్	385.50	367.00	382.95	366.75	16.20	4.42
భారతి ఇన్‌ఫ్రాటెల్	350.00	336.00	349.00	339.50	9.50	2.80
యాక్సిస్ బ్యాంకు	534.95	514.65	531.50	519.20	12.30	2.37
గెయిల్	458.00	440.00	455.95	446.45	9.50	2.13
సన్‌ఫార్మా	525.50	512.65	523.30	512.65	10.65	2.08
విప్రో	299.40	292.50	296.60	290.70	5.90	2.03
ఐచర్ మోటార్స్	28,920.00	28,052.00	28,849.35	28,316.90	532.45	1.88
ఐఒసి	412.90	402.00	407.85	400.65	7.20	1.80
ఇండియాబుల్స్	1,249.50	1,210.45	1,231.80	1,210.45	21.35	1.76

టాప్ లూజర్స్ (-)

కంపెనీ పేరు	గరిష్టం	కనిష్టం	ముగింపు ధర	క్రితం ముగింపు	మార్పు	నష్టం %
టిసిఎస్	2,939.70	2,872.00	2,886.80	3,052.15	165.35	5.42
కోటక్ మహీంద్ర	1,108.50	1,078.95	1,083.90	1,100.60	16.70	1.52
హెచ్‌సిఎల్ టెక్	969.00	945.60	957.00	967.65	10.65	1.10
ఎన్‌టిపిసి	170.75	167.30	169.40	171.15	1.75	1.02
కోల్ ఇండియా	298.65	290.00	294.85	297.65	2.80	0.94
అంబుజా సిమెంట్స్	244.40	237.70	238.80	240.85	2.05	0.85
హిందాల్కో	227.95	222.50	226.15	227.65	1.50	0.66
మారుతి సుజుకి	8,848.00	8,691.00	8,756.05	8,810.30	54.25	0.62
లార్సెన్	1,322.95	1,294.05	1,302.75	1,310.05	7.30	0.56
ఎంఅండ్ఎం	741.00	730.45	733.00	737.10	4.10	0.56

బరువు తగ్గాలంటే సిబిఐకి ఫోన్ చేయండి : కార్తీ



న్యూఢిల్లీ : ఐఎన్ఎక్స్ మీడియా కుంభకోణం కేసులో తీహార్ జైలులో ఉన్న కార్తీ చిదంబరం కేంద్ర దర్యాప్తు సంస్థ(సిబిఐ)పై సెటైర్లు వేశారు. బరువు తగ్గాలనుకుంటే వెంటనే సిబిఐకి ఫోన్ చేయండని సలహా ఇచ్చారు. 'బరువు తగ్గాలనుకునే వారు జిమ్‌కు వెళ్లి చెమటోడ్చాల్సిన అవసరం లేదు. కడుపు మాడ్చుకోవాల్సిన అవసరం అంతకన్నా లేదు. సిబిఐ కస్టడీలో ఉంటూ అక్కడి క్యాంటీన్ తిండి తింటే చాలు. వెంటనే బరువు తగ్గిపోతారు. ప్రస్తుతం సిబిఐ కస్టడీలో ఉన్న నేను చాలా తక్కువ తింటున్నాను. ఫలితంగా చాలా బరువు కోల్పోయాను. ఇప్పుడు నేను కొత్త బట్టలు కొనుక్కోవాలి. ఎందుకంటే పాత బట్టలన్ని వదులుగా అయిపోయాయి' అని తెలిపారు. 12 రోజుల పాటు సిబిఐ కస్టడీలో ఉన్న కార్తీ చిదంబరాన్ని సోమవారం తీహార్ జైలుకు పంపించారు. ఈ సందర్భంగా తన భద్రత దృష్ట్యా తీహార్ జైలులో తనకు ప్రత్యేక గదిని, బాత్ రూమ్‌ని కేటాయించాలని కోర్టును అభ్యర్థించారు. అయితే సిబిఐ ప్రత్యేక న్యాయమూర్తి ఆయన అభ్యర్థనను తిరస్కరించారు. ఐఎన్ఎక్స్ కేసులో తన తండ్రి పి. చిదంబరం ఆర్థిక మంత్రిగా ఉన్న సమయంలో ముఖర్జీల ఐఎన్ఎక్స్ మీడియా కంపెనీకి రూ.305 కోట్ల మేర విదేశీ పెట్టుబడులు క్లియరెన్స్ ఇప్పించడం కోసం వారి వద్ద నుంచి రూ. 3 కోట్లకు పైగా ముడుపులు తీసుకున్నట్టు కార్తీ ఆరోపణలు ఎదుర్కొంటున్నారు.

పట్టాలు తప్పుతోంది!

• లోపభూయిష్టంగా రైలు మార్గాల నిర్వహణ • ట్రాక్ పగుళ్ల సమాచారం చేరవేతలో ఆలస్యం • తీవ్రమైన సిబ్బంది కొరత • తూర్పారబట్టిన కాగ్ నివేదిక


న్యూఢిల్లీ : రైలు మార్గాల్లో లోపాలను కొనుగొనేందుకు నిర్వహణ ప్రణాళికలు, తనిఖీ షెడ్యూల్స్, అత్యాధునిక యంత్రాల వినియోగం వంటివి లోపభూయిష్టంగా మారాయి. ఈ నేపథ్యంలో రైలు మార్గాల్లో భద్రతా చర్యలను మరింత పటిష్టంగా చేపట్టాల్సిన అవసరం ఏర్పడింది. ఈ విషయాన్ని కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా (కాగ్) నివేదిక వెల్లడించింది. ఈ నివేదికను మంగళవారం పార్లమెంటులో ప్రవేశపెట్టారు. రైలు మార్గాల నిర్వహణ లోపం కారణంగా దక్షిణ పశ్చిమ రైల్వే, ఉత్తర మధ్య రైల్వే జోన్ (ఎన్‌సిఆర్), తూర్పు మధ్య రైల్వే జోన్ (ఇసిఆర్), దక్షిణ ఈశాన్య రైల్వే జోన్ (ఎస్ఇఆర్), దక్షిణ రైల్వే వంటి ఐదు జోన్‌లలో 2014–15 నుంచి 2016–17 మధ్యకాలంలో 16 ప్రమాదాలు, పట్టాలు తప్పిన ఘటనలు చోటుచేసుకున్నాయని కాగ్ తన నివేదికలో పేర్కొంది. ట్రాక్ బలహీనంగా ఉన్న కారణంగా ఎంపిక చేసిన సెక్షన్లలో 294 శాశ్వత వేగ నియంత్రణ (పిఎస్ఆర్)లను విధించినట్టు పేర్కొంది. 2016 ఏప్రిల్ 1 నుంచి 2017 మార్చి 31 వరకు నిర్వహించిన ఈ ఆడిట్‌లో ఎంపిక చేసిన 29 సెక్షన్లలో ఎక్కువ ట్రాఫిక్ కలిగిన నెట్‌వర్క్ మార్గాలు (హెచ్‌డిఎన్), 8 నాన్ హెచ్‌డిఎన్ మార్గాలపై ప్రధానంగా దృష్టిని కేంద్రీకరించింది. భారతీయ రైల్వేస్‌లోని 37 సెక్షన్లలో ట్రాక్ నిర్వహణ కార్యకలాపాలను మరింత పటిష్టవంతం చేయాల్సిన అవసరాన్ని నివేదిక గుర్తించింది. అలాగే, నిర్దేశించిన సూచనలు, మార్గదర్శకాలను అనుసరించి వీటిని చేయాల్సివుందని సూచించింది. అయితే, రైల్వే అధికారులు తనిఖీలు నిర్వహించడంలో విఫలమవుతున్నారని వివరించింది. ఎన్‌సిఆర్, ఇసిఆర్‌లలో నిర్వహణ ప్రణాళికలు రూపొందించలేదు. ఎస్ఇఆర్ తనిఖీల ద్వారా లోపాలను గుర్తించింది. అయితే, అవసరమైన చర్యలను మాత్రం తీసుకోలేకపోతోంది. తనిఖీలు నిర్వహించే సిబ్బంది వద్ద ఎలాంటి సమాచార సాంకేతిక పరికరాలు లేనందువల్ల లోపాలు, ట్రా క్ పగుళ్ల, ఇతర ప్రమాదాలను వెంటనే సమాచారాన్ని చేరవేయడానికి ఆస్కారం లేకుండా పోతున్నది. 'వివిధ స్థాయిల్లో పరీక్షలు నిర్వహించి లోపాలను గమనించాం, అల్ట్రాసోనిక్ ఫ్లా డిటెక్షన్ (యుఎస్ఎఫ్‌డి) యంత్రాల వినియోగంతో రైళ్లను పరీక్షించడం అనేది నిబంధనల మేరకు జరగడం లేదు' అని నివేదికలో పేర్కొంది. ట్రాక్‌పై రైళ్ల పరుగును మెరుగుపర్చేందుకు, నాణ్యతను పెంచేందుకు ఎలాంటి చర్యలు చేపట్టలేదు. కొన్ని సెక్షన్లలో అయితే ఒకటి నుంచి 22 సంవత్సరాల్లో అసలు జరగనే లేదు. 2014–15 నుంచి 2016–17 మధ్యకాలంలో ఎంపిక చేసిన జోన్లలో 274 ట్రాక్ పగుళ్లు, 465 వెల్డింగ్ పగుళ్లను గుర్తించినట్టు కాగ్ తెలిపింది. ఇదే సమయంలో పట్టాల పగుళ్ల కారణంగా ఏడు ప్రమాదాలు జరిగినట్టు పేర్కొంది.



వివిధ రైల్వే జోన్లలో 22 శాతం ట్రాక్ నిర్వహణ బాధ్యతలు నిర్వర్తించేందుకు అవసరమైన సిబ్బంది కొరత తీవ్రంగా ఉందని కూడా తెలిపింది. అవసరమైన చోట ట్రాక్ నిర్వహణ పనులు చేపట్టాల్సిన సిబ్బందిని మరో చోట వినియోగిస్తుండడంతో పరిస్థితి మరింత అధ్వానంగా మారింది. ట్రాక్ రికార్డింగ్ కార్లు, అల్ట్రాసోనిక్ ఫ్లా డిటెక్షన్ (యుఎస్ఎఫ్‌డి) వంటి యంత్రాలను వినియోగించి నిర్ణీత కాలవ్యవధితో నిర్వహణ, పరిస్థితి పర్యవేక్షణతో పాటు ప్రతిరోజూ సమగ్ర ట్రాక్ నిర్వహణ ప్రణాళికను జోనల్ రైల్వేస్ రూపొందించుకోవాలని నివేదిక సూచించింది. అయితే, ఇలాంటి యంత్రాలను సమకూర్చుకున్న రైల్వేస్ వీటిని కొన్ని సెక్షన్లలో వినియోగిస్తున్నది. జిపిఎస్ యంత్రాలతో కూడిన బృందాలు నిబంధనల మేరకు ట్రాక్‌ల పరిశీలన, తనిఖీలను చేయాల్సిన అవసరం ఉంది. 2018–19 బడ్జెట్‌లో రైల్వేస్‌లో ట్రాక్ తనిఖీ, మరమ్మతు, నిర్వహణ సహా భద్రతకు సంబంధించిన పనుల కోసం ప్రభుత్వం రూ.7267 కోట్లను కేటాయించింది. గత బడ్జెట్‌తో పోలిస్తే రూ.1933 కోట్లు ఎక్కువ. ప్రమాదాల నివారణకు ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను ఈ కేటాయింపులు సూచిస్తున్నాయి.

ఆధార్ గడువు పొడిగింపు

తుది తీర్పు వెలువడేంత వరకు అనుసంధానం వ్యవధి



న్యూఢిల్లీ: ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య 'ఆధార్' అనుసంధానం గడువుపై సుప్రీంకోర్టు కీలక తీర్పునిచ్చింది. ఇప్పటి వరకు మార్చి 31 వరకు ఉన్న గడువును నిరవధికంగా పొడిగించింది. ప్రధాన న్యాయమూర్తి దీపక్ మిశ్రా నేతృత్వంలో న్యాయమూర్తులు ఎ.కె.సిక్రీ, ఖన్విల్కర్, చంద్రచూడ్, అశోక్ భూషణ్‌తో కూడిన ఐదుగురు న్యాయనిర్ణేతల రాజ్యాంగ ధర్మాసనం, ఆధార్ చట్టానికి ఉన్న రాజ్యాంగబద్ధ విలువను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై తుది విచారణ పూర్తయ్యేంత వరకు ఆధార్ అనుసంధానానికి ఎలాంటి గడువులేదని తేల్చి చెప్పింది. బ్యాంకు ఖాతాలు, మొబైల్ వంటి సేవలకు ఆధార్ అనుసంధానం తప్పనిసరి కాదని తేల్చి చెప్పింది. సంక్షేమ పథకాలకు ఆధార్‌ను అనుసంధానించడాన్ని తప్పనిసరి చేస్తూ అందుకు గడువును మార్చి 31 వరకు పొడిగిస్తూ గత ఏడాది డిసెంబర్ 15న సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. ఆధార్ లేని కారణంగా కొందరికి ప్రజాపంపిణీ సరుకులు అందక ఆకలి చావులకు గురయ్యారని ఫిబ్రవరి 22న కర్నాటక హైకోర్టు మాజీ జడ్జి కె.ఎస్. పుట్టస్వామి సుప్రీంకోర్టుకు విన్నవించారు. దీనికి ముందు ఎలాంటి చట్టం లేకుండానే పౌరుల నుంచి బయోమెట్రిక్ వివరాలు సేకరించారన్న ఫిర్యాదును సర్వోన్నత న్యాయస్థానం పరిశీలించింది. అయితే అభ్యంతరాలను తుడిచేసేందుకు కేంద్ర ప్రభుత్వం 2016లో చట్టాని తెచ్చింది. కానీ 2009 నుంచే ఆధార్ వివరాలు సేకరించారన్నది ఇక్కడ గమనార్హం. ఏది ఏమైనప్పటికీ ఆధార్ తప్పనిసరి, ఆధార్ గోప్యతపై దాఖలైన అనేక పిటిషన్లను విచారించిన సుప్రీంకోర్టు మంగళవారం అనుసంధానం గడువును పొడగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. అంతేకాక బ్యాంకు ఖాతా, మొబైల్, తత్కాల్ పాస్‌పోర్ట్ వంటి సేవలకు ప్రత్యేక గుర్తింపు సంఖ్య ఆధార్ తప్పనిసరి కాదని స్పష్టం చేసింది. అయితే ప్రభుత్వ సేవలు పొందడానికి ఆధార్ కచ్చితమా, లేదా? అనే అంశంపై అనేక స్వచ్ఛంద సంస్థలు దాఖలు చేసిన పిటిషన్లపై సుప్రీంకోర్టులో ఇంకా వాదనలు కొనసాగుతున్నాయి.

ఇస్రో కీలక కంప్యూటర్ హ్యాక్

'ఎక్స్‌ట్రీమ్ రాట్ ' మాల్వేర్ చొరబాటు



న్యూఢిల్లీ: భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో)కు చెందిన ఓ కీలక కంప్యూటర్ హ్యాకర్ల చేతికి చిక్కింది. ఈ విషయాన్ని భారత్, ఫ్రాన్స్‌లకు చెందిన పరిశోధకులు ధ్రువీకరించారు. ఈ కంప్యూటర్ ద్వారా ఇస్రో కమాండ్ రాకెట్ లాంఛర్ వ్యవస్థకు సంబంధించిన కీలక సమాచారం వీరిచేతికి చిక్కిఉంటుందని అనుమానిస్తున్నారు. 'ఎక్స్‌ట్రీమ్ రాట్' పేరుతో పిలిచే ఈ మాల్వేర్‌ను 2017 డిసెంబర్‌లో ఇస్రోలోని ఒక సర్వర్‌లో కనుగొన్నారు. దీనిని తొలగించేందుకు ఫ్రాన్స్‌కు చెందిన పరిశోధకుడు రాబర్ట్ బాప్టిస్ట్‌ను పిలిపించారు. అయితే ఈ మాల్‌వేర్ సర్వర్ల వ్యవస్థలోకి పూర్తిగా ప్రవేశించలేదని ఆయన తేల్చారు. ప్రస్తుతానికి ఆ పోర్టును తాత్కాలికంగా మూసేశారు.

ట్రాకింగ్ వ్యవస్థలోకి..: అంతరిక్షంలోని ఉపగ్రహాలను ట్రాక్ చేసే ఇస్రో టెలిమెట్రీ, ట్రాకింగ్ అండ్ కమాండ్ నెట్‌వర్క్ (ఇస్‌ట్రాక్)లో దీనిని కనుగొన్నారు. ఇస్‌ట్రాక్‌ను ఇస్రో ప్రయోగించే ఉపగ్రహాలను పరిశీలించడా నికి, రాకెట్ల ప్రయోగానికి ఉపయోగిస్తారు. ఉప గ్రహాలను ప్రయోగించే సమయంలో రాకెట్లు విడిపోవడానికి ఉపయోగించే కంప్యూటర్‌ను దీనికి అనుసంధానిస్తుంటారు. శోధన్ సెర్చ్ ఇంజిన్‌ను ఉపయోగించినప్పుడు ఈ వైరస్ దాడిచేసే అవకాశం ఉందని భావిస్తున్నారు.

ఎక్స్‌ట్రీమ్ రాట్ అంటే..: వాణిజ్య అవసరాలకు వినియోగించే రిమోట్ యాక్సెస్ ట్రోజెన్‌ను 'ఎక్స్‌ట్రీం రాట్ 'అంటారు. హ్యాకర్లు గూఢచర్య వ్యవహారాలకు దీనిని విని యోగిస్తారు. ఇటువంటి చాలా రాట్లు ఆన్‌లైన్‌లో ఉచితంగా, విక్రయానికి అందుబాటులో ఉంటా యి. వీటిని అత్యధికంగా డార్క్‌నెట్‌లో కొనుగోలు చేస్తారు. ఇవి చొరబడ్డ కంప్యూటర్లలోని కీలక సమాచారాన్ని , యాక్సెస్‌ను హ్యాకర్లకు విక్రయించేస్తాయి. దీంతో దీనిని కొనుగోలు చేసిన వారు హ్యాకర్ ఇచ్చిన సమాచారంతో ఏమైనా చేసే పరిస్థితి నెలకొంటుంది. ఈ మాల్‌వేర్లు సాధారణంగా విద్యుత్తు, పెట్రోలియం రిఫైనింగ్ వ్యవస్థలపై దాడి చేస్తుంటాయి.

విపక్ష నేతలకు సోనియా విందు



న్యూఢిల్లీ: యుపిఎ చైర్‌పర్సన్ సోనియా గాంధీ మంగళవారం రాత్రి 20 మంది విపక్ష నేతలకు విందు ఇచ్చారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో బిజెపిని ఓడించేందుకుగాను ఐక్య ఫ్రంట్‌ను ఏర్పాటు చేసే ఉద్దేశంతోనే ఈ విందు ఏర్పాటు చేసి ఉంటారని భావిస్తున్నారు. బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎను ఓడించడానికి ప్రతిపక్షాలను ఐక్యపరిచేందుకు చేసిన ప్రయత్నంలో భాగమే ఈ విందు. ఈ విందుకు ఎన్‌సిపి, ఆర్‌జెడి, సమాజ్‌వాది పార్టీ, బహుజన్ సమాజ్ పార్టీ, తృణమూల్ కాంగ్రెస్, డిఎంకె, వామపక్షాలు, ఇతర పార్టీ నాయకులు హాజరయ్యారయ్యారు. హాజరైన ప్రముఖులలో శరద్ పవార్(ఎన్‌సిపి), రామ్ గోపాల్ యాదవ్(ఎస్‌పి), సతీశ్ చంద్ర మిశ్రా(బిఎస్‌పి), మాజీ ముఖ్యమంత్రులు ఒమర్ అబ్దుల్లా, బాబులాల్ మరాండీ, హేమంత్ సోరెన్, మాంఝీ, శరద్ యాదవ్(జెడియు), అజిత్ సింగ్(ఆర్‌ఎల్‌డి),లాలూ ప్రసాద్ సంతానం తేజస్వీ యాదవ్, మిసా భారతీ, సుదీప్ బందోపాధ్యాయ(టిఎంసి), డి.రాజా(సిపిఐ–ఎం), మహ్మద్ సలీమ్(సిపిఐ–ఎం), కనిమొళి(డిఎంకె), బద్రుద్దీన్ అజ్మల్(ఎఐయుడిఎఫ్) కేరళ కాంగ్రెస్ నాయకులు, కుపేందర్ రెడ్డి(జెడి–ఎస్) ఉన్నారు. సోనియా విందుకు టిడిపి, బిజెడి, టిఆర్ఎస్ నాయకులను ఆహ్వానించలేదు. 10 జన్‌పథ్ నివాసంలో సోనియా ఈ విందునిచ్చారు. ఇదిలా ఉండగా ఈ విందును రాజకీయ ఉద్దేశంతో ఇవ్వలేదని, ప్రతిపక్షాల మధ్య స్నేహ, సామరస్యాలను సాధించడానికే ఇచ్చారని కాంగ్రెస్ సమాచార ఇన్‌ఛార్జి రణ్‌దీప్ సూర్జేవాలా చెప్పారు. దేశంలో నెలకొన్న రాజకీయ పరిస్థితులు విందులో ప్రస్తావనకు వచ్చాయన్నారు.

2025 నాటికి టిబిని తరిమికొడదాం : ప్రధాని మోడీ

ముంబయి: ప్రపంచ వ్యాప్తంగా 2030 నాటికి క్షయ వ్యాధి (టిబి) ని నిర్మూలించేందుకు లక్ష్యంగా నిర్దేశించారు. అయితే భారత్‌లో అంతకు ఐదేళ్ల ముందుగానే అంటే 2025 నాటికి ఈ వ్యాధిని తరిమికొట్టాలి' అని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిలుపునిచ్చారు. దేశంలో టిబి నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వాలు కీలక భూమిక పోషించాలని అన్నారు. మంగళవారం ఆయన టిబి నిర్మూలనపై అవగాహన ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిబి నిర్మూలనలో ఖ్యాతిగాంచిన వైద్యులు, వర్కర్లు ముందుకు వచ్చి సాయపడాలని కోరారు. అని రాష్ట్రాల సహకారంతోనే టిబి నిర్మూలన సాధ్యపడుతుందని, ఈ కార్యక్రమంలో పాల్గొనాలని తాను అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు లేఖలు రాశానని ప్రధాని చెప్పారు. దేశంలో అంటువ్యాధుల్లో కెల్లా టిబి నివారణ సాధ్యమైనదని, నిరుపేదలు ఎక్కువగా ఈ వ్యాధి బారిన పడుతున్నారని అన్నారు.

65 విమాన సర్వీసులను రద్దు చేసిన ఇండిగో, గోఎయిర్

ముంబయి: విమానయాన సంస్థ ఇండిగో, గోఎయిర్‌లు మంగళవారం నాడు దేశీయంగా 65 విమానాలను రద్దు చేశాయి. విమానయాన నియంత్రణ సంస్థ (డిజిసిఎ) ప్రాట్, ట్నీ ఇంజిన్ల వైఫల్యాల నేపథ్యంలో ఎ320 నియో విమానాలను నిలిపివేస్తోంది. ఇప్పటికే ఇండిగోకు చెందిన 8 విమానాలను, గో ఎయిర్ సంస్థ నిర్వహిస్తున్న 3 విమానాలను డిజిసిఎ నిలిపేసింది. విమానాల నిలిపివేత ఇంకా కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో గురుగ్రామ్‌కు చెందిన ఇండిగో మంగళవారం దేశీయంగా తిరగాల్సిన 47 విమానాలను, గోఎయిర్‌లు 18 విమానాలను రద్దు చేసుకున్నట్టు పిటిఐకు తెలిపాయి. ఢిల్లీ, ముంబయి, హైదరాబాద్, చెన్నై, కోల్‌కతా, బెంగళూరు, పాట్నా, శ్రీనగర్, భువనేశ్వర్, అమృత్‌సర్, గువహటి తదితర నగరాల నుంచి వెళ్లాల్సిన విమానాలు కొన్ని రద్దయ్యాయి. అహ్మదాబాద్ నుంచి కోల్‌కతాకు 186మందితో వెళ్లిన ఎ320 నియో విమానం గాల్లోకి ఎగిరిన అనంతరం ఇంజిన్లలో ఒకటి విఫలం కావడంతో అత్యవసరంగా వెనక్కి మళ్లించారు. బయల్దేరిన 40 నిమిషాల్లోనే తిరిగి అహ్మదాబాద్ చేరుకుంది. ప్రయాణికులంతా సురక్షితంగా ఉన్నారు. ఈ ఘటన జరిగిన కొన్ని గంటల్లోనే డిజిసిఎ ప్రాట్, విట్నీ ఇంజిన్ల వైఫల్యాలున్న ఎ320 నియో విమానాలు నిలిపివేత ప్రారంభించింది. ఈఎస్ఎన్450 కన్నా ఎక్కువ ఉన్న పి డబ్ల్యు1100 ఇంజిన్లు కలిగిన ఎ320 నియో విమానాలను తక్షణమే నిలిపేయాలని సోమవారం డిజిసిఎ ఆదేశించిన విషయం తెలిసిందే.

విజూ... రైతు విజేత

'మహా'ర్యాలీ సక్సెస్ ఘనత ఈయనదే



కొచ్చి : మహారాష్ట్రలో ఎలాంటి హింసకు తావులేకుండా శాంతియుతంగా వేలాది మంది రైతులు 180 కిలో మీటర్ల మేరకు నిర్వహించిన ర్యాలీని గురించి ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చించుకుంటున్నారు. ఇంతటి పేరు ప్రఖ్యాతులు సాధించిన ఈ యాత్రకు అసలు నేతృత్వం వహించింది ఎవరనే దానిపై అందరి దృష్టి మరలింది. చిన్నప్పటి నుంచి రైతుల పోరాటాన్ని గురించి వింటూ పెరిగిన విజూ కృష్ణన్ (44) దీనికి నాయకత్వం వహించారు. మహారాష్ట్రలో 50వేలమంది రైతుల 'లాంగ్‌మార్చ్' వెనుక ప్రధాన పాత్ర పోషించింది ఆయనే. ఏడు దశాబ్దాల తర్వాత నాటి నాటి మలబార్ రైతు తిరుగుబాటును తలపించేరీతిలో నాసిక్ నుంచి ముంబై వరకు ఆయన ఆధ్వర్యంలో అశేషమైన రైతులు నిర్వహించిన పాదయాత్ర యావత్ దేశం దృష్టిని ఆకర్షించింది. పేద, ఆదివాసీ రైతులు తమ హక్కుల కోసం గర్జిస్తూ నిర్వహించిన ఈ లాంగ్‌మార్చ్ విజయవంతమైంది. తమ హక్కుల కోసం పోరాడేందుకు రైతులందరినీ ఏకతాటికి తెచ్చిన విజూ కృష్ణన్ అఖిల భారత కిసాన్ సభ (ఎఐకెఎస్) జాయింట్ సెక్రెటరీ. కేరళలోని కన్నూర్ జిల్లా కరివెల్లూరు విజూ స్వగ్రామం. విజూ కృష్ణన్ జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ స్టూడెంట్ యూనియన్‌కు అధ్యక్షుడిగా పనిచేశారు. ఎస్ఎఫ్ఐలో చురుకైన నేతగా పేరొందారు. ప్రస్తుతం ఎఐకెఎస్ జాయింట్ సెక్రటరీగా కొనసాగుతున్నారు. సిపిఐ(ఎం) కేంద్ర కమిటీలో అత్యంత పిన్నవయస్కుడు కూడా విజూనే. ప్రత్యేక ఆహ్వానితుడిగా సెంట్రల్ కమిటీలో ఆయన సేవలు అందిస్తున్నారు. భారత వ్యవసాయ ఆర్థిక వ్యవస్థ మార్పులపై డాక్టరేట్ చేశారు. బెంగుళూరు సెయింట్ జోసెఫ్ కాలేజీ పొలిటికల్ సైన్స్ విభాగం అధిపతిగా కొన్నాళ్లు విధులు నిర్వర్తించారు.

వాళ్లు రైతులు కాదు.. మావోయిస్టులు

పూనం మహాజన్ వివాదాస్పద వ్యాఖ్య



ముంబయి : మహారాష్ట్రలో రైతులు నిర్వహించిన లాంగ్ మార్చ్‌పై బిజెపి యువజన విభాగం చీఫ్, ఎంపి పూనమ్ మహాజన్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. రైతులను మావోయిస్టులుగా అభివర్ణించారు. 'వాళ్లంతా మావోయిస్టులు. వారిని సమర్థించేవారంతా పట్టణాల్లో నివసించే మావోయిస్టులు' అని వ్యా ఖ్యానించారు. ఈ అంశంపై ప్రతిపక్షాలు తీ వ్రంగా స్పందించిన వెంటనే క్షమాపణలు చెప్పాలని, ఆమెపై బిజెపి చర్యలుతీసుకోవాలని డిమాండ్ చేశాయి. పూనమ్ మహాజన్ వ్యాఖ్యల ద్వారా ప్రజల పట్ల బిజెపి వైఖరి మరోసారి తేటతెల్లం అయిందని ఎన్‌సిపి ఎంఎల్‌ఎ జయంత్ పాటిల్ అన్నారు. ఎవరైనా తమ హక్కుల కోసం పోరాటం చేస్తే వారిని మావోయిస్టులు, నక్సలైట్లుగా చిత్రీకరించడం ఆ పార్టీకి కొత్తేమీ కాదన్నారు. మహారాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు అశోక్ చవాన్ పూనమ్ వ్యాఖలపై మండిపడ్డారు. దేశానికి అన్నం పెట్టే రైతులను అవమానించడం అమానుషమని విమర్శించారు. ప్రజల సమస్యలు పట్టించుకోకుండా కేవలం వివాదాలకే ప్రాధాన్యమిస్తున్న ఇటువంటి ప్రభుత్వాన్ని తానెక్కడా చూడలేదని ఎద్దేవా చేశారు.

బడ్జెట్‌పై ఆర్మీ అసంతృప్తి

న్యూఢిల్లీ : పఠాన్‌కోట్, యురి ఉగ్రవాద దాడుల అనంతరం అత్యవసరంగా మందుగుండు సామగ్రిని కొనుగోలు చేసేందుకు, చైనా సరిహద్దు వెంబడి వ్యూహాత్మక రహదారులను నిర్మించుకునేందుకు అవసరమైన నిధులు తమ వద్ద లేవని భారత సైన్యం వెల్లడించింది. రక్షణ రంగానికి 2018–19 ఆర్థిక సంవత్సరంలో బడ్జెట్ కేటాయింపులపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఎదుట తన అసంతృప్తిని తెలిపింది. నిధుల లేమి సామర్థ్యాలను దెబ్బతీస్తోందని పార్లమెంటరీ ప్యానెల్‌కు తెలియజేసింది. పాకిస్థాన్, చైనాల నుంచి యుద్ధం ముప్పు ఉందని, ఈ సమయంలో మిలటరీని ఆధునీకరించడం, సామర్థ్యాలను పెంపొందించుకోవడం అనేది సమస్యగా మారిందని వ్యాఖ్యానించింది. '2018–19 మా ఆశలను నిర్వీర్యపర్చింది' ఆర్మీ వైస్ చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ శరత్ చంద్ పార్లమెంటరీ ప్యానెల్‌కు తెలిపారు. సైన్యానికి కేటాయింపులు పెరగాల్సివుందని అన్నారు.

కల్తీమద్యం తాగి నలుగురు మృతి

గజియాబాద్ : కల్తీ మద్యాన్ని సేవించి నలుగురు మృతి చెందిన ఘటన ఖోడా పోలీసుస్టేషన్ పరిధిలోని శంకర్ విహార్ కాలనీలో మంగళవారం చోటుచేసుకుంది. సందీప్, అశోక్, అవినాశ్, రవీందర్, శ్రీనివాస్‌లు మద్యాన్ని సేవించి, అపస్మారక స్థితిలో పడిపోయారని సీనియర్ పోలీసు సూపరింటెండెంట్ హెచ్ఎన్ సింగ్ తెలిపారు. వారిని ఆసుపత్రికి తరలించగా, సందీప్, అశోక్, అవినాశ్‌లు చనిపోయినట్టు వైద్యులు నిర్ధారించారు. రవీందర్, శ్రీనివాస్‌లకు చికిత్స అందిస్తుండగా, రవీందర్ మృతి చెందాడు. కాగా, ఘటన జరిగిన వెంటనే స్పందించకుండా బాధ్యరాహిత్యంతో విధులు నిర్వర్తించిన ఎస్‌హెచ్ఓ ధురువ్ భూషణ్, పోలీసు పోస్టు ఇన్‌చార్జి రాం సమాజ్ రాణా, బీట్ కానిస్టేబుల్ రజ్‌బీర్‌సింగ్, మహ్మద్ అస్ఘర్‌లను సస్పెండ్ చేసినట్టు సూపరింటెండెంట్ హెచ్ఎన్ సింగ్ తెలిపారు.

కాలేజీలో లెక్చరర్ కాల్చివేత

సోనిపట్ : హర్యానాలో దారుణ ఘటన చోటు చేసుకుంది. సోనిపట్ జిల్లా ఖర్ఖోడాలోని ఓ కాలేజీలో కాంట్రాక్టు లెక్చరర్ మంగళవారం దారుణ హత్యకు గురయ్యారు. ఈ చర్యకు పాల్పడింది ఓ విద్యార్థేనని పోలీసులు అనుమానిస్తున్నారు. హత్యకు గురైన లెక్చరర్ రాజేష్ మాలిక్ వయసు 35–40 ఏళ్ల మధ్య ఉంటుందని పోలీసులు పేర్కొన్నారు. నిందితుడిని గుర్తించాల్సి ఉందని, అయితే రాజేష్ లెక్చరర్‌గా పనిచేస్తున్న కళాశాలకు చెందిన విద్యార్థేనని తాము విశ్వసిస్తున్నామని చెప్పారు. హత్య వెనుక ఉన్న కారణాలు ఏమిటనే ఇంకా తెలియాల్సి ఉందన్నారు. కాలేజీ ఆవరణలోనే ఆ యువకుడు లెక్చరర్‌పై తుపాకీతో మూడు నాలుగు రౌండ్లు కాల్పులు జరిపాడని ఓ పోలీసు అధికారి వెల్లడించారు. ఒక్క బుల్లెట్ నేరుగా మాలిక్ ఛాతికి తిగలగా చికిత్స పొందుతూ లెక్చరర్ మరణించారని ఆయన తెలిపారు. కాల్పుల అనంతరం నిందితుడు పరారయ్యాడన్నారు. ఘటనపై దర్యాప్తు చేస్తున్నామన్నారు.

కారుణ్య మరణాన్ని ప్రసాదించండి

రాష్ట్రపతికి ఓ తల్లి, కుమార్తె విజ్ఞప్తి

కాన్పూర్ : కండరాల బలహీనత వ్యాధితో బాధపడుతున్న తమకు కారుణ్య మరణాన్ని ప్రసాదించాలని ఓ మహిళ, తన 33 ఏళ్ల కుమార్తె రాష్ట్రపతి రాంనాధ్ కోవింద్‌ను విజ్ఞప్తి చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌కు చెందిన శశి మిశ్రా (59), కుమార్తె అనామిక మిశ్రాలు ఈ మేరకు రాష్ట్రపతికి లేఖలు రాశారు. 'ఈ లేఖలను నేరుగా రాష్ట్రపతి కార్యాలయానికి పంపాం' అని నగర మేజిస్ట్రేట్ రాజ్ నారాయణ్ తెలిపారు. కాగా, తమకు కారుణ్య మరణాన్ని ప్రసాదించాలని, లేదా తమ వైద్య ఖర్చుకు ఆర్థిక సాయాన్ని అందజేయాలని కోరుతూ రాష్ట్రపతి కోవింద్, భారత ప్రధాన న్యాయమూర్తి దీపక్ మిశ్రాలకు లేఖలు రాసినట్టు అనామిక మిశ్రా తెలిపారు. 'నా తండ్రి గంగ మిశ్రా కూడా ఇదే వ్యాధితో బాధపడుతూ 15 ఏళ్ల క్రితం చనిపోయారు. ఆయన మరణంతో మా బాగోగులు చూసేవారు లేరు. నా తల్లికి కూడా ఈ వ్యాధి సోకినట్టు 1985లో తెలిసింది' అని ఆమె పేర్కొంది.

కార్చిచ్చులో 11కు చేరిన మృతులు



థేని : తమిళనాడు థేని జిల్లాలో పర్వతారోహణకు వెళ్లి కార్చిచ్చులో చిక్కుకుని మృతి చెందిన వారి సంఖ్య 11కు చేరింది. పర్వతారోహణకు వెళ్లిన కొందరు ఆదివారం కార్చిచ్చులో చిక్కుకున్న విషయం తెలిసిందే. అగ్గికి ఆహుతై సోమవారం నాటికి పది మంది మరణించగా, తాజాగా మదురైలోని ప్రభుత్వ రాజాజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మరో వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. దీంతో మృతుల సంఖ్య మంగళవారం నాటికి 11కు చేరుకుంది. ఈ ఘటనలో ఓ అటవీ అధికారి సస్పెండ్ కాగా, టూర్ గైడ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. పర్వతారోహణకు వెళ్లిన వారందరి ఆచూకి లభ్యం కావడంతో గాలింపు చర్యలను నిలిపివేసినట్లు అధికార వర్గాలు పేర్కొన్నాయి. కార్చిచ్చు సమయంలో విధుల్లో ఉన్న అధికారి జైసింగ్‌ను అటవీ శాఖ సస్పెండ్ చేసినట్లు అధికారులు తెలిపారు. అదే విధంగా 36 మంది గల ట్రెక్కింగ్ గ్రూపుకు నాయకత్వం వహించిన టూర్ గైడ్ రంజిత్ (30)ను సోమవారం రాత్రి అదుపులోకి తీసుకున్నారు. ఇదిలా ఉండగా స్థానిక రైతులు పెట్టిన మంటలు వ్యాపించడం వల్లే ట్రెక్కింగ్‌కు వెళ్లిన 11 మంది ప్రాణాలు కోల్పోయారని చెన్నై ట్రెకింగ్ క్లబ్ (సిటిసి) ఆరోపించింది.

లోయలో పడ్డ బస్సు, 13 మంది మృతి

నైనిటాల్: ఉత్తరాఖండ్‌లో మంగళవారం ఘోర ప్రమాదం సంభవించింది. ఆల్మోరా జిల్లా టోటం గ్రామ సమీపంలో ఓ ప్రైవేటు బస్సు 150 ఫీట్ల ఎత్తులో నుంచి లోయలో పడిపోయింది. ఈ ఘటనలో 13 మంది దుర్మరణం పాలయ్యారు. మరో 11 మందికి గాయాల య్యాయి. ఈ ప్రమాదం ఉదయం 8 గంటల ప్రాంతంలో చోటు చేసుకోగా, ఈ సమయంలో బస్సులో ప్రయాణికులు కిక్కిరిసి ఉన్నారు. 13 మంది మృతుల్లో 9 మందిని గుర్తించారు. అందులో ఇద్దరు మహిళలు కూడా ఉన్నారు. తమకు సమాచారం అందిన వెంటనే ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలను ప్రారంభించామని ఆల్మోరా జిల్లా ఎస్‌పి బి. రేణుకా దేవి స్పష్టం చేశారు. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించామని, పరిస్థితి తీవ్రంగా ఉన్న వారిని అక్కడి నుంచి హల్ద్‌వానిలోని పెద్దాసుపత్రికి తరలించినట్లు ఆమె చెప్పారు. బస్సు ప్రమాదానికి గల కారణాలను తెలుసుకునేందుకు దర్యాప్తును ప్రారంభించామన్నారు. కాగా, రాష్ట్ర విపత్తు స్పందన దళంతో సహా జిల్లా అధికారులు, పోలీసు బృందాలు ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యల్లో నిమగ్నమయ్యాయి. బస్సు ఆల్మోరాలోని దెఘాట్‌కు నుంచి నైనిటాల్ జిల్లాలోని రామ్‌నగర్‌కు వెళ్తుండగా ఈ దుర్ఘటన సంభవించింది. ఘటన జరిగిన నిమిషాల వ్యవధిలోనే స్థానికులు, ఆ ప్రాంతం గుండా వెళ్లే వారు పోలీసుల కంటే ముందే ప్రమాదస్థలికి చేరుకొని బాధితులకు సహాయ సహకారాలు అందించారు.

నేపాల్ అధ్యక్షురాలిగా భండారీ తిరిగి ఎన్నిక



ఖాట్మండు: నేపాల్ అధ్యక్ష ఎన్నికల్లో ప్రస్తుత అధ్యక్షురాలు బిద్యాదేవి భండారీ మంగళవారం రెండోసారి ఎన్నికయ్యారు. నేపాలీ కాంగ్రెస్ నేత కుమారి లక్ష్మీ రాయ్‌పై ఆమె భారీ మెజార్టీతో గెలుపొందారు. 2015లో మొదటి మహిళా అధ్యక్షురాలుగా బాధ్యతలు స్వీకరించిన 56 ఏళ్ల భండారీకి వామపక్ష కూటమి సిపిఎన్–యుఎంఎల్, సిపిఎన్ (మావోయిస్టు సెంటర్), సంఘీయ సమాజ్‌బాదీఫోరంనేపాల్, తదితర పార్టీలు మద్దతు ప్రకటించాయి. సిపిఎన్–యుఎంఎల్‌కు 148 మంది ఎంపిలు, 243 మంది ప్రావిన్షియల్ అసెంబ్లీ సభ్యుల మొత్తం ఓట్లు 23,356 , సిపిఎన్ (మావోయిస్టు సెంటర్)కు 65 మంది ఎంపిలు, 108 మంది ప్రావిన్షిల్ అసెంబ్లీ సభ్యులకు చెందిన 10,319 ఓట్లు ఉన్నాయి. నేపాలీ కాంగ్రెస్‌కు 76 మంది ఎంపిలు, 113 మంది ప్రావిన్షియన్ అసెంబ్లీ సభ్యులకు చెందిన 11,428 ఓట్లు ఉన్నాయి. సంఘీయ సమాజ్‌బాదీఫోరంనేపాల్, తదితర పార్టీలు భండారీకి మద్దతివ్వడంతో 26,921 ఆమె ఓట్లతో సునాయాసంగా తిరిగి ఎన్నికయ్యారు. నేపాల్ అధ్యక్ష ఎన్నికల్లో పార్లమెంట్ సభ్యులు, ప్రావిన్షియల్ సభ్యులు ఓటర్లుగా ఉంటారు.

పిఎంఎల్-ఎన్ చీఫ్‌గా షాబాజ్ షరీఫ్

ఇస్లామాబాద్: పాకిస్థాన్ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ చిన్న తమ్ముడు, పంజాబ్ ముఖ్యమంత్రి షాబాజ్ షరీఫ్ మంగళవారం పాకిస్థాన్ ముస్లిం లీగ్‌నవాజ్ (పిఎంఎల్–ఎన్) చీఫ్‌గా ఎన్నికయ్యారు. పనామా కుంభకోణంతో సంబంధాలు ఉండటంతో నవాజ్ షరీఫ్‌ను పాక్ సుప్రీంకోర్టు అనర్హుడుగా ప్రకటించింది. అప్పటి నుంచి తాత్కాలిక అధ్యక్షుడుగా షాబాజ్ కొనసాగుతున్నారు. జనరల్ కౌన్సిల్ సమావేశంలో ఇతరులెవ్వరూ నామినేషన్ వేయకపోవడంతో ఆయన ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ అన్న స్థానంలో తానుంటానని ఎప్పుడు ఆలోచించలేదన్నారు. ఈ సమావేశానికి నవాజ్ షరీఫ్ కూడా హాజరయ్యారు. నవాజ్ షరీఫ్, తన తమ్ముడికి చట్టబద్ధంగా అధికారం అప్పగించి తానే నిర్ణయాధికారం చేసే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

హామీలకు కట్టుబడితేనే ట్రంప్-కిమ్ సమావేశం: వైట్‌హౌస్

వాషింగ్టన్: క్షిపణులు, అణు కార్యక్రమాలపై తన హామీలకు ఉత్తర కొరియా కట్టుబడితేనే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఉత్తర కొరియా నేత కిమ్ జోంగ్ ఉన్ మధ్య సమావేశం సాధ్యపడుతుందని వైట్ హౌస్ స్పష్టం చేసింది. గత వారం దక్షిణ కొరియా జాతీయ భద్రతా సలహాదారు నేతృత్వంలో ప్రతినిధుల బృందం సమావేశానికి ట్రంప్‌కు కిమ్ పంపించిన ఆహ్వానాన్ని అందజేసింది. అయితే దానికి ట్రంప్ వెంటనే అంగీకారం తెలిపి ప్రపంచ దేశాలని ఆశ్చర్యపరిచారు. క్షిపణుల పరీక్షలు జరపబోమని, అణు రహిత దేశంగా ఉండేందుకు కట్టుబడతామని కిమ్ వాగ్దానం చేశారు. ఇదిలా ఉండగా ఉత్తరకొరియాకు సంబంధించిన పురోగతి వివరాలను ఐక్యరాజ్యసమితిలోని అమెరికా రాయబారి నిక్కీహేలీ, అమెరికా జాతీయ భద్రతా సలహాదారు హెచ్.ఆర్. మెక్‌మాస్టర్ ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి సభ్యులకు వివరించారు.

రోడ్డు ప్రమాదంలో 38మంది మృతి

అడ్డీస్ అబాబా: ఉత్తర ఇథియోపిలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. అహంహర రాష్ట్రంలో ఎత్తైన గట్టు మీది నుంచి వెళ్తున్న బస్సు అదుపు తప్పి కింద పడిపోవడంతో 38 మంది మృతి చెందారని అధికారులు తెలిపారు. మృతుల్లో 10 మంది మహిళలున్నారు. 10 మందికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన సోమవారం చోటు చేసుకుందని అహంహర అధికార ప్రతినిధి నిగుస్సు తిలహెన్ తెలిపారు. మృతులు సమీప పట్టణానికి చెందిన వారీగా అధికారులు తెలిపారు. ఇథోపియా ఆఫ్రికా ఖండంలో అత్యధిక జనాభా గల రెండో పెద్ద దేశం . వేగంగా అభివృద్ధి చెందుతున్న ఇథోపియాలో రోడ్ల అభివృద్ధి , విస్తరణ కొనసాగుతున్నప్పటికీ, దూర ప్రాంతానికి ప్రజలు ఎక్కువగా బస్సుల్లో ప్రయాణిస్తారు.

యుపి విత్తనాభివృద్ధి సంస్థతో ఎంఒయు

మన తెలంగాణ/ హైదరాబాద్ : శనగలు, ఇతర పప్పుధాన్యాల విత్తన్పోత్తి, సరఫరాకై ఉత్తరప్రదేశ్ విత్తనాభివృద్ధి సంస్థతో తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ఒక అవగాహన ఒప్పందాన్ని (ఎమ్ఒయూ) కుదుర్చుకోనున్నట్లు ఛైర్మన్ కొండబాల కోటేశ్వర్‌రావు తెలిపారు. వానాకాలం 2019 సీజన్‌కు 'దహించా' విత్తన ఎమ్ఒయూకు కూడా సిద్ధమైనట్లు చెప్పారు. హాకా భవన్‌లోని విత్తనాభివృద్ధి సంస్థలో మంగళవారం యూపి విత్తనాభివృద్ధి సంస్థ సంతోష్ కుమార్ ఖేరేతో ఆయన సమావేశమయ్యారు. వ్యవసాయ శాఖ కమిషనర్ డాక్టర్ జగన్ మోహన్ పాల్గొన్న సమావేశంలో విత్తన ఎమ్ఒయూలపై ప్రధానంగా చర్చించారు.

నాణ్యమైన విద్య అందించాలి


మంత్రి ఈటల రాజేందర్



మనతెలంగాణ/ హైదరాబాద్ : ప్రభుత్వ పాఠశాలల్లో పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజెందర్ అన్నారు. నైపుణ్యం కలిగిన వాళ్లు ప్రభుత్వ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారని, మీ శక్తిని ధారపోసి గొప్ప విద్యార్థులను తయారు చేయాలని టీచర్లకు పిలుపునిచ్చారు. విద్యపై పెట్టే డబ్బు ఖర్చు కాదని, అది పెట్టుబడి అని పేర్కొన్నారు. తెలంగాణ యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్(టియుటిఎఫ్) ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన విద్యాసదస్సుకు మంత్రులు ఈటల రాజెందర్, తన్నీరు హరీష్‌రావు, ఎ.ఇంద్రకరణ్‌రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈటల రాజెందర్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలు మూతపడకుండా టీచర్లు చేస్తున్న ప్రయత్నం అభినందనీయమన్నారు. కులం, మతం, లంచగొండితనం పోవాలంటే అది తల్లిదండ్రులు, టీచర్ల వల్లనే అవుతుందని చెప్పారు. కార్పోరేట్ స్కూల్స్ హడావుడి ఎక్కువగా ఉందని, ఆ ప్రచారానికి మీరు బెంబేలెత్తొద్దని సూచించారు. మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ, ప్రభుత్వ విద్యను బలోపేతం చేసేందుకు విద్యాశాఖ మంత్రి కృషి చేస్తున్నారన్నారు. ప్రభుత్వం ఉద్యోగులకు హెల్త్ కార్డులు ఇచ్చి కార్పోరేట్ వైద్యం అందిస్తుందని చెప్పారు. మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ విద్యను బలోపేతం చేసేందుకు ప్ర భుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఒకే సంవత్సరంలో 500పైగా గురుకుల విద్యాలయాలు ప్రారంభించామని తెలిపారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం తీసుకురావాల్సిన అవసరం ఉందని చెప్పారు. టియుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి డి.మల్లారెడ్డి మాట్లాడుతూ,సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ప్ర భుత్వ విద్య బలోపేతానికి పలు సంస్కరణలు ప్రతిపాదించారు. తరగతికో గది, తరగతికో ఉపాధ్యాయుని నియామకం జరగాలని, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ తరగతులు ప్రారంభించాలని అన్నారు.

ఆర్‌టిసికి ప్రభుత్వ చేయూత

శాసనమండలిలో రవాణా శాఖ మంత్రి మహేందర్ రెడ్డి



మన తెలంగాణ / హైదరాబాద్ : ప్రజా రవాణ సంస్థ ఆర్‌టిసి నష్టాల్లో ఉందని, నష్టాలను తగ్గించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని రవాణా శాఖ మంత్రి మహేందర్ రెడ్డి అన్నారు. శాసన మండలిలో మంగళవారం ప్రశ్నోత్తరాల సమయంలో టిఆర్ఎస్ ఎంఎల్‌సిలు పల్లా రాజేశ్వర్ రెడ్డి, బోడకుంటి వెంకటేశ్వర్లు, పురాణం సతీష్ కుమార్ అడిగిన ప్రశ్నకు మంతి మహేందర్ రెడ్డి సమాధానమిచ్చారు. రాష్ట్రంలో ఆర్‌టిసి ఆదాయానికి గండి కొడుతూ అక్రమంగా ప్రయాణిలను చేర వేయడం, డబుల్ నెంబర్లతో మోసాలకు పాల్పడుతున్న ప్రైవేటు ఆపరేట్ల అక్రమ రవాణపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. పల్లె వెలుగు బ స్సులను నడిపించడం వల్ల లాభాల కంటే నష్టాలే ఎక్కువగా వస్తున్నప్పటికీ ప్రజా సంక్షేమం కోసం ఆ సర్వీసులను కొనసాగిస్తున్నామన్నారు. ఆర్‌టిసిని నష్టాల నుండి గట్టెక్కించేందుకు సిఎం కెసిఆర్ పలు చర్యలు తీసుకున్నారని, అందులో భాగంగా గత బడ్జెట్ ఆర్‌టిసికి రూ.1000 కోట్లు కేటాయించారన్నారు. గత ప్రభుత్వాల కంటే కూడా తమ ప్రభుత్వం ఎక్కువ నిధులను ఆర్‌టిసికి కేటాయించడమే ఇందుకు నిదర్శనమన్నారు.

అయోమయంతోనే ప్రమాదం

• రన్‌వే దారి తప్పి ఫుట్‌బాల్ గ్రౌండ్‌లో కూలిన బంగ్లాదేశ్ విమానం • నేపాల్ అధికారుల వెల్లడి



ఖాట్మండు: నేపాల్‌లోని త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయంలో కూలిన బంగ్లాదేశ్ విమానం బ్లాక్ బాక్స్‌ను నేపాల్ పరిశోధకులు స్వాధీనం చేసుకున్నారు. ప్రమాదానికి ముందు ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్, పైలట్ మధ్య జరిగిన సంభాషణ ఆధారంగా రన్‌వేపై ఏర్పడిన అయోమయం కారణంగానే విమానం కూలి ఉంటుందన్న అభిప్రాయాన్ని అధికారులు వ్యక్తం చేశారు. ప్రమాదానికి గురైన విమానంలో నలుగురు సిబ్బంది సహా 67 మంది ప్రయాణికులు ఉన్నారు. వారి లో 49 మంది చనిపోయారని అధికారులు చెప్పా రు. ఆ విమానం రన్‌వే దారి తప్పి ఫుట్‌బాల్ గ్రౌం డ్‌లో కుప్పకూలింది. 'విమానం డేటా రికార్డు స్వాధీనం చేసుకున్నాం. దాన్ని మేము భద్రపరిచాం' అని విమానాశ్రయం జనరల్ మేనేజర్ రాజ్‌కుమార్ చెత్రీ చెప్పారు. విమానం కూలిన ఘటనపై దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు కూడా తెలిపారు. ప్రమాదానికి గురైన విమానంలో 33 మంది నేపాలీలు, 32 మంది బంగ్లాదేశీయులు, చైనా, మాల్దీవులకు చెందిన చెరొకరు ప్రయాణించారు. కెనడా విమాన తయారీ సంస్థ బాంబార్డియర్ ఘటనా స్థలికి విమాన భద్రత పరిశోధకుడిని, అలాగే ఫీల్డ్ సర్వీస్ ప్రతినిధిని పంపుతున్నట్లు తెలిపింది. నేపాల్ ప్రభుత్వం దర్యాప్తుకు ఆరుగురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేసింది. బంగ్లాదేశ్ పౌర విమానయాన శాఖ, పర్యాటక శాఖ మంత్రి ఎం.కె. ఎం. షాజహాన్ కమల్ నేతృత్వంలో ఉన్నత స్థాయి బృందం మంగళవారం ఖాట్మండు చేరుకుంటుందని సమాచారం. పైలట్‌కు, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్స్‌కు మధ్య జరిగిన చివరి నాలుగు నిమిషాల సంభాషణలో రన్‌వే 02, రన్‌వే 20కి మధ్య పైలట్‌లో అయోమయం ఏర్పడిందని నేపాలీ టైమ్స్ దినపత్రిక పేర్కొంది. ఇటీవల కాలంలో నేపాల్‌లో అనేక విమాన ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. సోమవారం జరిగిన విమాన ప్రమాదం 1992లో జరిగిన ప్రమాదం తర్వాత జరిగిన ఘోర ప్రమాదం. నాడు 167 మంది చనిపోగా. తాజా విమాన ప్రమాదంలో 49 మంది చనిపోయారు.

అమెరికా విదేశాంగ మంత్రి టిల్లర్సన్‌కు ఉద్వాసన

• కొత్త విదేశాంగ మంత్రిగా మైక్ పాంపియో నియామకం



వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విదేశాంగ మంత్రి రెక్స్ టిల్లర్సన్‌ను పదవి నుంచి తొలగించారు. ఆయన పదవీ స్థానంలో సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ(సిఐఎ) డైరెక్టర్ మైక్ పాంపియోను నియమించారు. ప్రస్తుతం టిల్లర్సన్ ఆఫ్రికా పర్యటనలో ఉన్నారు. 'మైక్ పాంపియో ఇకపై కొత్త విదేశాంగ మంత్రి. ఆయన అద్భుతంగా పని చేయగలరు' అని ఆశ్చర్యకరమైన ప్రకటనను ట్రంప్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. అయితే ఈ నియామకాన్ని అమెరికా సెనెట్ ధ్రువీకరించాల్సి ఉంటుంది. 'ప్రస్తుతమున్న క్లిష్ట పరిస్థితిలో విదేశాంగ మంత్రి పదవికి టిల్లర్సన్ సరైన వ్యక్తి . ప్రపంచంలో అమెరికా అగ్రరాజ్యంగా నిలదొక్కుకోడానికి మన కార్యక్రమాలను ఆయన కొనసాగించనున్నారు. మన మిత్రపక్షాలను బలోపేతం చేయడం, శత్రువులతో పోరాడటం, కొరియా ద్వీపకల్పంను అణు రహితం చేయడం వంటి మన కార్యక్రమాలను ఆయన కొనసాగిస్తారు' అని ట్రంప్ చెప్పిన ప్రకటనను వైట్ హౌస్ విడుదల చేసింది. 'మిలిటరీలో, కాంగ్రెస్‌లో, సిఐఎ నాయకుడిగా ఆయనకున్న అనుభవం ఈ కొత్త భూమికకు బాగా ఉపయోగపడతాయి. ఆయన నియామకాన్ని త్వరగా ధ్రువీకరించాలని నేను కోరుతున్నాను' అని కూడా ట్రంప్ చెప్పారు. గత 14 నెలలుగా సేవలందించిన టిల్లర్సన్‌కు, ఆయన కుటుంబానికి కృతజ్ఞతలు కూడా తెలిపారు. ఎక్సాన్ మొబిల్ మాజీ సిఇఒ,ఛైర్మన్ అయిన 65 ఏళ్ల టిల్లర్సన్‌ను గత ఏడాది ఫిబ్రవరి 1న అమెరికా విదేశాంగ మంత్రిగా నియమించారు. అంతకు ముందు రాజకీయ కార్యాలయాన్ని నిర్వహించిన అనుభవం కూడా ఆయనకు లేదు. ఇదిలా ఉండగా సిఐఎ డిప్యూటీ డైరెక్టర్ గినా హస్పెల్‌ను కొత్త డైరెక్టర్‌గా నియమిస్తున్నట్లు ట్రంప్ ప్రకటించారు. 'గినా హస్పెల్ సిఐఎ కొత్త డైరెక్టర్‌గా నియుక్తులయ్యారు. ఈ పదవికి ఎన్నికైన మొదటి మహిళ ఆమె. గినా, మైక్ కలసి ఏడాదిపాటు సిఐఎలో పనిచేశారు. ఇద్దరికీ ఒకరంటే మరొకరికి గౌరవం కూడా. ఇంతటి ఉన్నత పదవికి ఆమె ఎదగడం అన్నది చారిత్రక మైలురాయి. అందరికీ అభినందనలు' అని ట్రంప్ తన ట్వీట్‌లో పోస్ట్ చేశారు.

ఠాగూర్ సంతకం చేసిన పుస్తకం 700 డాలర్లకు విక్రయం

బోస్టన్: నోబెల్ బహుమతి గ్రహీత రవీంద్రనాథ్ ఠాగూర్ సంతకం చేసిన ఆం గ్ల గ్రంథం 'ది కింగ్ ఆఫ్ డార్క్ చాంబర్' అమెరికాలో జరిపిన వేలంలో 700 డాలర్లకు అమ్ముడు పోయింది. ఆయన బెంగాలీలో రాసిన 'రాజా'కు ఇది ఆం గ్ల అనువాదం. 1916లో మాక్మిలన్ కంపెనీ ముద్రించిన బోల్‌పూర్ ఎడిషన్ మొదటి పేజీలో పౌంటెన్ పెన్‌తో ఠాగూర్ సంతకం చేశారు. దయగల, సమర్థుడైన రాజుకు సంబంధించిన ఈ నాటకం ఒక రహస్యమైన, కనిపించని, స ర్వజ్ఞుడైన రాజు చుట్టు తిరుగుతుంది. అందమైన ఆయన భార్య, సమీపంలోని రాజ్యాల రాజులకు సంబంధించి ఆయన అయిష్టతకు కారణాలను ఎక్కువగా వివరిస్తుంది. ఆన్‌లైన్‌లో బుక్ 500 డాలర్లకు అమ్ముడు పోవచ్చని మొదట భా వించారు. అన్ని సాహిత్య ప్రక్రియలలో ఆయన 50కి పైగా సంపుటాలను వెలువరించారు. 1913లో ఠాగూర్ నోబెల్ బహుమతికి ఎంపికయ్యారు.

పాలస్తీనాలోని గాజాలో పేలుడు

ప్రధాని కాన్వాయ్ ధ్వంసం



జబాలియా(గాజా): పాలస్తీనాలోని గాజాలో మంగళవారం పేలుడు సంభవించింది. ప్రధానమంత్రి రమీ హమ్‌దల్లా గాజాలో ప్రవేశించగానే జరిగిన పేలుడులో ఆయన కాన్వాయ్‌లోని మూడు వాహనాలు ధ్వంసమయ్యాయి. కార్ల అద్దాలు ధ్వంసమయ్యాయి. ఓ వాహన తలుపుకు రక్తపు మరకలు కనిపించాయి. ఈ ఘటనలో ప్రధానికి ఎలాంటి హానీ జరగలేదు. వెస్ట్ బ్యాంక్‌కు చెందిన హమ్‌దుల్లా , హమాస్‌ల ఆధీనంలో ఉన్న ఉత్తర గాజాలో మురుగునీటి ప్రాజెక్టు ప్రారంభించేందుకు ఇజ్రాయెల్‌కు ఆనుకుని ఉన్న ఇరెజ్ క్రాసింగ్ నుంచి గాజాలో ప్రవేశిస్తుండగా ఘటన చోటు చేసుకుంది. గాజా మిలిటెంట్లు హత్యాయత్నానికి పాల్పడినట్లు ప్రధానమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న ఫతా పేర్కొంది. ఇలాంటి ఘటనలతో వెనుదిరిగేది లేదని హమ్‌దుల్లా పేర్కొన్నారు. తాను మళ్లీ గాజాకు వస్తూనే ఉంటానన్నారు. గాజా సంక్షోభంలో ఉన్న సమయంలో హమ్‌దుల్లా ఆ ప్రాంతంలో పర్యటనకు వచ్చారు. గాజా ఆర్థిక సంక్షోభంపై ఇదే రోజు అమెరికా అధ్యక్షుడు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు.

ఫిరాయింపు ఎంఎల్‌ఎలకు నోటీసులు

వివరణ ఇవ్వాలని టిడిపిలో చేరిన వైసిపి ఎంఎల్‌ఎలకు హైకోర్టు ఆదేశం



మన తెలంగాణ/ హైదరాబాద్: వైసీపీ తరపున గెలిచి టీడీపీ తీర్థం పుచ్చుకున్న నలుగురు మంత్రులు సహా మొత్తం 22 మంది ఎమ్మెల్యేలకు హైకోర్టు నోటీసులిచ్చింది. వైసీపీ నుంచి గెలిచి అధికార పార్టీలో చేరడమే కాకుండా అందులో నలుగురు ఎమ్మెల్యే మంత్రులుగా కొనసాగడంపై వివరణ ఇవ్వాలని తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి రమేష్ రంగనాథన్, న్యాయమూర్తి విజయలక్ష్మి లతో కూడిన డివిజన్ బెంచ్ నోటీసుల్లో పేర్కొంది. వైసీపీ నుంచిగెలిచి టీడీపీలో చేరడం రాజ్యాంగ విరుద్ధమని, చట్ట ఉల్లఘనలకు పాల్పడిన ఆ 22 మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని కోరుతూ మార్కాపురం మాజీ ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు దాఖలు చేసిన ప్రజాహిత వ్యాజ్యాన్ని మంగళవారం బెంచ్ విచారించింది. ఏపీ ప్రభుత్వంలో మంత్రులుగా ఉన్న సి. ఆదినారాయణరెడ్డి, రావు వెంకట సుజయ కృష్ణ రంగారావు, అమర్‌నాథ్‌రెడ్డి, భూమా అఖిలప్రియలతోపాటు మరో 18 మంది ఎమ్మెల్యేలకు కూడా నోటీసులిచ్చింది. ఏ అధికారంతో మంత్రులుగా కొనసాగుతున్నారో కౌంటర్ పిటిషన్ దాఖలు చేయాలని బెంచ్ వారిని ఆదేశించింది. వైసీపీ నుంచి గెలిచిన ఎమ్మెల్యేలు ఎం.మణిగాంధీ, పాలపర్తి డేవిడ్‌రాజు, జయరాములు, జ్యోతుల నెహ్రు, పాశం సునీల్‌కుమార్, వరపుల సుబ్బారావు, ఎస్.వి.మోహన్ రెడ్డి, బుడ్డా రాజశేఖరరెడ్డి, చాంద్ బాషా, గొట్టిపాటి రవి కుమార్, జలీల్‌ఖాన్, కె. సరేశ్వరరావు, కలమట వెంకట రమణ, పోతుల రామారావు, ఎం.అశోక్‌రెడ్డి, గిడ్డి ఈశ్వరి, వి.రాజేశ్వరిలకు కూడా హైకోర్టు నోటీసులు జారీ చేసింది. వీరంతా తమ వాదనలతో కౌంటర్ వ్యాజ్యాలు దాఖలు చేయాలని ఆదేశించింది. తొలుత కేసు విచారణకు రాగానే పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. ఎమ్మెల్యేలుగా గెలిచి పార్టీ పిరాయింపుల చట్టాన్ని ఉల్లంఘించి అధికార పార్టీలో చేరడమే కాకుండా ఏకంగా నలుగురు ఎమ్మెల్యేలు మంత్రులు కూడా అయ్యారని, రాజ్యాంగాన్ని కాపాడుతామని ప్రమాణం చేసిన మంత్రులు అప్పటికే పార్టీ పిరాయించి రాజ్యాంగం ఉల్లంఘనలకు పాల్పడ్డారని పిటిషనర్ తరఫు సీనియర్ న్యాయవాది సీవీ మోహన్‌రెడ్డి వాదించారు. దీనిపై స్పీకర్‌కు ఫిర్యాదు చేస్తే పార్టీ పిరాయించిన 22 మంది ఎమ్మెల్యేలకు నోటీసులు కూడా జారీ చేయలేదని చెప్పారు. ఇదే తరహా కేసు హైకోర్టు గతంలో విచారణ జరిగినా మళ్లీ తిరిగి నోటీసుకు రాలేదన్నారు. కేసు వాయిదా పడితే తిరిగి విచారణకు నోచుకోవడం లేదన్నారు. దీనిపై బెంచ్ స్పందిస్తూ.. మూడు లక్షలకుపైగా కేసులు హైకోర్టులోనే పెండింగ్‌లో ఉన్నాయని, కేసు విచారణకు రాలేదంటే ఏమీ చేయలేని పరిస్థితని వ్యాఖ్యానించింది. అన్ని కేసులూ ముఖ్యమైనవేనని, ఏకేసని అత్యవసరమని చెప్పగలమని బెంచ్ ప్రశ్నించింది. అయినా పార్టీ పిరాయించిన వారికి నోటీసులు ఇచ్చి వారి వివరణ కోరతామని, అందులో నలుగురు మంత్రులుగా ఎలా అయ్యారో కూడా తెలుసుకుంటామని బెంచ్ స్పష్టం చేసింది. పిరాయింపులకు పాల్పడిన వారు నోటీసులు అందుకున్నాక నవ్వితే ఏం చేయగలమని కూడా బెంచ్ పేర్కొంది. విచారణ రెండు వారాలకు వాయిదా పడింది.

పక్కా ప్రణాళికలతోనే అభివృద్ధి

ముస్సిపల్ కమిషనర్లతో సమీక్షలో మంత్రి కెటిఆర్



మన తెలంగాణ/ హైదరాబాద్ : పట్టణాల పురోగతికి తెలంగాణ అర్బన్ ఫైనాన్స్‌ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్(టియుఎఫ్ఐడిసి) ద్వారా మరిన్ని నిధులను ఇవ్వనున్నట్లు మున్సిపల్ శాఖ మంత్రి కె. తారకరామారావు తెలిపారు. జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు ఒక్కో పట్టణాన్ని దత్తత తీసుకోవాలని, తద్వారా అభివృద్ధి పనులు మరింత వేగంగా జరిగే అవకాశం ఉంటుందన్నారు. సచివాలయంలో మంగళవారం జిల్లా కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లతో మంత్రి కెటిఆర్ వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రంలో సుమారు 39 శాతం జనాభా పట్ట ణ ప్రాంతంలో ఉన్నదని, త్వరలోనే ఏర్పడనున్న నూతన పురపాలికలతో ఈ సంఖ్య మరింత పెరుగుతుందన్నారు. పట్టణాలను పక్కా ప్రణాళికలతో అభివృద్ధి చేయాలని, ప్రజల అవసరాల మేరకు మౌలిక వసతులను మెరుగుపర్చాలని, నూతనంగా ఏర్పడిన జిల్లా కేంద్రాలు, ఇతర పట్టణాలను ప్రణాళికబద్ధంగా పక్కా రోడ్‌మ్యాప్‌తో అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉన్నదని జిల్లా కలెక్టర్లకు స్ప ష్టం చేశారు. పట్టణాలకు టియుఎఫ్ఐడిసి ద్వారా విడుద ల చేస్తున్న నిధులను నిర్ణీత గడువులోపు పూర్తయ్యేలా చూడాలని మంత్రి సూచించారు. పట్టణాల్లో చేపట్టాల్సిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు టియుఎఫ్ఐడిసి ద్వారా నిధులను కేటాయిస్తున్నామన్నారు. పట్టణాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తుందని, ఇప్పటికే పట్టణాలకు ప్రత్యేక నిధులనిస్తుందని చెప్పారు.

రోల్‌మాడల్‌గా సిద్ధిపేట

పనుల విషయంలో సిద్దిపేట పట్టణాన్ని ఒక రోల్‌మాడల్‌గా తీసుకోవాలని మంత్రి కెటిఆర్ అన్నారు. పట్టణాల్లో జంక్షన్ టు జంక్షన్ అభివృద్ధి, మాడల్ మార్కెట్లు, ఫుట్‌పాత్, బస్‌బేలు, మురికికాలువల అభివృద్ధి, శ్మశనవాటికలు, పార్కుల అభివృద్ధి తదితర కార్యక్రమాలను చేపట్టాలన్నారు. ఈ పనులను పూర్తి చేస్తే పట్టణాల్లో గుణాత్మకమైన మార్పు వస్తుందన్నారు.ప్రతి పట్టణానికి ఒక ఫేస్ లిఫ్ట్ ఉండేలా అధికారులు పనిచేయాలన్నారు. ఆర్థిక సంఘంతో పాటు వివిధ మార్గాల్లో వచ్చే నిధులకు అదనంగా పురపాలికలకు టియుఎఫ్ఐడిసి ద్వారా వస్తున్నాయని పేర్కొన్నారు. టియుఎఫ్ఐడిసి పనులను పబ్లిక్ హెల్త్ ఇంజినీరింగ్ పర్యవేక్షిస్తుందన్నారు. ఈ నిధులతో ఏ పనులను చేపట్టనున్నారో సాధ్యమైనంత త్వరగా గుర్తించి, ఈ నెలాఖరు వరకు పనుల వివరాలను అందించాలన్నారు. ప్రతి పనికి గడువు నిర్ణయించుకోవాలని సూచించారు. కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పనులను పర్యవేక్షించాలన్నారు. ప్రతివారం ఈ పనుల పురోగతిపై సమీక్ష సమావేశం ఏర్పాటు చేసుకోవాలనిమంత్రి ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శి అరవింద్‌కుమార్, టియుఎఫ్ఐడిసి ఛైర్మన్ విప్లవ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ చరిత్రలో బ్లాక్ డే

సస్పెన్షన్‌పై మండిపడ్డ కాంగ్రెస్ ఎంఎల్‌సిలు

మన తెలంగాణ / హైదరాబాద్ : 'పార్లమెంట్‌లో వెల్‌లోకి వెళ్లిన టిఆర్ఎస్ ఎంపిలను లోక్‌సభలో సస్పెండ్ చేయలేదు. అదే తెలంగాణ అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగం సందర్భంగా చోటుచేసుకున్న ఘటనను దృష్టిలో ఉంచుకుని ఎమ్ఎల్‌ఏలతో పాటు ఎంఎల్‌సీలపైనా వేటు వేశారు. ఎంఎల్‌సిలు ఎక్కడా ఎలాంటి దాడులకు పాల్పడకపోయినా సస్పెండ్ చేశారు. ఇదో నియంత పాలన. ఈ రోజు తెలంగాణ చరిత్రలో ఒక బ్లాక్ డే' అని శాసన మండలి కాంగ్రెస్ పక్ష నేత షబ్బీర్ అలీ అన్నారు. సభ నుండి సస్పెన్షన్ అయిన అనంతరం మండలి మీడియా పాయింట్‌లో ఆ పార్టీ ఎంఎల్‌సిలతో కలిసి మీడియాతో మాట్లాడారు. తమ సభ్యులను సస్పెండ్ చేయడం, సభ్యత్వాలను రద్దు చేయడం ద్వారా తాము భయపడుతున్నామని సిఎం కెసిఆర్ భావిస్తున్నట్టున్నారు, కానీ తాము భయపడబోమని, 'దేశానికి స్వాతంత్ర్యం తెచ్చాం.. తెలంగాణ ఇచ్చాం, మా భిక్ష వల్లే కెసిఆర్ సిఎం అయ్యారు' అని షబ్బీర్ అలీ ఘాటుగా స్పందించారు. హెడ్ ఫోన్ ఎడమ కన్నుకు తాకితే స్వామి గౌడ్ మాత్రం కుడి కన్నుకు పట్టి కట్టారని, గవర్నర్‌ను సాగనంపేంత వరకు మామూలుగానే ఉన్న స్వామిగౌడ్ అర్ధ గంట తర్వాత ఎందుకు ఆస్పత్రిలో జాయిన్ అయ్యారని, ఇదంతా ఒక డ్రామాలా ఉందని వ్యాఖ్యానించారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ సస్పెన్షన్ తీర్మానం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసేలా ఉందన్నారు.

సభలను టిఆర్ఎస్ భవన్‌లో పెట్టుకోండి

ప్రతిపక్ష సభ్యులే లేకుండా చట్టసభలను నడిపించడం ప్రజాస్వామ్యం అనిపించుకోదని ఎంఎల్‌సి పొంగులేటి సుధాకర్ రెడ్డి అన్నారు. ప్రతిపక్షాలు లేకుండా సభను నడిపించుకోవడం ఎందుకని, ఆ సభలేవో టిఆర్ఎస్ భవన్‌లోనే పెట్టుకోండన్నారు. స్వామిగౌడ్‌ను కాంగ్రెస్ సభ్యులు పరామర్శించడంపై మీడియా అడిగిన ప్రశ్నకు పొంగులేటి సమాధానం ఇస్తూ రాజకీయాల్లో హుందాతనం కోసమన్నారు.

సస్పెండ్ చేయడం ప్రజలను అవమానించడమే



మన తెలంగాణ/ కరీంనగర్ టౌన్ : రాష్ట్రంలో నియంతృత్వ పాలన కొనసాగుతుందని టిపిసిసి ఎస్సీ సెల్ వైస్ ఛైర్మన్ గజ్జెల కాంతం ఆరోపించారు. మంగళవారం నగరంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను శాసన సభలో ప్రస్తావించడం తమ ఎమ్మెల్యేల తప్పా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలను సస్పెండ్ చేయడం అంటే తెలంగాణ ప్రజలను అవమానించడమే అన్నారు. చిన్న తప్పుకు కూడా సస్పెండ్ చేసి కేసులు పెట్టడం సరియైంది కాదని మండిపడ్డారు. శాసన మండలి చైర్మన్‌కు దెబ్బ తాకకున్నా ఆస్పత్రికి పంపి అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ ఉన్నారని ఆరోపించారు. దెబ్బ తాకినట్లయితే ప్రజలకు చూపించాలని డిమాండ్ చేశారు. ఒకప్పుడు హరీష్ రావు కూడా గవర్నర్‌పై కాగితాలు చించి మైకును విసిరేసిన సంగతి మరిచారని అన్నారు. ఢిల్లీలో ఎపి భవన్‌లో దళిత ఉద్యోగిపై హరీష్‌రావు చెయ్యి చేసుకున్నది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. 2019లో టిఆర్ఎస్ భూస్థాపితం అవుతుందని కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని జోస్యం చెప్పారు. సస్పెన్షన్ ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో చొప్పదండి మార్కెట్ చైర్మన్ మినుపాల తిరుపతి రావు, సింగిల్ విండో చైర్మన్ ఎడవెల్లి జనార్థన్, మాజీ ఎంపిపి ఓల్లాల క్రిష్ణహరి తదితరులు పాల్గొన్నారు.

రాజస్థాన్ రాయల్స్ బ్యాటింగ్ కోచ్‌గా మజుందార్

న్యూఢిల్లీ: ఐపిఎల్ కొత్త సీజన్‌లో పాల్గొనే రాజస్థాన్ రాయల్స్ బ్యాటింగ్ కోచ్‌గా దేశవాళి క్రికెట్ కింగ్‌గా పేరు తెచ్చుకున్న అమోల్ మజుందార్‌ను ఎంపిక చేశారు. రంజీ ట్రోఫీతో పాటు డొమెస్టిక్ క్రికెట్‌లో పరుగుల వరద పారించిన ఘనత మజుందార్ సొంతం. అతని ప్రతిభను గుర్తించిన రాజస్థాన్ రాయల్స్ ఫ్రాంచైజీ యాజమాన్యం తన జట్టుకు బ్యాటింగ్ కోచ్‌గా నియమించింది. ప్రధాన కోచ్ జుబిన్ భారుచాతో కలిసి మజుందార్ పని చేస్తాడు. కాగా, సాయిరాజ్ బహుతులేను బౌలింగ్ కోచ్‌గా నియమించిన విషయం తెలిసిందే. కాగా, మజుందార్‌ను కోచ్‌గా నిమించిన విషయాన్ని రాజస్థాన్ రాయల్స్ మంగళవారం తమ వెబ్‌సైట్‌లో వెల్లడించింది. మజుందార్ వంటి దిగ్గజం తమ జట్టుకు కోచ్‌గా వ్యవహరించేందుకు అంగీకరించడం ఆనందంగా ఉందని ఆ ప్రకటనలో పేర్కొంది. కాగా, మార్చి 18 నుంచి జైపూర్‌లో జరిగే జట్టు శిక్షణ శిబిరంలో మజుందార్ పాలుపంచుకుంటాడు. కాగా, దేశవాళి క్రికెట్‌లో మజుందార్‌కు మంచి పేరుంది. ఫస్ట్ క్లాప్ క్రికెట్‌లో ముంబయికి ప్రాతినిథ్యం వహించిన మజుందార్ 48.13 సగటుతో 11,167 పరుగులు సాధించాడు. ఇందులో 30 శతకాలు, మరో 60 అర్ధ సెంచరీలు కూడా ఉన్నాయి. కాగా, అతని సారథ్యంలో ముంబయి రంజీ ట్రోఫీ చాంపియన్‌గా కూడా నిలిచింది.



సెరెనాపై వీనస్ గెలుపు

- హలెప్, కెర్బర్ ముందంజ, ఇండియన్ వెల్స్ ఓపెన్







కాలిఫోర్నియా: ఇక్కడ జరుగుతున్న ఇండియన్ వెల్స్ ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్‌లో అమెరికా దిగ్గజం సెరెనా విలియమ్స్‌కు చుక్కెదురైంది. మూడో రౌండ్‌లో మాజీ నంబర్‌వన్ సెరెనా తన సోదరి వీనస్ విలియమ్స్ చేతిలో ఓటమి పాలైంది. చాలా కాలం తర్వాత అంతర్జాతీయ టెన్నిస్ బరిలోకి దిగిన సెరెనా ఇండియన్‌వెల్స్ టోర్నీలో మూడో రౌండ్‌కు చేరుకుని అందరిని ఆశ్చర్యానికి గురి చేసింది. కిందటి ఏడాది ఆస్ట్రేలియా ఓపెన్ తర్వాత సెరెనా ఆటకు దూరమైన విషయం తెలిసిందే. కొన్ని నెలల క్రిత ఆడ బిడ్డకు జన్మనిచ్చిన సెరెనా ఈ టోర్నమెంట్ ద్వారా మళ్లీ రాకెట్‌ను చేత బట్టింది. కాగా, మూడో రౌండ్‌లో 8వ సీడ్ వీనస్ చేతిలో సెరెనాకు ఓటమి తప్పలేదు. చివరి వరకు గట్టిగా పోరాడినా ఫలితం లేకుండా పోయింది. ప్రారంభం నుంచే దూకుడుగా ఆడిన వీనస్ 6–3, 6–4తో సెరెనాను ఓడించింది. రెండో సెట్‌లో సెరెనా విజయం కోసం గట్టిగానే పోరాడింది. అయితే వీనస్ దూకుడు ముందు చేతులెత్తేయక తప్పలేదు. మరో పోటీలో టాప్ సీడ్ సిమోనా హలెప్ (రుమేనియా) విజయం సాధించింది. అమెరికా క్రీడాకారిణి డొలెహైడ్‌తో జరిగిన పోరులో హలెప్ 1–6, 7–6, 6–2తో విజయం సాధించింది. తొలి సెట్‌లో హలెప్‌కు ఓటమి ఎదురైంది. డొలెహైడ్ అద్భుత షాట్లతో హలెప్‌ను హడలెత్తించింది. చివరి వరకు ఆధిక్యాన్ని కాపాడుకుంటూ విజయం సొంతం చేసుకుంది. మరోవైపు రెండు సెట్‌లో కూడా దూకుడును కనబరిచింది. అయితే టైబ్రేకర్ వరకు వెళ్లిన పోరులో హలెప్ విజయం దక్కించుకుంది. ఇక, మూడో సెట్‌లో హలెప్‌కు ఎదురు లేకుండా పోయింది. చూడచక్కని షాట్లతో అలరించిన హలెప్ సునాయాస విజయంతో నాలుగో రౌండ్‌కు చేరుకుంది. మరోవైపు పదో సీడ్ అంజెలిక్ కెర్బర్ (జర్మనీ) కూడా మూడో రౌండ్‌లో విజయం సాధించింది. జర్మనీకే చెందిన మకరొవాతో జరిగిన పోరులో కెర్బర్ 3–6, 6–4, 6–2తో విజయం సాధించింది. తొలి సెట్‌లో ఓటమి పాలైన కెర్బర్ తర్వాత వరుసగా రెండు సెట్లు గెలిచి మ్యాచ్‌ను సొంతం చేసుకుంది. కాగా, పురుషుల విభాగంలో టాప్ సీడ్ ఫెదరర్ (స్విట్జర్లాండ్) మూడో రౌండ్‌కు దూసుకెళ్లాడు. సెర్బియా ఆటగాడు ఫిలిప్ క్రాజినోవిక్‌తో జరిగిన పోరులో ఫెదరర్ 6–2, 6–1తో సునాయాస విజయం సాధించాడు.



రబడా @ 1

ఐసిసి టెస్టు ర్యాంకింగ్స్

దుబాయి: అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసిసి) తాజాగా ప్రకటించిన ర్యాంకింగ్స్‌లో దక్షిణాఫ్రికా ఫాస్ట్ బౌలర్ కగిసో రబడా బౌలింగ్ విభాగంలో నంబర్‌వన్ ర్యాంక్‌కు చేరుకున్నాడు. ఆస్ట్రేలియాతో జరిగిన రెండో టెస్టు మ్యాచ్‌లో ఏకంగా పదకొండు వికెట్లు పడగొట్టిన రబడా తన ర్యాంకింగ్స్‌ను గణనీయంగా పెంచుకొని నంబర్‌వన్‌గా నిలిచాడు. రబడా 902 రేటింగ్ పాయింట్లతో టాప్ ర్యాంక్‌ను సొంతం చేసుకున్నాడు. రెండో టెస్టులో రబడా అసాధారణ రీతిలో చెలరేగి పోయిన విషయం తెలిసిందే. మొదటి ఇన్నింగ్స్‌లో ఐదు, రెండో ఇన్నింగ్స్‌లో ఆరు వికెట్లు పడగొట్టి దక్షిణాఫ్రికా విజయంలో కీలకపాత్ర పోషించాడు. దీంతో అతను నంబర్‌వన్ ర్యాంక్‌ను దక్కించుకున్నాడు. అయితే ఈ ఆనందం రబడాకు ఎక్కువ సేపు నిలువలేదు. ఆస్ట్రేలియా కెప్టెన్ స్మిత్‌తో దురుసుగా ప్రవర్తించాడనే ఆరోపణలపై ఐసిసి రబడాపై రెండు టెస్టుల నిషేధాన్ని విధించింది. దీంతో ఆస్ట్రేలియాతో జరిగే చివరి రెండు టెస్టులకు రబడా దూరమయ్యాడు. ఇదిలావుండగా ఇంగ్లాండ్ స్పీడ్‌స్టర్ జేమ్స్ అండర్సన్ రెండో ర్యాంక్‌లో నిలిచాడు. భారత బౌలర్లు రవీంద్ర జడేజా మూడో, రవిచంద్రన్ అశ్విన్ నాలుగో ర్యాంక్‌ను నిలబెట్టుకున్నాడు. ఆస్ట్రేలియా స్పీడ్‌స్టర్ హాజిల్‌వుడ్‌కు ఐదో ర్యాంక్ లభించింది.

కోహ్లి స్థానం పదిలం..



మరోవైపు బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో భారత కెప్టెన్ విరాట్ కోహ్లి రెండో ర్యాంక్‌ను నిలబెట్టుకున్నాడు. కోహ్లి 912 రేటింగ్ పాయింట్లతో రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. ఆస్ట్రేలియా కెప్టెన్ స్టీవ్ స్మిత్ 943 పాయింట్లతో టాప్ ర్యాంక్‌ను కాపాడుకున్నాడు. ఇంగ్లాండ్ టెస్టు కెప్టెన్ జోయ్ రూట్ మూడో స్థానంలో నిలిచాడు. న్యూజిలాండ్ సారథి కానె విలియమ్సన్‌కు నాలుగో ర్యాంక్ దక్కింది. ఆస్ట్రేలియా వైస్ కెప్టెన్ డేవిడ్ వార్నర్ ఐదో ర్యాంక్‌ను సొంతం చేసుకున్నాడు. ఆల్‌రౌండర్ విభాగంలో బంగ్లాదేశ్ స్టార్ సాకిబ్ అల్ హసన్ టాప్ ర్యాంక్‌ను కాపాడుకున్నాడు. భారత స్టార్లు రవీంద్ర జడేజా రెండో, రవిచంద్రన్ అశ్విన్ మూడో ర్యాంక్‌లో నిలిచారు. ఇంగ్లాండ్ స్టార్ బెన్ స్టోక్స్ నాలుగో ర్యాంక్‌ను దక్కించుకున్నాడు. దక్షిణాఫ్రికా ఆల్‌రౌండర్ ఫిలాండర్‌కు ఐదో ర్యాంక్ లభించింది. టీమ్ ర్యాంకింగ్స్‌లో టీమిండియా నంబర్‌వన్ ర్యాంక్‌ను నిలబెట్టుకుంది. భారత్ 121 పాయింట్లతో ప్రథమ స్థానంలో కొనసాగుతోంది. దక్షిణాఫ్రికా115 పాయింట్లతో రెండో ర్యాంక్‌ను కాపాడుకుంది. ఆస్ట్రేలియా మూడో ర్యాంక్‌లో నిలిచింది. న్యూజిలాండ్‌కు నాలుగో, ఇంగ్లాండ్‌కు ఐదో ర్యాంక్ లభించింది.

కామన్‌వెల్త్ క్రీడలకు భారత హాకీ జట్టు ఎంపిక

న్యూఢిల్లీ: ఆస్ట్రేలియాలో వచ్చే నెలలో జరిగే 21వ కామన్‌వెల్త్ క్రీడల్లో పాల్గొనే భారత పురుషుల హాకీ జట్టును ప్రకటించారు. ఆస్ట్రేలియాలోని గోల్డ్ కోస్ట్‌లో ఈ క్రీడలు జరగనున్నాయి. ఈ క్రీడల కోసం 18 మందితో కూడిన జట్టును హాకీ సమాఖ్య ఎంపిక చేసింది. మిడ్‌ఫిల్డర్ మన్‌ప్రీత్ సింగ్‌ను కెప్టెన్‌గా ఎంపిక చేశారు. చింగ్లేసనా సింగ్‌కు వైస్ కెప్టెన్సీ బాధ్యతలను అప్పగించారు. కాగా, సీనియర్ ఆటగాడు సర్దార్ సింగ్‌ను జట్టు నుంచి తప్పించారు. వెటరన్ గోల్ కీపర్ పిఆర్.శ్రీజేష్‌కు జట్టులో చోటు కల్పించారు. భారత్ తన తొలి మ్యాచ్‌ను ఏప్రిల్ 7న చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో ఆడుతుంది. భారత్‌తో పాటు పాకిస్థాన్, మలేసియా, వేల్స్, ఇంగ్లాండ్ జట్లు పూల్–బిలో ఉన్నాయి. కాగా, 2017లో భారత్‌కు ఆసియా కప్‌ను అందించిన మన్‌ప్రీత్‌కు మరోసారి సారథ్య బాధ్యతలు అప్పగించారు. కాగా, అజ్లాన్‌షా హాకీ టోర్నమెంట్‌లో ఆశించిన విధంగా రాణించని సర్దార్ సింగ్‌లకు ఉద్వాసన పలికారు. గాయం నుంచి కోలుకున్న సీనియర్ గోల్ కీపర్ శ్రీజేష్‌కు జట్టులో చోటు దక్కింది. యువ ఆటగాళ్లు దిల్‌ప్రీత్ సింగ్, వివేక్ సాగర్ ప్రసాద్‌లకు జట్టులో స్థానం లభించింది.

జట్టు వివరాలు:

గోల్ కీపర్స్: పిఆర్.శ్రీజేష్, సూరజ్ కర్కెరా
డిఫెండర్స్: రుపీందర్ పాల్ సింగ్, హర్మన్‌ప్రీత్ సింగ్, వరుణ్ కుమార్, కోతజీత్ సింగ్, గురీందర్ సింగ్, అమిత్ రోహిదాస్
మిడ్‌ఫిల్డర్స్: మన్‌ప్రీత్ సింగ్ (కెప్టెన్), చింగ్లేసనా సింగ్ (వైస్ కెప్టెన్), సుమిత్, వివేక్ సాగర్ ప్రసాద్
ఫార్వర్డ్స్: ఆకాష్‌దీప్ సింగ్, ఎస్.వి.సునీల్, గుర్జంత్ సింగ్, మన్‌దీప్ సింగ్, లలిత్ కుమార్ ఉపాధ్యాయ, దిల్‌ప్రీత్ సింగ్.





ఐసిసి తీరు బాధాకరం: డుప్లెసిస్

పోర్ట్ ఎలిజబెత్: అంతర్జాతీయ క్రికెట్ మండలి అనుసరిస్తున్న ప్రవర్తన నియమవళి తీరుపై దక్షిణాఫ్రికా కెప్టెన్ డుప్లెసిస్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశాడు. ఐసిసి పక్షపాతంగా వ్యవహరిస్తూ కొందరికే అనుకూలంగా వ్యవహరిస్తుందని ఆరోపించాడు. తమ ఫాస్ట్ బౌలర్ రబడాపై ఐసిసి అనుసరించిన తీరును తీవ్రంగా తప్పుపట్టాడు. ఐసిసి పక్షపాత ధోరణితో వ్యవహరించి రబడాపై ఏకపక్ష నిర్ణయం తీసుకుందని విమర్శించాడు. అందరిని సమాన దృష్టితో చూడాల్సిన ఐసిసి కొన్ని జట్లకు అనుకూలంగా వ్యవహరించడం మంచిది కాదని పేర్కొన్నాడు. తొలి టెస్టులో డికాక్‌పై చాలా దురుసుగా వ్యవహరించిన ఆస్ట్రేలియా ఆటగాడు డేవిడ్ వార్నర్‌కు కేవలం రెండు డీమెరిట్ పాయింట్లే ఇచ్చిన ఐసిసి రబడా విషయంలో అత్యుత్సాహం ప్రదర్శించడం ఏంటని ప్రశ్నించాడు. రబడాకు నాలుగు డీమెరిట్ పాయింట్లు కేటాయించడం బాధాకరమన్నాడు. రబడా కావాలని స్మిత్‌ను ఢీకొట్ట లేదని డుప్లెసిస్ అన్నాడు. అయితే విషయంలో ఐసిసి కాస్త నెమ్మదిగా వ్యవహరించి ఉంటే బాగుండేదన్నాడు. కాగా, రబడాపై రెండు మ్యాచ్‌ల నిషేధం విధంచడంతో తమకు కోలుకోలేని దెబ్బ తగిలిందన్నాడు. అద్భుత ఫాంలో ఉన్న రబడా సేవలను కోల్పోవడం తమకు పెద్ద లోటేనని అభిప్రాయపడ్డాడు. రబడా విషయంలో ఐసిసి పక్షపాతంగా వ్యవహరించిందనే ఆరోపణలకు తాను కట్టుబడి ఉన్నానని డుప్లెసిస్ స్పష్టం చేశాడు.

ఫైనలే లక్ష్యంగా టీమిండియా

- నేడు బంగ్లాదేశ్‌తో పోరు, ముక్కోణపు టోర్నీ



కొలంబో: ముక్కోణపు ట్వంటీ–20 టోర్నమెంట్‌లో వరుస విజయాలతో దూకుడుమీదున్న టీమిండియా బుధవారం బంగ్లాదేశ్‌తో జరిగే మ్యాచ్‌కు ఆత్మవిశ్వాసంతో సిద్ధమైంది. ఇందులోనూ గెలిచి ఫైనల్‌కు దూసుకెళ్లాలనే పట్టుదలతో భారత్ ఉంది. మరోవైపు కిందటి మ్యాచ్‌లో భారత్ చేతిలో ఎదురైన ఓటమికి బదులు తీర్చుకోవాలని బంగ్లాదేశ్ తహతహలాడుతోంది. ఆతిథ్య శ్రీలంకపై భారీ స్కోరును ఛేదించి జోరుమీదున్న బంగ్లాదేశ్ సమరోత్సాహంతో పోరుకు సిద్ధమైంది. భారత్‌పై కూడా గెలిచి ఫైనల్ రేసులో నిలువాలనే పట్టుదలతో ఉంది. రెండు జట్లు కూడా విజయమే లక్ష్యంగా పెట్టుకోవడంతో పోరు రసవత్తరంగా సాగడం ఖాయం. కాగా, శ్రీలంకపై బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో భారత్ సమష్టిగా రాణించింది. ఈసారి కూడా అదే సంప్రదాయాన్ని కొనసాగించేందుకు సిద్ధమైంది. అయితే కెప్టెన్ రోహిత్ శర్మ వైఫల్యం జట్టును వెంటాడుతోంది. ఇప్పటి వరకు ఆడిన మూడు మ్యాచుల్లోనూ రోహిత్ విఫలమైన విషయం తెలిసిందే. ఈసారి కూడా రోహిత్ ఎలా ఆడుతాడో అంతు బట్టడం లేదు. కాగా, ముష్ఫికుర్ రహీం, తమీమ్ ఇక్బాల్, మహ్మదుల్లా, లిటన్ దాస్ తదితరులతో బంగ్లాదేశ్ బ్యాటింగ్ చాలా బలంగా ఉంది. దీంతో ఈ మ్యాచ్‌లో కూడా భారీ స్కోర్లు నమోదు కావడం ఖాయంగా కనిపిస్తోంది.

శుభారంభం లభించేనా!

ఈ టోర్నమెంట్‌లో ఆశించిన స్థాయిలో రాణించడంలో విఫలమవుతున్న భారత కెప్టెన్ రోహిత్ శర్మ కనీసం ఈసారైన బ్యాట్‌ను ఝులిపిస్తాడా లేదా అనేది అందరిలోనూ ఆసక్తి రేకెత్తిస్తోంది. వరస వైఫల్యాల నేపథ్యంలో రోహిత్ ఇంటాబయట విమర్శలతో సతమతమవుతున్నాడు. అతని వైఫల్యం జట్టుకు ప్రతికూలంగా మారింది. దక్షిణాఫ్రికా సిరీస్ నుంచి రోహిత్ పేలవ ప్రదర్శన కొనసాగుతూనే ఉంది. ఈ టోర్నీలో కూడా అతను నిరాశే మిగిల్చాడు. కోహ్లి, ధోని వంటి సీనియర్లు విశ్రాంతి తీసుకుంటున్న సమయంలో రోహిత్‌పై జట్టు భారీ ఆశలే పెట్టుకుంది. అయితే రోహిత్ మాత్రం అందరి అంచనాలను తారుమారు చేస్తూ పేలవమైన బ్యాటింగ్‌తో సతమతమవుతున్నాడు. అయితే ఈ మ్యాచ్‌లో రాణించడం ద్వారా విమర్శకులకు గట్టి సమాధానం చెప్పాలని భావిస్తున్నాడు. ఇక, కిందటి మ్యాచ్‌లో ధావన్ కూడా విఫలమయ్యాడు. తొలి రెండు మ్యాచుల్లో అద్భుతంగా రాణించిన ధావన్ లంకపై విఫలమయ్యాడు. అయితే ఈసారి బంగ్లాపై భారీ ఇన్నింగ్స్ ఆడేందుకు తహతహలాడుతున్నాడు. ఒంటిచేత్తో మ్యాచ్ ఫలితాన్ని తారుమారు చేయగలిగే సత్తా కలిగిన ధావన్ విజృంభిస్తే బంగ్లా బౌలర్లకు కష్టాలు తప్పక పోవచ్చు. ఇక, సీనియర్ ఆటగాడు సురేశ్ రైనా కూడా మరింత మెరుగ్గా రాణించాల్సిన అవసరం ఉంది. ఇప్పటి వరకు ఆశించిన స్థాయిలో రాణించడంలో రైనా విఫలమయ్యాడనే చెప్పాలి. అతని వైఫల్యం జట్టును వెంటాడుతోంది. కిందటి మ్యాచ్‌లో కీలక సమయంలో ఔటై నిరాశ పరిచాడు. ఈసారి బ్యాట్‌కు పని చెప్పాల్సిన బాధ్యత రైనాపై ఉంది.

జోరుమీదున్న పాండే..

మరోవైపు మనీష్ పాండే నిలకడైన బ్యాటింగ్ కనబరుస్తుండడం భారత్‌కు ఊరటనిచ్చే అంశం. కిందటి మ్యాచ్‌లో మనీష్ పాండే అద్భుత బ్యాటింగ్‌తో జట్టును గెలిపించాడు. ఈసారి కూడా జట్టు అతనిపై భారీ ఆశలే పెట్టుకుంది. మనీష్ చెలరేగితే భారత్‌కు విజయం నల్లేరుపై నడకే. ఒకవైపు నిలకడగా ఆడుతూనే అవసరమైనప్పుడూ దూకుడును కొనసాగిస్తూ పాండే ముందుకు సాగుతున్నాడు. ఈ మ్యాచ్‌లో కూడా రాణించి జట్టును ఫైనల్‌కు చేర్చాలని తహతహలాడుతున్నాడు. దినేష్ కార్తీక్ కూడా కిందటి మ్యాచ్‌లో కీలక ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నాడు. ఈ మ్యాచ్‌లో కూడా మెరుగ్గా ఆడేందుకు సిద్ధమయ్యాడు. రాహుల్ కూడా సత్తా చాటాలనే పట్టుదలతో ఉన్నాడు.

బౌలర్లే కీలకం...

కిందటి మ్యాచ్‌లో భారత బౌలర్లు సమష్టిగా రాణించి జట్టును గెలిపించారు. శార్దూల్ ఠాకూర్, వాషింగ్టన్ సుందర్‌లు అద్భుత ప్రతిభతో ఆకట్టుకుంటున్నారు. కిందటి మ్యాచ్‌లో శార్దూల్ ఏకంగా నాలుగు వికెట్లు పడగొట్టి ప్రకంపనలు సృష్టించాడు. ఈ మ్యాచ్‌లో కూడా జట్టు అతనిపై భారీ ఆశలే పెట్టుకుంది. వాషింగ్టన్ సుందర్ కూడా నిలకడైన బౌలింగ్‌తో జట్టుకు అండగా నిలుస్తున్నాడు. విజయ్ శంకర్, చాహల్‌లతో భారత బౌలింగ్ చాలా పటిష్టంగా ఉంది. ఈసారి కూడా జట్టుకు బౌలర్లే కీలకంగా మారారు. సమష్టిగా రాణిస్తే ఈ మ్యాచ్‌లో భారత్‌కు గెలుపు కష్టమేమి కాదు.

బ్యాటింగే బలం...

ఇక, బంగ్లాదేశ్ ఈ మ్యాచ్‌లో కూడా బ్యాటింగ్‌నే నమ్ముకుంది. శ్రీలంకపై 215 పరుగుల రికార్డు స్కోరును అలవోకగా ఛేదించిన బంగ్లాదేశ్ ఈసారి కూడా అదే సంప్రదాయాన్ని కొనసాగించాలనే లక్ష్యంతో ఉంది. తమీమ్ ఇక్బాల్, లిటన్ దాస్, సౌమ్య సర్కాక్ వంటి హార్డ్ హిట్టర్‌లు జట్టుకు అందుబాటులో ఉన్నారు. లంకపై వీరంత చెలరేగి పోయారు. ఇక, తమీమ్ భీకర ఫాంలో ఉన్నాడు. దాస్ కూడా లంకపై విధ్వంసక ఇన్నింగ్స్ ఆడాడు. ఈసారి కూడా చెలరేగేందుకు వీరంత సిద్ధమయ్యారు. కెప్టెన్ మహ్మదుల్లా కూడా సత్తా చాటేందుకు తహతహలాడుతున్నాడు. మరోవైపు లంకపై చారిత్రక ఇన్నింగ్స్ ఆడిన సీనియర్ ఆటగాడు ముష్ఫికుర్ రహీం మరోసారి విజృంభించేందుకు సిద్ధమయ్యాడు. ఒంటిచేత్తో మ్యాచ్ ఫలితాన్ని తారుమారు చేయగలిగే సత్తా రహీం సొంతం. అతను విజృంభిస్తే భారత బౌలర్లకు కష్టాలు తప్పక పోవచ్చు. బౌలింగ్‌లోనూ బంగ్లా మెరుగ్గానే ఉంది. ముస్తఫిజుర్ రహ్మాన్, రుబెల్ హుసేన్, మెహది హసన్ తదితరులతో కూడిన పటిష్టమైన బౌలింగ్ లైనప్ బంగ్లాకు అందుబాటులో ఉన్న విషయం మరువ కూడదు. దీంతో భారత్ జాగ్రత్తగా ఆడక తప్పదు.



జట్ల వివరాలు:

భారత్: రోహిత్ శర్మ (కెప్టెన్), శిఖర్ ధావన్ (వైస్ కెప్టెన్), లోకేష్ రాహుల్, సురేశ్ రైనా, మనీష్ పాండే, దినేష్ కార్తీక్, దీపక్ హుడా, వాషింగ్టన్ సుందర్, చాహల్, అక్షర్ పటేల్, విజయ్ శంకర్, శార్దూల్ ఠాకూర్, జైదేవ్ ఉనద్కట్, మహ్మద్ సిరాజ్, రిషబ్ పంత్.

బంగ్లాదేశ్: మహ్మదుల్లా, తమీమ్ ఇక్బాల్, సౌమ్య సర్కార్, ముష్ఫికుర్ రహీం, షబ్బీర్ రహెమాన్, ముస్తఫిజుర్ రహెమాన్, రుబేల్ హుస్సేన్, అబు జయ్యద్, తస్కిన్ అహ్మద్, ఇమ్రూల్ కైస్, నూరుల్ హసన్, మెహది హసన్, ఆరిఫుల్ హక్, నజ్ముల్ హక్, అబు హైదర్ రోని, లిటన్ దాస్.



Printed and published by K Sreenivas Reddy, Printed at M/s. JAGATI PUBLICATIONS LIMITED, Sakshi Press, D-75 & C-52, Industrial Estate (APIE), Balanagar-500037, R.R.Dist., TELANGANA and Published from H.No.12-1-493/VA, Giriprasad Bhavan,Opp:Rajiv Swagruha Offices Complex, Bandlaguda Main Road, Nagole, R.R. Dist. and owned by M/s. Moveon Media Private Limited, **Editor: K. Sreenivas Reddy,** RNI Regn. No.TELTEL/2012/42234, Phone No/Fax:040-27655666, e-mail : editor@manatelangana.org.